సాక్షి 24|7
జయశంకర్ భూపాలపల్లి
సోమవారం
28-8-2017

సర్వం సిద్ధం

- నేడు కేయూను సందర్శించనున్న న్యాక్ బృందం
- విద్య, బోధన, మౌలిక వసతుల పరిశీలన
- 2003లో 'బీ'ప్లస్, 2009లో న్యాక్ 'ఏ' గ్రేడ్
- సన్నద్ధమైన అధికారులు

- వివరాలు 11లో ▸

అటకెక్కిన పావలా వడ్డీ

- 29 నెలలుగా మహిళల ఎదురుచూపులు
- 2015 మార్చిలో ఆఖరు చెల్లింపులు
- పట్టింపులేని రాష్ట్ర ప్రభుత్వం
- ఆందోళనలో సంఘాల సభ్యులు
- ఉమ్మడి జిల్లాల్లో వడ్డీ బకాయిలు రూ.71 కోట్లు



29 నెలలుగా రావాల్సిన వడ్డీ బకాయిలు (రూ.కోట్లలో)..

జిల్లా	అర్హత కలిగిన సంఘాలు	రావాల్సిన మొత్తం
జయశంకర్	49,104	14.92
జనగామ	37,201	14.92
మహబూబాబాద్	53,026	15.47
వరంగల్ రూరల్	49,440	18.66
వరంగల్ అర్బన్	20,797	7.90
మొత్తం	2,09,568	71.87

వడ్డీ రాలే..

హన్మకొండ అర్బన్:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పావలావడ్డీ రుణ పథకానికి గ్రహణం పట్టింది. వడ్డీ కోసం అర్హులైన మహిళలు నెలల తరబడి పడిగాపులు కాస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు కరుణిస్తోందోనని వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. బడుగు, బలహీన వర్గాల మహిళలకు ఆర్థికంగా చేయూతనందించి ఆదుకునేందుకు గత ప్రభుత్వం పావలావడ్డీ రుణ పథకాన్ని అమలులోకి తీసుకొచ్చింది. ఇందులోని నిబంధనల ప్రకారం

- మిగతా 2లో ▸

హన్మకొండలోని ఈఓ ఆఫీస్ మేడారానికి మారేదెన్నడో ?

- జిల్లాల విభజన జరిగినా తరలని కార్యాలయం
- వరంగల్ నగరం నుంచే జాతర కార్యకలాపాలు
- మేడారంలోనే ఆఫీస్ ఏర్పాటు చేయాలని కోరుతున్న పూజారులు

అలంకారప్రాయంగా ఈఓ కార్యాలయం



విధులు అక్కడ.. జాతర ఇక్కడ..

ఎస్ఎస్‌తాడ్వాయి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పాటై ఏడాది కావొస్తున్నా ఉమ్మడి జిల్లా కేంద్రంలోని సమ్మక్క–సారలమ్మ జాతర ఈఓ కార్యాలయాన్ని మాత్రం మేడారానికి తరలించడంలేదు. 2016 జాతర సందర్భంగా మేడారంలోని ఓ కాటేజీలోని గదిలో ఏర్పాటు చేసిన కార్యాలయం ప్రస్తుతం అలంకారప్రాయంగా మారింది. కార్యాలయం ఏర్పాటు

- మిగతా 2లో ▸



బిందు సేద్యానికి జీఎస్టీ ఎఫెక్ట్

18 శాతం పన్నుతో నిలిచిన పరికరాల పంపిణీ

- తగ్గింపుపై స్పష్టత ఇవ్వని కేంద్ర ప్రభుత్వం
- 'డ్రిప్' కోసం 666 మంది రైతుల ఎదురుచూపులు

వస్తు సేవల పన్ను (జీఎస్టీ) వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీంతో డ్రిప్ (బిందు సేద్యం) సామగ్రి సరఫరా నిలిచిపోయింది. డ్రిప్ పరికరాలపై 18 శాతం జీఎస్టీవిధిస్తామని కేంద్రం తొలుత ప్రకటించింది. అనంతరంరైతులను దృష్టిలో ఉంచుకుని జీఎస్టీని తగ్గిస్తామని వెల్లడించినా అమలులోకి రాలేదు. దీంతో వివిధ కంపెనీల యాజమాన్యాలు డ్రిప్ పరికరాల పంపిణీ నిలిపివేయడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

భూపాలపల్లి:

బిందు సేద్యం ద్వారా ఉద్యానవన పంటలు సాగు చేసుకోవాలనుకునే రైతులకు ప్రభుత్వం సబ్సిడీపై పరికరాలను అందజేస్తుంది. ఎస్సీ, ఎస్టీ రైతులకు వంద శాతం, బీసీలకు 90 శాతం, కేటగిరీతో సంబంధం లేకుండా చిన్న, సన్నకారు రైతులకు 90 శాతం, ఇతర కులాలకు 80 శాతం రాయితీతో డ్రిప్ సామగ్రిని అందజేస్తుంది. ఈ మేరకు ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుంచి ఉద్యానవనశాఖ అధికారులు పరికరాల కోసం జిల్లాలోని రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం ప్రారంభించారు. జిల్లాలో 666 మంది రైతులు డ్రిప్ కోసం డీడీలు తీయగా పరికరాలు మంజూరయ్యాయి. రెండో విడతలో 2,428 మంది

- మిగతా 2లో ▸

కాకినాడ మునిసిపల్ ఎన్నికల్లో

అప్పం కిషన్ ప్రచారం


ప్రచారం నిర్వహిస్తున్న అప్పం కిషన్

భూపాలపల్లి అర్బన్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ నెల 29న జరగనున్న కాకినాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్ ఆదివారం పాల్గొన్నారు. సోమవారం ప్రకటించనున్న నంద్యాల ఎన్నికల ఫలితాల్లో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలుపొందుతుందన్నారు. అదే తరహాలో కాకినాడ మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ భారీ మెజార్టీ వస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా పార్టీ వెంటే ఉన్నారని, చంద్రబాబు పాలనపై ప్రజలు విసిగిపోయారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందని ఆరోపించారు. ఈ ఎన్నికలతో చంద్రబాబుకు తగిన బుద్ధిరాక తప్పదన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడిగా సత్యనారాయణ


సత్యనారాయణ


సుభాకర్‌రెడ్డి

ప్రధాన కార్యదర్శిగా సుభాకర్‌రెడ్డి

భూపాలపల్లి అర్బన్: పీఆర్‌టీయూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడిగా దేవులపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రేగూరి సుభాకర్‌రెడ్డి ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని సింగరేణి మినీ కమ్యూనిటీహాల్‌లో రాష్ట్ర అధ్యక్షుడు సరోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా పోటీ చేసిన మందల రవీందర్‌రెడ్డిపై సత్యనారాయణ 7 ఓట్ల మెజార్టీతో, ప్రధాన కార్యదర్శిగా కందల రామయ్యపై సుభాకర్‌రెడ్డి 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. జిల్లాలో మొత్తం 97 ఓట్లు ఉండగా అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ్‌కుమార్, రమేష్, మహిళ అసోసియేట్ అధ్యక్షురాలిగా శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా ప్రభాకర్, రామన్న, ఎల్ఎన్ చార్యులు, నాగేశ్వర్‌రావు, శ్రీధర్, మహిళ ఉపాధ్యక్షురాలుగా ప్రమీల, కార్యదర్శులుగా హన్మంత్, తిరుపతి, మహమూద్, రాజసమ్మయ్య, క్రాంతికుమార్, మహిళా కార్యదర్శిగా నాగలక్ష్మిని ఎన్నుకున్నారు.

విద్య, ఉపాధి రంగాల్లో ప్రభుత్వాలు విఫలం

- డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్

ములుగు: యువతకు విద్య, ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్‌ఐ) రాష్ట్ర కార్యదర్శి విజయ్‌కుమార్ ఆరోపించారు. మండలకేంద్రంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన జిల్లా స్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాయ మాటలతో కాలం వెల్లదీస్తూ విద్యార్థులను, నిరుద్యోగులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు సీఎం కేసీఆర్ మోసపూరిత మాటలు చెప్పారన్నారు. దీనిని నిరుద్యోగులు గమనించాలన్నారు. సమావేశంలో జిల్లా కన్వీనర్ రత్నం ప్రవీణ్, సంజీవ, రవి, నాగరాజు, సాగర్, బాబు, జితేందర్, సురేశ్ పాల్గొన్నారు.

'వడ్డీ' రాలే..

▶మొదటిపేజీ తరువాయి

మహిళా సంఘాలు బ్యాంకుల ద్వారా పొందిన రుణాలను క్రమం తప్పకుండా పావలావడ్డీతో కిస్తీ రూపంలో చెల్లించాలి. ఇలా వారు బ్యాంకులకు చెల్లించిన పావలావడ్డీని ప్రభుత్వం తిరిగి మహిళల ఖాతాల్లోనే జమచేస్తుంది. దీంతో మహిళా సంఘాలు వడ్డీలేకుండా రుణం పొందినట్లవుతోంది. అయితే ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకంతో రాష్ట్రంలోని వందలాది మహిళా సంఘాలు ఎంతో ప్రేరణ పొందాయి. బ్యాంకులు, స్త్రీనిధి ద్వారా రుణాలు పొందిన వారు పావలా వడ్డీ మిగులుతుందనే ఆశతో ఎన్ని ఇబ్బందులు ఎదురైనా బ్యాంకులకు రెగ్యులర్‌గా కిస్తీలు చెల్లిస్తున్నాయి. అయితే మహిళలు కిస్తీలు కడుతున్నా ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం వారికి తిరిగి చెల్లింపులు చేయడం లేదు. తమకు పావలావడ్డీ తిరిగి చెల్లించే విషయాన్ని పూర్తిగా విస్మరిస్తోందని పలు సంఘాలు ఆరోపిస్తున్నాయి. సుమారు 29 నెలలుగా పావలావడ్డీ తిరిగి ఇవ్వకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు.

2015 మార్చి నుంచి చెల్లింపుల్లేవ్..

జయశంకర్ భూపాలపల్లి, వరంగల్ అర్బన్, వరంగల్‌రూరల్, మహబూబాబాద్, జనగామ జిల్లాలో క్రమం తప్పకుండా పావలా వడ్డీతో రుణం కిస్తీలు కడుతున్న మహిళా సంఘాలు 2,09,568 ఉన్నాయి. ఈ సంఘాలు నిబంధనల ప్రకారం వీఎల్ఆర్‌కు అర్హత సాధించాయి. అయితే 2015 మార్చి నెల వరకు వీటికి పావలావడ్డీ చివరగా చెల్లించారు. తర్వాత 29 నెలల నుంచి చెల్లింపులు లేవు. ఐదు జిల్లాలోని అర్హత కలిగిన సంఘాలకు రూ.71.87 కోట్లు... మే నెల 2017 నాటికి చెల్లించాల్సి ఉంది. ఈ విషయంలో డీఆర్‌డీఓ అధికారులు, మహిళా సంఘాలకు సెర్ప్ నుంచి కనీస సమాచారంలేదు.

ఆందోళనలో సంఘాలు..

పావలావడ్డీతో తీసుకున్న రుణాలను క్రమశిక్షణతో చెల్లించిన వారికి అన్న మాట ప్రకారం పావలావడ్డీ తిరిగి ఇవ్వకుండా రెండున్నరేళ్లుగా ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంతో మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు ఈ పథకం కొనసాగింపుపై కూడా వారు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. వీఎల్ఆర్ విషయంలో జిల్లా అధికారులకు కూడా కనీస సమాచారం లేకపోవడంపై వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఐదు జిల్లాల్లో వరంగల్ రూరల్ జిల్లాకు అత్యధికంగా రూ.18.66 కోట్లు రావాల్సి ఉండగా జయశంకర్, జనగామ జిల్లాలకు రెండింటికి దాదాపు 17.92 కోట్ల చొప్పున రావాల్సి ఉంది. ఇక మహబూబాబాద్‌కు 15.47 కోట్లు, అర్బన్ జిల్లాకు రూ.7.90 కోట్లు వీఎల్ఆర్ రూపంలో పావాలా వడ్డీ మహిళలకు రావాల్సి ఉంది.

చెల్లించిన వారికి వీఎల్ఆర్ ఇవ్వాలి



వీఎల్ఆర్ నిబంధనల ప్రకారం తీసుకున్న రుణాల కిస్తీలను టైం లోపు కడుతున్నాం. వీఎల్ఆర్‌పై ఆశతో 90 శాతం సంఘాలు అప్పులు చేసి మరీ సకాలంలో కిస్తీలు కడుతున్నాయి. ప్రభుత్వం 2015 మార్చి నుంచి ఇప్పటివరకు వీఎల్ఆర్ ఇవ్వలేదు. దీంతో సభ్యులు నిరుత్సాహంతో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా సత్వరమే వీఎల్ఆర్ విడుదల చేస్తే ప్రోత్సాహకంగా ఉంటుంది. అంతేకాదు ప్రతి మూడు నెలలకోసారి వీఎల్ఆర్ చెల్లిస్తే బాగుంటుంది. ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచించి చర్యలు తీసుకోవాలి.

– తాడూరి చంద్రకళ,
వరంగల్ అర్బన్
జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు

'టీబీజీకేఎస్ నాయకులను తరిమికొట్టాలి'


సమావేశంలో మాట్లాడుతున్న రాజేందర్

కోల్‌బెల్ట్: ఐదేళ్లుగా కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభించిన టీబీజీకేఎస్ నాయకులు గనుల వద్దకు వస్తే తరిమి కొట్టాలని సింగరేణి కాలరీస్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్‌టీయూసీ) కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని బ్రాంచీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012 ఎన్నికల సమయంలో ఆచరణలో అమలు కాని 72 డిమాండ్లను సాధిస్తామని కార్మికులను నమ్మబలికిన టీబీజీకేఎస్ నాయకులు గుర్తింపు సంఘం హోదా రాగానే ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. ప్రధానంగా సింగరేణిలో అధికారంలోకి వస్తే తండ్రీ కొడుకుల ఉద్యోగాలను అమలు చేస్తామని, తొలి సంతకం అట్టి అగ్రిమెంట్ చేస్తామన్న వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదన్నారు. సమావేశంలో నాయకులు రత్నం సమ్మిరెడ్డి, జోగ బుచ్చయ్య, గౌరీపతిశర్మ, నర్సింగరావు, ఎం సమ్మిరెడ్డి, కుడుదుల శంకర్, మధుకర్ రెడ్డి, కానుగుల బుచ్చ య్య, అయిలుమల్లు, ఎం శ్రీనివాస్, రాజి రెడ్డి, కృష్ణ, పోషమల్లు తదితరులు పాల్గొన్నారు.

బిందు సేద్యానికి జీఎస్టీ ఎఫెక్ట్

▶మొదటిపేజీ తరువాయి

దరఖాస్తు చేసుకున్నారు. రైతులు కోరుకున్న కంపెనీల పరికరాలను పంపిణీ చేసే క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని అమల్లోకి తెచ్చింది. గతంలో పరికరాలపై ఐదు శాతం రాష్ట్ర పన్ను ఉండేది. జీఎస్టీతో 18 శాతానికి పెంచుతున్నట్లు కేంద్రం వెల్లడించింది. అయితే రైతులు, రైతు సంఘాల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఒత్తిళ్ల దృష్ట్యా పన్ను తగ్గిస్తామని ప్రకటించినా ఇంకా అమల్లోకి రాలేదు. దీంతో కంపెనీలు ఏ ధరకు పరికరాలు ఇవ్వాలో తెలియక పంపిణీ నిలిపివేశాయి.

సకాలంలో అందిస్తేనే..

ఈ ఏడాది ఖరీఫ్‌లో జిల్లాలో సుమారు నాలుగు వేలకు పైగా ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగు అవుతున్నాయి. ఇందులో 3,094 మంది సబ్సిడీ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రభుత్వం జిల్లాకు రూ.6.09 కోట్లు మాత్రమే మంజూరు చేసింది. దీంతో అధికారులు చేసేదేమిలేక 666 మంది రైతులకు చెందిన 609.25 హెక్టార్లకు రూ.5.90 కోట్ల విలువైన డ్రిప్ పరికరాలు మంజూరు చేశారు. మిగిలిన 2,428 మంది రైతులకు చెందిన 2,533 హెక్టార్ల భూమికి డ్రిప్ పరికరాల పంపిణీ కోసం నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదించారు. ఈ క్రమంలోనే జీఎస్టీ అమల్లోకి వచ్చింది. ఫలితంగా డ్రిప్ మంజూరై, డీడీలు చెల్లించిన రైతులకు సైతం కంపెనీలు పరికరాలను పంపిణీ చేయడం లేదు. దీంతో రైతుల్లో ఆందోళన మొదలైంది. పంటలు ప్రస్తుతం మొలక దశలో ఉన్నాయి. మొక్కలు పెరిగాక గ్రౌండింగ్, డ్రిప్ పరికరాల బిగింపు పనులు చేపట్టడం ఇబ్బందికరంగా మారుతుంది. సకాలంలో పరికరాలు అందిస్తే పంటలకు లాభం చేకూరుతుంది. లేనిపక్షంలో నీరు సరిపడా అందక పంటలు దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి జీఎస్టీపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

త్వరలోనే పరికరాలు అందిస్తాం



డ్రిప్ పరికరాల కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం చర్చిస్తోంది. త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుంది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ బిందు సేద్య పరికరాలు అందేలా చూస్తాం.

– అక్బర్, జిల్లా ఉద్యానవనశాఖ అధికారి

విధులు అక్కడ.. జాతర ఇక్కడ..

▶మొదటిపేజీ తరువాయి

చేసినట్లు పేరుకే బోర్డులు పెట్టారే తప్ప జాతర నిర్వహణ కార్యకలాపాలన్ని హన్మకొండ నుంచే ఇంకా కొనసాగిస్తున్నారు. దీంతో మేడారంలో ఏర్పాటు చేసిన ఈఓ కార్యాలయం ఉత్తుత్తి కార్యాలయంగా మారింది.

వరంగల్‌లోని భద్రకాళి ఆలయంలో యాత్రికుల సౌకర్యార్థం కోసం ఓ దాత నిర్మించిన భవనంలో మేడారం ఈఓ కార్యాలయంతోపాటు ఇతర దేవాదాయశాఖ కార్యాయాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సదరు దాత కోర్టులో కేసు వేయడంతో ఇటీవల ఈఓ కార్యాలయాన్ని హన్మకొండలోని హంటర్‌రోడ్డు సమీపంలో ఓ అద్దె భవనంలోకి మార్చారు. ఈ కార్యాలయంలో ఇన్‌చార్జి ఈఓతోపాటు, ఒక సీనియర్ అసిస్టెంట్, ఐదుగురు జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ విధులు నిర్వర్తిస్తున్నారు. మేడారంలో ఈఓ కార్యాలయ నిర్వహణకు కావాల్సిన గదులు ఉన్నప్పటికీ హన్మకొండలోని అద్దె భవనంలో కొనసాగించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మేడారం ఈఓ కార్యాలయం ఎక్కడ ఏర్పాటు చేశారో జిల్లా అధికారులకు కూడా తెలియని పరిస్థితి ఉంది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జాతర కార్యాలయాన్ని హన్మకొండలో కొనసాగించడమనేది అధికారుల సౌలభ్యం కోసమేనన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మేడారంలో ఈఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి



మేడారంలో ఈఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి. 2016 జాతర సందర్భంగా కార్యాలయం ఏర్పాటు చేశారేకాని జాతర కార్యకలాపాలన్ని హన్మకొండ నుంచే నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా హన్మకొండలోని కార్యాలయాన్ని ఎత్తివేయాలి. 2018లో జరిగే జాతర దృష్ట్యా మేడారంలో కార్యాలయం ఏర్పాటు చేయాలి. అధికారులు సిబ్బంది అందుబాటులో ఉండి భక్తులకు సేవలందించాలి.

– సిద్ధబోయిన లక్ష్మణ్‌రావు, సమ్మక్క పూజారి

గంజాయి రవాణాదారుల అరెస్ట్

- 10 కిలోల ఎండు గంజాయి స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజమహేంద్రనాయక్

మహబూబాబాద్ రూరల్ :

మహబూబాబాద్ జిల్లా నుంచి ఇతర ప్రాంతాలకు గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 10 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నామని డీఎస్పీ బానోతు రాజమహేంద్రనాయక్ తెలిపారు. మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు, బక్రీద్ పండుగను పురస్కరించుకుని, పశువుల అక్రమ రవాణాను అరికట్టాలని మహబూబాబాద్ పట్టణ శివారులోని సాలార్‌తండా వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు చేశామని తెలిపారు. టూటౌన్ ఎస్సై ఎం.కమలాకర్ తన సిబ్బందితో విధులు నిర్వర్తిస్తుండగా ఉదయం 8 గంటల సమయంలో కురవి మండల కేంద్రం నుంచి మహబూబాబాద్ జిల్లా కేంద్రం వైపుకు ఓ ద్విచక్ర వాహనంపై ముగ్గురు వ్యక్తులు వస్తున్నారు. వారి వాహనాన్ని ఆపి విచారించగా మహారాష్ట్రకు చెందిన వీర్చే విష్ణు బల్సి, మోరె సరళ సంజీవ్, కురవి మండలం కొత్తూరు(సి) గ్రామ శివారు బుజిలి తండాకు చెందిన జాటోతు రాందాస్‌గా గుర్తించారు. వీరి వద్ద ఉన్న బ్యాగ్‌ను పరిశీలించగా అందులో గంజాయి ఉండటాన్ని గమనించారు. వెంటనే వారిని తహసీల్దార్ కొల్లూరి విజయ్‌కుమార్ సమక్షంలో విచారించగా కురవి మండలం మోద్గులగూడెం గ్రామ శివారు జుజురుతండాకు చెందిన ధరావత్ వీరన్న వద్ద నుంచి 10 కిలోల ఎండు గంజాయిని జాటోతు రాందాస్ అనే వ్యక్తి కొనుగోలు చేసినట్లు గుర్తించారు. రాందాస్ కిలో గంజాయిని రూ.1000కి కొనుగోలు చేసి మహారాష్ట్రకు చెందిన వీర్చే విష్ణు బల్సి, మోరె సరళ సంజీవ్‌కు రూ.1500కు కిలో చొప్పున విక్రయించారు. ఆ గంజాయిని ఒక్కొక్కటి 2 కిలోల చొప్పున 5 ప్యాకెట్లుగా తయారు చేసుకుని ఒక బ్యాగ్‌లో పెట్టుకుని 10 కిలోల గంజాయిని తీసుకుని వెళుతున్నారు. పట్టుకున్న గంజాయి విలువ సుమారు రూ.50 వేల వరకు ఉంటుందని డీఎస్పీ తెలిపారు. వీర్చే విష్ణు బల్సి, మోరె సరళ సంజీవ్, జాటోతు రాందాస్‌పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలించారు. ధరావత్ వీరన్నపై కూడా కేసు నమోదు చేసి అతడు గంజాయిని ఎక్కడి నుంచి తీసుకువచ్చి విక్రయిస్తున్నాడనే విషయంపై విచారణ చేసి చర్య తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో టౌన్ సీఐ జబ్బార్, వన్, టూ టౌన్ ఎస్సైలు కె.తిరుపతి, ఎం.కమలాకర్‌లు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డీఎస్పీ రాజమహేంద్రనాయక్, (ఇన్‌సెట్‌లో) పట్టుబడిన గంజాయి

కుక్క దాడిలో వ్యక్తికి తీవ్రగాయాలు

దుగ్గొండి(నర్సంపేట): అకస్మాత్తుగా ఓ వ్యక్తిపై కుక్కదాడి చేసి చేతి వేలును కొరికిన సంఘటన వరంగల్ రూరల్ జిల్లా దుగ్గొండి మండలం మహ్మదాపురంలో ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మహ్మదాపురం గ్రామానికి చెందిన సైండ్ల మల్లయ్య తెల్లవారు జామున కాలకృత్యాల కోసం బయటికి వెళ్లాడు. ఇదే క్రమంలో ఓ కుక్క ఒక్కసారిగా దాడికి పాల్పడింది. దీంతో మల్లయ్య ఎడమ చేతి వేలును పూర్తిగా కొరికివేసింది. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం ఎంజీఎంకు తరలించారు. ఇదిలా ఉండగా గ్రామస్తులంతా కలిసి మల్లయ్యపై దాడిచేసిన కుక్కను వెంబడించి చంపివేశారు.



ఎంజీఎంలో చికిత్స పొందుతున్న మల్లయ్య

డీసీఎం వ్యాన్‌లో పేకాట

- అరెస్ట్ చేసిన పోలీసులు
- రూ.14,350 నగదు, ఐదు సెల్‌ఫోన్లు స్వాధీనం



డీసీఎంలో పోలీసులకు పట్టుబడిన పేకాట రాయుళ్లు

పరకాల: పరకాల పోలీసులు శనివారం రాత్రి నుంచి వేర్వేరుగా చేస్తున్న దాడుల్లో 13 మంది పేకాట రాయుళ్లు పట్టుబడ్డారు. శనివారం రాత్రి పెట్రోలింగ్ సమయంలో కార్తికేయ మిల్లు సమీపంలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను వెంబడించగా 5 గురు పేకాట ఆడుతూ పట్టుబడ్డారు. పేకాట శిబిరం నుంచి రూ. 6350 స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఆదివారం సాయంత్రం వ్యవసాయ మార్కెట్ వద్ద డీసీఎం వ్యాన్‌లో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి రూ. 8వేలతో పాటు 5 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

మృతదేహం వివరాలు లభ్యం

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపాన పెట్రోల్‌బంక్ వెనుకవైపు ఉన్న కిన్నెర ఏన గుట్టపై శనివారం ఉదయం లభ్యమైన గుర్తు తెలియని వ్యక్తి మృతదేహానికి సంబంధించిన వివరాలు తెలిసినట్లు స్థానిక సీఐ రావుల నరేందర్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మృతుడి జేబులో లభ్యమైన సెల్‌ఫోన్ స్విచాఫ్ అయిందని, అందులోని సిమ్‌కార్డును మరో మొబైల్ ఫోన్‌లో వేసి విచారించగా వివరాలు తెలిశాయన్నారు. మృతుడు రఘునాథపల్లి మండలం మేకలగట్టు గ్రామ శివారులోని జీబీతండాకు చెందిన బానోతు మంగమ్మ కుమారుడు బానోతు శ్రీకాంత్‌గా గుర్తించామన్నారు. 18 సంవత్సరాల వయస్సున్న యువకుడిని తొర్రూరులోని ఓ దుకాణంలో పనికి పెట్టారని, అయితే గత నెలరోజులుగా అతడి ఆచూకీ లేదన్నారు. దీంతో తొర్రూరు పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసుగా నమోదు చేశారన్నారు. కాగా యువకుడు ఘన్‌పూర్‌కు ఎందుకు వచ్చాడు, ఎలా మృతిచెందాడు, అతడి మృతికి పూర్తి కారణాలు తెలియాల్సి ఉందన్నారు. సమాచారాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించామన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



బానోతు శ్రీకాంత్ (ఫైల్)

ఉరి వేసుకుని ముగ్గురి ఆత్మహత్య




ఆస్పత్రి వద్ద రోదిస్తున్న బంధువులు (ఇన్‌సెట్‌లో) బైరి నాగరాజు (ఫైల్)

జనగామ అర్బన్: ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం వివిధ కారణాలతో ముగ్గురి ఆత్మహత్య చేసుకున్నారు. జనగామ మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ప్రభాకర్, లలిత దంపతులు హైదరాబాద్‌లో బంధువులు మృతిచెందగా అంత్యక్రియలకు వెళ్లారు. ఈ క్రమంలో వీరి కుమారుడు బైరి నాగరాజు (23) ఇంట్లో ఎవరు లేని క్రమంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతి చెందాడు. కాగా నాగరాజు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. ఇటీవల బీటెక్ పూర్తి చేసిన నాగరాజు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నట్లు సమాచారం. కుమారుడి మరణవార్త విన్న తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.

గీసుకొండ(పరకాల): ఆర్థిక ఇబ్బందులో నగరంలోని 3వ డివిజన్ కీర్తినగర్‌లో నివాసం ఉంటున్న ఎస్‌డీ ఖాజా (33) అనే వ్యక్తి ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. గీసుకొండ ఎస్‌ఐ రామకృష్ణ కథనం ప్రకారం.. నగరంలోని రెండో డివిజన్ మొగిలిచర్లకు చెందిన ఎస్‌డీ ఖాజా బతుకుదెరువు కోసం కీర్తినగర్‌కు వచ్చి ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. నగరంలోని ఓ బార్ షాపులో దినసరి కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజు కూలీగా రూ.150లను బార్ యజమానులు చెల్లిస్తున్నారు. వచ్చే దినసరి కూలీ డబ్బులతో కుటుంబం గడవడం భారంగా మారడంతో అప్పులు చేశాడు. అవి తీర్చే పరిస్థితి లేకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య సలీమా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఆత్మహత్య చేసుకున్న ఖాజా

భీమదేవరపల్లి(హుస్నాబాద్): వరంగల్ అర్బన్ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్‌కు చెందిన చిదురాల సునీత(32)అనే వివాహిత ఆదివారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు. ముల్కనూర్ బస్టాండ్‌లో మెడికల్ షాపు నిర్వహిస్తున్న చిదురాల కిరణ్‌కు ఇదే గ్రామానికి చెందిన సునీతతో గత ఐదేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక బాబు ఉన్నాడు. కాగా వివాహిత ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



మృతి చెందిన సునీత

సంక్షిప్తం

జ్వరంతో మహిళ మృతి

కేసముద్రం(మహబూబాబాద్): విషజ్వరంతో ఓ మహిళ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఇనుగుర్తి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పి. ఉపేంద్ర (37) గత కొద్దిరోజులుగా జ్వరంతో బాధపడుతుంది. శనివారం రాత్రి చికిత్స నిమిత్తం ఖమ్మంలోని ఓ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందింది.

చిట్యాలలో చిన్నారి...

చిట్యాల(భూపాలపల్లి) : విషజ్వరంతో బాధపడుతూ చిన్నారి మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని నైన్‌పాక గ్రామ శివారు వరికోల్‌పల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. వరికోల్‌పల్లి గ్రామానికి చెందిన ఆకునూరి రవళి, రాజేశం దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కుమార్తె మాన్విత (3) గత వారం రోజుల నుంచి చలి జ్వరంతో బాధపడుతుంది. స్థానికంగా చికిత్స చేయించిన తగ్గలేదు. దీంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించినా నయం కాకపోవడంతో ఎంజీఎంకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు.



మాన్విత (ఫైల్)

నీటి గుంతలో పడి గొర్రెల కాపరి మృతి



పైడి మృతదేహం

నల్లబెల్లి(నర్సంపేట): ప్రమాదవశాత్తు నీటిగుంతలో పడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన వరంగల్ రూరల్ జిల్లా నల్లబెల్లి మండలం శనిగరం శివారులో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం... మండలంలోని రుద్రగూడెంకు చెందిన గుండెబోయిన మల్లమ్మ,పోశాలు దంపతుల కుమారుడు పైడి(22) అదే గ్రామానికి చెందిన పిండి కొంరయ్యకు గొర్రెల కాయడానికి పాలేరుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో రోజుమాదిరిగా గొర్రెలను మేపుకురావడానికి శనిగరం శివారుకు వెళ్లాడు. ఇదే సమయంలో అటువైపుగా వెళుతున్న పైడి ప్రమాదవశాత్తు కాలు జారి నీటిగుంతలో పడిపోయాడు. ఈత రాకపోవడంతో మృతి చెందాడు. గమనించిన స్థానికులు రక్షించేందుకు ప్రయత్నించగా అప్పటికే పైడి నీటిలో మునిగి మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టుబేల్ యాకయ్య తెలిపారు.

ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటయ్యే వరకూ పోరాడుతాం



మాట్లాడుతున్న భిక్షపతి

కాజీపేట: విశ్వబ్రాహ్మణులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పా టుచేసే వరకు పోరాడుతామని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భిక్షపతి పిలుపునిచ్చారు. ఆదివారం సోమిడి నూతన కమ్యూనిటీ హాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశ్వబ్రాహ్మణుల పాత్ర మరువలేనిదని సీఎం కేసీఆర్ తగు న్యాయం చేస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి కల్వచర్ల రాంమోహన్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షుడు గన్నోజు జగన్, గౌరవ అధ్యక్షుడు సారంగచారి, ఈశ్వరాచారి, శృంగారపు బిక్షపతి పాల్గొన్నారు.

మండల కమిటీ సభ్యులు..

విశ్వబ్రాహ్మణుల సంఘం కాజీపేట మండల అధ్యక్షుడిగా శృంగారపు బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా దుప్పెల్లి ఉపేందర్, ప్రధాన కార్యదర్శిగా నంచర్ల రవీంద్రాచారి, కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా టి.యుగేందర్, ఆంజనేయులు, వెంకట్రాజం, యాదగిరి ఎన్నికయ్యారు.

‘పుట్ట కోట’ పుటుక్కు..

- చారిత్రాత్మక కట్టడం అన్యాక్రాంతం
- ఫిర్యాదులతో కదలిన రెవెన్యూ యంత్రాంగం
- కట్ట తవ్వుతున్న జేసీబీ, ట్రాక్టర్ల సీజ్

వరంగల్: కాకతీయ కాలం నాటి చారిత్రాత్మక కట్టడాలు రోజురోజుకు అన్యాక్రాంతమవుతూ వాటి అస్థిత్వాన్ని కోల్పోతున్నాయి. రెవెన్యూ అధికారుల అలసత్వం, నిర్లక్ష్యం కారణంగా విలువైన సంపద దోపిడీదారుల పరమవుతోంది. కాకతీయుల కాలం నాటి ఆస్తులపై భూకబ్జాదారుల కన్ను పడి కనుమరుగవుతున్నాయి.

పుట్టకోట నేపథ్యం..

కాకతీయ కాలంలో రాజధానిగా ఉన్న వరంగల్ కోట చుట్టూ నిర్మించిన రాతి కోట, మట్టి కోటలకు సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో నక్షత్రాకారంలో పుట్టకోట పేరిట రక్షణ గోడను నిర్మించారు. ఏనుమాముల, కొత్తపేట, దేశాయిపేట, గీసుకొండ తదితర గ్రామాలను ఆనుకొని ఈ కోట నిర్మించారు. కాలక్రమేణా ఈకోట గోడలు శిథిలావస్థకు చేరుకోవడంతో అక్కడక్కడ ఆక్రమణలకు గురైంది.

మట్టినీ వదలడం లేదు..

వరంగల్ నగర శివారులోని ఎనుమాముల మార్కెట్ సమీపంలో సుమారు 6 ఎకరాల పుట్టకోటను కొందరు యథేచ్ఛగా తవ్వి మట్టిని తరలించుకుపోతున్నారు. రెండు నెలలుగా ఈ వ్యవహారం సాగుతున్నా.. ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో పుట్టకోట దాదాపు కనుమరుగయ్యే స్థితికి చేరుకుంది.

పక్కాగా ప్రణాళిక..

ఎనుమాముల ముసలమ్మకుంట చెరువుకు సమీపంలో ఈ కోట సుమారు 6 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. పుట్ట కోట చుట్టూ శత్రువులు రాకుండా ఉండేందుకు నిర్మించిన ఆగాధం సైతం క్రమేణా పూడికతో కూరుకుపోయింది. ఆగాధంతో పాటు పుట్టకోట ఆనవాళ్లు లేకుండా చేసి పక్కనే ఉన్న పట్టా భూముల్లో కలపి విక్రయించేందుకు స్థానికంగా కొంత మంది ప్లాన్ వేశారు. ఈప్లాన్ ప్రకారం గత రెండు నెలలుగా కట్టను జేసీబీలతో తవ్వించి మట్టి, మొరాన్ని విక్రయించారు.



కనుమరుగవుతున్న పుట్ట కోట

పట్టించుకోని రెవెన్యూ అధికారులు..

ముసలమ్మకుంట సమీపంలోని చారిత్రాత్మకమైన పుట్ట కొటను భూకబ్జాదారులు తవ్వుతున్నారని స్థానికంగా ఉన్న రైతులు, ప్రజలు పలుసార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోయినా పట్టించుకున్న దాఖలాలు లేవు. పుట్ట కోట ప్రభుత్వానికే చెందినప్పటికీ ఎలాంటి సర్వే నంబర్లు లేనందున తాము ఏమి చేయలేమని అధికారులు చేతులెత్తేశారు. దీంతో కట్ట పూర్తిగా కనుమరుగయ్యే అవకాశాలు నెలకొన్నాయి. ఈ క్రమంలో వినాయకచవితి పండుగ సందర్భంగా కొందరు జేసీబీలు పెట్టి ఉన్న కాస్తా కోట మట్టిని తవ్వి ట్రాక్టర్లలో పోస్తున్నారని స్థానిక ప్రజలు తహసీల్దార్‌కు ఫిర్యాదు చేయడంతో ఆయన వెంటనే జేసీబీతో పాటు ట్రాక్టర్లను సీజ్ చేశారు.

విచారణ జరుపుతున్నాం..

పుట్ట కోట వద్ద అనుమతి లేకుండా జేసీబీ యంత్రాలు తెచ్చి మట్టిని తవ్వుతున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు యంత్రాలతో పాటు ట్రాక్టర్లను సీజ్ చేశాం. నిజానికి కాకతీయుల నాటి కట్టడమని స్థానికులు చెబుతున్నారు. మా పూర్వీకులదని కొంత మంది పక్కనే ఉన్న పట్టాదారులు చెబుతున్నారు. రెవెన్యూ రికార్డుల్లో ఈకోటకు సంబంధించిన వివరాలు లేవు. పురావస్తు శాఖ అధికారుల దృష్టికి తీసుకుపోయాం. వారి వద్ద ఆధారాలు ఉంటే చట్టప్రకారం ఈ పనులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటాం.

– రాజేష్, వరంగల్, తహసీల్దార్

కాకతీయ క్రికెట్ అకాడమీ ప్రారంభం

వరంగల్ స్పోర్ట్స్: హన్మకొండకు చెందిన సీనియర్ క్రికెట్ క్రీడాకారుడు మహ్మద్ పారూఖ్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నూతనంగా కాకతీయ క్రికెట్ అకాడమీని ఏర్పాటుచేయగా ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. అనంతరం వరంగల్ క్రికెట్ అసోసియేషన్ మాజీ కోశాధికారి మార్నేని ఉదయ భానురావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రమేష్ మాట్లాడుతూ ప్రతిభ గల క్రీడాకారులకు అవకాశాలు వస్తాయని, అందుకోసం పట్టుదల, ప్రణాళికతో అనుకున్న క్రీడా రంగంలో ప్రాక్టీస్ చేయాలని సూచించారు. అనంతరం ఆయనను నిర్వాహకులు సన్మానించారు. విశిష్ట అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ వరంగల్‌ను క్రీడాహబ్‌గా తీర్చిదిద్దేందుకు క్రీడాశాఖ మంత్రి పద్మారావుతో మాట్లాడి నిధులను తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. అందుకోసం జిల్లాకు చెందిన సీనియర్ క్రీడాకారుల విలువైన సలహాలను తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రికెట్ క్రీడాకారులు జయచందర్, టి.జయపాల్, అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి సారంగపాణి, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.



రమేష్‌ను సన్మానిస్తున్న అకాడమీ నిర్వాహకులు, ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్

టీడీఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా మధుకర్

కాశిబుగ్గ: తెలంగాణ డయాగ్నోస్టిక్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా నూతన అధ్యక్షుడిగా వరంగల్ 16వ డివిజన్ చార్‌బౌళికి చెందిన ప్రముఖ ల్యాబ్ టెక్నీషియన్ సోమ మధుకర్ ఎన్నికయ్యారు. కాశిబుగ్గలోని ఎస్ఎస్ ఫంక్షన్‌హాల్లో ఆదివారం టీడీఏ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ అధ్యక్షతన ఉమ్మడి జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉమ్మడి జిల్లాల ముఖ్యసలహాదారులుగా బొట్ల సంపత్‌కుమార్, అధ్యక్షుడిగా సోమ మధుకర్, ఉపాధ్యక్షుడిగా సలేంద్ర కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు నరేష్, కోశాధికారిగా సుధాకర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులను త్వరలోనే ఎన్నుకొని పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటిస్తామని నూతన అధ్యక్షుడు మధుకర్ తెలిపారు. నూతన టీడీఏ కార్యవర్గం ఆధ్వర్యంలో వివిధ రకాల సేవా కార్యక్రమాలతో పాటు పేదలకు, స్వచ్ఛంధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే వివిధ కార్యక్రమాలకు ఉచితంగా రక్తనమూనాల సేకరణ, రక్తదాన శిబిరాలతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ తెలిపారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు రమేష్

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

చినుకు పడితే చిత్తడే



భూపాలపల్లి అర్బన్: రేగొండ మండలంలోని జగ్గయ్యపేట గ్రామంలోని అంతర్గత రోడ్లన్నీ బురదమయంగా మారినాయి. చినుకు పడితే చిత్తడి చిత్తడిగా తయారవుతున్నాయి. దీంతో కాలినకడన వెళ్లడం ఇబ్బందిగా మారింది. పట్టించుకునే అధికారులు లేరు.

పంపినవారు: శ్రీనివాస్

వాట్సప్ చేయండి

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి, సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్: 9533728871

కానరాని పల్లె వెలుగులు

- బస్సు సౌకర్యం లేక ప్రజల ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు



సీతారాంపురం, బంగ్లాపల్లె గ్రామాలకు వెళ్లే రహదారి

గణపురం:

నూతనంగా ఏర్పడిన భూపాలపల్లి జయశంకర్ జిల్లాకు కూత వేటు దూరంలో వుండి పారిశ్రామికంగా అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న గణపురం మండలంలోని పలు గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదంటే ఆశ్చర్యానికి గురి కాక తప్పదు. తమ గ్రామాలు పుట్టినప్పటి నుంచీ ఇప్పటి వరకు తమ గ్రామానికి ఆర్టీసీ బస్సు రాలేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మండలంలోని కొండాపురం, నగరంపల్లి గ్రామ పంచాయతీల పరిధిలోని బంగ్లా పల్లె, రంగరావుపల్లె, అప్పయ్యపల్లె, నగరంపల్లె, మాధవరావు పల్లె గ్రామాలకు ఇప్పటి వరకు బస్సు సౌకర్యం లేదు. దీంతో ఈ గ్రామాల ప్రజలు ఏ గ్రామానికి వెళ్లాలన్నా నిత్యం ప్రైవేటు వాహనాల ద్వారా మండలకేంద్రానికి వచ్చి అక్కడి నుంచి గమ్యస్థానాలకు వెళ్లాల్సిందే. ఇక పోతే కొండాపురం, సీతరాంపురం గ్రామాలకు కూడా కేవలం గుర్రంపేటకు వేళ్లే బస్సు రెండు మార్లు ఈ గ్రామాల మీదుగా ప్రయాణిస్తుంది. ఇది కూడా ప్రయాణికులతో నిండుగా వెళ్తుండడంతో ఈ గ్రామాల ప్రజలు కూడా ఆటోలలో, జీపులలో ప్రయాణించక తప్పదు. బస్సు సౌకర్యం లేక, ప్రైవేటు వాహనాలు సమయానికి అందుబాటులో ఉండక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో అబివృద్ధి చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ఇప్పటి వరకు తమ గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కూడా కల్పించలేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అదికారులు ఇప్పటికైనా తమ కష్టాల పై స్పందించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని, ఈ రెండు గ్రామాల పరిధిలోని పల్లెలను కలుపుకొని హన్మకొండతో పాటు, జిల్లాకేంద్రమైన భూపాలపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల కష్టాలు తీర్చండి

ఆర్టీసీ బస్సు సౌకర్యం లేక తమ గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్పీకర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఆర్టీసీ అధికారులతో అన్ని గ్రామాలకు బస్సు వెళ్లేలా రూటు మ్యాప్ చేయించి వెంటనే బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతున్నా.

–గంధం ఉధాకర్, సర్పంచ్ కొండాపురం

న్యూస్ బాక్స్

వెయ్యి చీరలు.. వెయ్యి మొక్కల పంపిణీ



మొక్క పంపిణీ చేస్తున్న సదావిజయ్‌కుమార్, సీఐ మోహన్

చిట్యాల: టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుంచాల సదావిజయ్ కుమార్ తన స్వగ్రామమైన గోపాలపురం గ్రామంలో ఆదివారం ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తన తండ్రి లక్ష్మయ్య స్మారకార్థం గ్రామంలోని వెయ్యి మంది మహిళలకు చీరలు, చీరతో పాటు ఒక మొక్కను సీఐ గండ్రతి మోహన్, గ్రామ ప్రజాప్రతినిధులతో పంపిణీ చేయించి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు. సీఎం కేసీఆర్ తనకు స్ఫూర్తి ప్రధాత అని టీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుంచాల సదావిజయ్ కుమార్ అన్నారు. చీరల, మొక్కల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పిలుపు మేరకు నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఇప్పటి వరకు 27 వేల చీరలు, మొక్కలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సదావిజయ్ కుమార్ సతీమణి సుజాత, మనువడు అజయ్, మనుమరాలు సమీర, గ్రామ సర్పంచ్ తీర్తాల విజయ, ఎంపీటీసీ ఏరుకొండ యమున, గ్రామ నాయకులు సుధాకర్, గణపతి, కాట్రేవుల కుమార్‌యాదవ్, అయిలయ్య ,పాల్గొన్నారు.

సంపూర్ణ పరిహారం ఇవ్వాలి

మొగుళ్లపల్లి: కాళేశ్వరం ప్రాజెక్టు కింద భూములు కోల్పోయిన రైతులకు మొత్తం పరిహారము ఇవ్వాలని ఏ ఒక్క రైతు కుటుంబానికి నష్టం జరగకుండా 2013 జీఓ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోల్నేని రాజేశ్వర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ



బైక్‌ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మొగుళ్లపల్లి: ఐఎన్‌టీయూసీ నాయకులు ఆదివారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. వచ్చే నెల 8వ తేదీన విద్యుత్ సంస్థలో జరిగే ఇండస్ట్రీ ఎన్నికల్లో ఇనుగాల శ్రీధర్‌ను గెలిపించాలని జిల్లా అధ్యక్షుడు కట్ల సదయ్య కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ..

టేకుమట్ల: ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షులు కట్ల సధయ్య యూనియన్ ఎన్నికల మేనిఫెస్టో పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలో విడుదల చేశారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, భూపాలపల్లి డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సదయ్య, నిమ్మల మల్లేష్, సత్యనారాయణ, రాంచందర్, కార్మికులు బాబురావు, బలరాంనాయక్, శోభన్, పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

లాభాల వాటా అందజేయాలి



కోల్‌బెల్ట్: సింగరేణి కార్మిక కుటుంబాలకు యాజమాన్యం లాభాల వాటాను తక్షణమే అందజేయాలి. గత ఆర్థిక సంవత్సరంలో ఎంతో కష్టపడి పని చేయగా సంస్థ లాభాలను ఆర్జించటం జరిగింది. లాభాలు వచ్చేందుకు కార్మికులు కృషి చేసినందున, 30 శాతం లాభాలను ప్రకటించి, అందజేయాలి.

–కొండేటి మహేందర్, సింగరేణి కార్మికుడు

తిరుమల సమాచారం



తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 27 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు – ఖాళీ లేవు
రూ.50 గదులు – ఖాళీ లేవు
రూ.100 గదులు – ఖాళీ లేవు
రూ.500 గదులు – ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ – ఖాళీ లేవు
వసంతోత్సవం – ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం – ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ : విశేష పూజ

పంటల సాగులో మెళకువలు పాటించాలి

నర్సంపేట: రైతులు పంటల సాగులో మెళకువలు పాటించాలని యూపీఎల్ ప్రైవేట్ సంస్థ మేనేజర్ చాట్ల శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం రైతులకు పంటలకు పడుతున్న చీడపీడలు, తెగుళ్ల –వాటి సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పత్తిలో వచ్చే పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమలు పంట నష్టం చేసే విధానాలపై వీడియోల ద్వారా అవగాహన కల్పించారు. వీటి నివారణకు ఉలాల ఎకరానికి 80 గ్రాములు వాడాలన్నారు. అలాగే పసుపు, కూరగాయలకు వచ్చే తెగుళ్ల, వాటి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సంస్థ జిల్లా ప్రతినిధి సురేందర్, 700 మంది రైతులు పాల్గొన్నారు.

పాడి-పంట

వంగ సాగుతో లాభాలు బాగు

జాగ్రత్తలతో ఏడాదంతా అధిక దిగుబడులు

చెన్నారావుపేట(నర్సంపేట): ఏడాది పొడవునా పండించే కూరగాయల పంట వంగ. నీరు నిల్వని సారవంతమైన నేలలు అనుకూలం. ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులు ఈ పంటను సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించే కూరగాయల పంటల్లో వంగ ఒకటి. గతంలో పోలిస్తే మార్కెట్‌లో వంకాయలకు డిమాండ్ ఉంది. మంచి ఆదరణ లభిస్తోందని తొర్రూరు ఉద్యానశాఖ అధికారి రాఖేష్(8374449378) తెలిపారు.

అనుకూల సమయం:

వర్షాకాలం: జూన్, జూలై, ఆగస్టు
శీతాకాలం: అక్టోబర్, నవంబర్
వేసవికాలం: ఫిబ్రవరి, మార్చి నెలల్లో సాగుకు సమయం అనుకూలంగా ఉంటుంది.

రకాలు:



వంగ తోట

శ్యామల(ఏపీయూ-సెలక్షన్-1)



శ్యామల రకం వంగ

ఈ రకం తెలంగాణ ప్రాంతంలో సాగు చేసేందుకు ప్రత్యేకంగా విడుదల చేశారు. కాయలు గుండ్రంగా, మధ్యస్తంగా ఉండి ఆకుపచ్చని తొడిమలతో ఆకర్షనీయమైన ఊదా రంగుతో కనిపిస్తాయి.పంట కాలపరిమితి 130–135 రోజులు, హెక్టారుకు 16–20 టన్నులు దిగుబడి వస్తుంది.

భాగ్యమతి

ఈ రకం నాటిన 45–50 రోజుల్లో పంట దిగుబడి ఆరంభమవుతుంది. గుత్తిలో 3–4 కాయలు ఉండి చక్కని ఊదా రంగులో అండాకారంలో ఉంటాయి. పంట కాలపరిమితి 140–160 రోజుల వరకు ఉంటు ంది. ఈరకం నీటి ఎద్దడిని బాగా తట్టుకుంటుంది. హెక్టార్‌కు 30–35 టన్నుల దిగుబడి వస్తుంది.

గులాబీ



గులాబీ జాతికి చెందిన వంగ

ఈ కాయలు మధ్యస్థ పొడవుగా ఉండి, 3–4 కాయలు గుత్తులుగా కాసి ఆకర్షిణీయంగా లేత గులాభీ రంగులో నిగనిగలాడుతుంటాయి. పంటకాలం 140–160 రోజులు ఉంటుంది. 13–14 టన్నుల దిగుబడి వస్తుంది.

ఆర్కషీల్

కాయలు ఆకర్షణీయంగా ముదురు ఊదా రంగులో ఉంటాయి. కాలపరిమితి 110–120 రోజులు. హెక్టారుకు 30–40 టన్నుల వరకు దిగుబడినిస్తాయి.

ఆర్కకు సుమాకర్:

కాయలు చిన్నవిగా వేలు ఆకారంలో ఆకుపచ్చ రంగులో కనిపిస్తాయి కాయలు 5–7 వరకు గుత్తులుగా కాస్తాయి. పంట కాలపరిమితి 110 నుంచి 120 రోజులు. హెక్టారుకు 40 టన్నుల వరకు దిగుబడి లభిస్తుంది.

సాగుకు ముందు చర్యలు:



రాకేష్, తొర్రూరు ఉద్యానశాఖ అధికారి

ప్రారంభ కృషి:
నేలను 4–5 సార్లు దున్నాలి. చివరి దుక్కిలో హెక్టారుకు 20–25 టన్నుల వరకు బాగా మాగిన పశువుల ఎరువును వేసి కలియదున్నాలి. మూడు అడుగుల దూరంలో బోదెలు, కాల్వలు ఏర్పాటు చేయాలి. హెక్టారుకు 650 గ్రాముల విత్తనం అవసరముంటుంది. 3–4 ఆకుల గల నారును 35 రోజుల్లో నాటాలి. ఎకరాకు 800 మొక్కలు పడతాయి.

ఎరువులు: హెక్టారుకు 25 టన్నుల పశువుల ఎరువును వేసి బాగా దున్నాలి. ఆఖరి దుక్కిలో హెక్టారుకు 60 కిలోల పొటాష్, భాస్వరం ఇచ్చే ఎరువులను వేయాలి. హెక్టారుకు 100 కిలోల నత్రజనిని మూడు బాగాలుగా నాటిన 30వ రోజు, 75వ రోజు వేయాల్సి ఉంటుంది. అంతర కృషి: ఎరువులు వేసే సమయంలో కలుపు తీసి బోదెలు సవరిస్తే పంట దిగుబడి బాగా పెరుగుతుంది.

నీటి యాజమాన్యం:

భూమిలో తేమను బట్టి వేసవిలో 4–5 రోజులకు శీతాకాలంలో 7–10 రోజులకు ఒక సారి, వర్షాకాలంలో అవసరాన్ని బట్టి నరు పెట్టాలి. పూతకు ముందు,పూత సమయంలో 2 మి. గ్రాముల 2,4–డీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.దీని వలన కాపు బాగా పట్టి దిగుబడి పెరుగుతుంది.

భవిష్యం

మేషం: పనులు సకాలంలో పూర్తి. సంఘంలో ఆదరణ. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం. భూలాభాలు. వృత్తి, వ్యాపారాలలో ఒత్తిడులు తొలగుతాయి.

వృషభం: చిన్ననాటి స్నేహితులను కలుసుకుని ఉత్సాహంగా గడుపుతారు. సేవలకు గుర్తింపు రాగలదు. ఆకస్మిక ధన, వస్తులాభాలు. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు హోదాలు.



మిథునం: మిత్రులతో మాటపట్టింపులు. ధనవ్యయం. పనులు ముందుకు సాగవు. ప్రయాణాలు వాయిదా. వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి. ఉద్యోగులకు వివాదాలు.

కర్కాటకం: రుణయత్నాలు. ప్రయాణాలలో అవాంతరాలు. బంధువులతో విభేదాలు. అనుకోని ఖర్చులు. ఆరోగ్యభంగం. వృత్తి, వ్యాపారాలలో గందరగోళం.

సింహం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం పెరుగుతుంది. ఆసక్తికర సమాచారం. ఇంటాబయటా అనుకూలం. వృత్తి, వ్యాపారాలలో నూతనోత్సాహం.

కన్య: కుటుంబసభ్యులతో స్వల్ప వివాదాలు. ఆర్థిక లావాదేవీలు మందగిస్తాయి. శ్రమాధిక్యం. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరాశాజనకంగా ఉంటుంది.

తుల: పలుకుబడి పెరుగుతుంది. ఆస్తిలాభ సూచనలు. ప్రముఖులతో పరిచయాలు. బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలలో కొత్త పెట్టుబడులు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

వృశ్చికం: కొన్ని పనులు వాయిదా వేస్తారు. ఆర్థిక లావాదేవీలు మందకొడిగా సాగుతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో కొన్ని మార్పులు.

ధనుస్సు: పలుకుబడి పెరుగుతుంది. ఆర్థిక పరిస్థితి మెరుగ్గా ఉంటుంది. సన్నిహితుల నుంచి శుభవార్తలు. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు సంతోషకర సమాచారం.

మకరం: నూతన ఉద్యోగప్రాప్తి. చిన్ననాటి మిత్రుల కలయిక. కీలక నిర్ణయాలు. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు, ఉద్యోగాలలో అనుకూలత.

కుంభం: పనుల్లో ప్రతిబంధకాలు. రాబడికి మించిన ఖర్చులు. అనారోగ్యం. కుటుంబసభ్యులతో విభేదాలు. వ్యాపారాలు నత్తనడకన సాగుతాయి. ఉద్యోగులకు పనిఒత్తిడులు.

మీనం: కుటుంబసభ్యులతో వైరం. శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. అనారోగ్యం. ఆలయాలు సందర్శిస్తారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరాశాజనకంగా ఉంటుంది.

– సింహంభట్ల సుబ్బారావు

వాతావరణం

రానున్న 24 గంటల్లో పశ్చిమ తీరం, తెలంగాణలో అక్కడక్కడ, దక్షిణ చత్తీస్‌గఢ్‌లలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవచ్చు. తూర్పు రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు, ఒడిశా, మధ్య, ఈశాన్య భారతంలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉంది.

గుంటూరు / వరంగల్ వాతావరణం

గరిష్ఠం కనిష్ఠం
30.4°/25.0°
30.3°/25.0°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.7	24.8
కోల్‌కతా	32.9	26.7
బెంగళూరు	26.5	21.0
ముంబై	29.8	25.2
చెన్నై	32.9	25.8

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
కాకినాడ	33.1/26.7	విజయవాడ	30.9/26.0
అనంతపురం	33.1/24.1	శ్రీకాకుళం	30.8/26.6
చిత్తూరు	33.0/26.2	విజయనగరం	30.8/26.6
తిరుపతి	33.0/26.2	కరీంనగర్	30.8/25.5
విశాఖపట్నం	31.8/27.6	గుంటూరు	30.4/25.0
నెల్లూరు	31.8/26.1	నిజామాబాద్	30.4/23.7
ఆదిలాబాద్	31.8/25.6	వరంగల్	30.3/25.0
నల్లగొండ	31.2/25.0	మహబూబ్‌నగర్	30.3/23.0
ఒంగోలు	31.1/26.6	హైదరాబాద్	30.2/23.0
కడప	31.1/25.0	రంగారెడ్డి	30.2/23.0
ఏలూరు	31.0/26.8	కర్నూలు	30.1/23.1
రాజమండ్రి	31.0/26.8	ఖమ్మం	29.8/21.6
తాడేపల్లిగూడెం	31.0/26.8	మెదక్	29.1/21.2

బుల్లితెర

www.sakshi.com

సాక్షి SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.07.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.09.30 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.00 నంద్యాల జడ్జిమెంట్
ఉ.10.30 నంద్యాల జడ్జిమెంట్
మ.12.00 నంద్యాల జడ్జిమెంట్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 పండగ వేళ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ

టీవీలో ఈరోజు సినిమాలు



జెమిని మూవీస్
ఉ.07.00 ప్రేమకు స్వాగతం
ఉ.09.30 శివశంకర్
మ.12.00 కార్తికేయ
సా.06.00 లడ్డూబాబు
రా.09.00 పంజా



మూవీస్ నౌ
ఉ.10.00 ఏలియన్స్ ఇన్ ద ఎటిక్
ఉ.11.50 రష్ అవర్ 3
సా.04.45 డాన్ ఆఫ్ ద డెడ్
సా.06.45 థోర్
రా.09.00 ద కంజ్యూరింగ్



హెచ్‌బీవో
ఉ.06.00 జోనా హెక్స్
ఉ.10.52 ద డార్క్ నైట్
మ.01.23 ఐరన్ మ్యాన్ 3
సా.05.00 ద అకౌంటెంట్
రా.10.49 ద హ్యాంగోవర్-2



స్టార్ మూవీస్
ఉ.06.56 టర్బో
ఉ.08.47 ఇండిపెండెన్స్ డే
మ.01.22 చైనీస్ జోడియాక్
మ.03.46 ద అవెంజర్స్
సా.06.42 గూస్‌బమ్స్



మా మూవీస్
ఉ.07.00 ఆడవాళ్లే అలిగితే
ఉ.09.00 సోగ్గాడు
మ.12.00 షాపింగ్ మాల్
సా.05.00 నమో వెంకటేశ
రా.09.00 దేవరకొండ వీరయ్య



జీ క్లాసిక్
ఉ.06.17 కాళీచరణ్
ఉ.09.21 జిగ్రీ దోస్త్
మ.12.36 హైసీయత్
రా.07.00 కుందన్
రా.09.00 శేష్‌నాగ్

అస్తవ్యస్తంగా గురుకుల పాఠశాల నిర్వహణ

- అందుబాటులో లేని ప్రిన్సిపాల్
- విద్యార్థులపై కుక్కల దాడి చేసినా పట్టించుకోని అధికారులు

మంగపేట: మండలకేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. ప్రిన్సిపాల్ షేక్ అహ్మద్ అలీ స్థానికంగా లేకపోవడంతో పార్ట్‌టైం ఉద్యోగులే పాఠశాల ఆలనా పాలన చూస్తున్నారు. దీంతో నిర్వహణ గాడి తప్పింది. 5వ తరగతి నుంచి 8వ తరగతి వరకు ఈ పాఠశాలలో 165 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. గత శుక్రవారం అర్ధరాత్రి విద్యార్థులు నిద్రిస్తున్న గదిలోకి కుక్కలు చొరబడి ఆరో తరగతి విద్యార్థులు జాడి జగన్, జీడి వినయ్‌కుమార్‌ను కరచాయి. దీంతో వారిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. సమస్య తెలిసినా హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు వైద్యం చేయించలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తూ విద్యార్థులను ఇంటికి తీసుకెళ్లారు. పాఠశాల గ్రౌండ్‌లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ప్రిన్సిపాల్ విద్యార్థులతో తొలగిస్తున్న క్రమంలో 8వ తరగతి విద్యార్థి అనిల్ తేలు కాటుకు గురై ఇంటికి వెళ్లినట్లు విద్యార్థులు వాపోయారు. ఆదివారం విద్యార్థులను చూసేందుకు వచ్చిన తల్లిదండ్రుల ఎదుట విద్యార్థులు బోరుమన్నారు. పాఠశాల వంగది ఎదుట బహిరంగంగా మేకలు కోస్తున్న దృశ్యం, అక్కడి నుంచి వచ్చే దుర్గంధాన్ని తల్లిదండ్రులు చూసి అవాక్కయ్యారు. దీనిపై తల్లిదండ్రులు ప్రశ్నించగా ప్రిన్సిపాల్ అనుమతితోనే మాంసాన్ని కోస్తున్నట్లు సిబ్బంది పేర్కొన్నారు. పాఠశాలలో పాములు, కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయని దీంతో విద్యార్థులు హాస్టళ్లో ఉండేందుకు జంకుతున్నారని తల్లిదండ్రులు వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి హాస్టల్ నిర్వాహణను గాడిలో పెట్టాలని విద్యార్థులు, తల్లిందండ్రులు కోరుతున్నారు.





కుక్కల దాడిలో గాయపడిన విద్యార్థిని ఇంటికి తీసుకెళ్తున్న తండ్రి, వంటశాల ఎదుట మేక మాంసాన్ని తూకం వేస్తున్న దృశ్యం

ఓసీ పేదలకు న్యాయం చేయాలి

రేగొండ: విద్యా, ఉద్యోగ, ఉపాధి, సంక్షేమ రంగాల్లో ఓసీ పేదలకు అవకాశాలు కల్పించి వారికి న్యాయం చేయాలని ఓసీ పేదల సంఘం సమాఖ్య రాష్ట్ర ఇన్‌చార్జి పోలాడి రామారావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిరుపేద ఓసీల స్థితిగతులపై ముఖ్యమంత్రికి బహిరంగ లేక రాసినట్లు ఆయన పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు లేక చాలా మంది ఓసీలు కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని సామాజిక వర్గాలు అభివృద్ధి చెందినపుడే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందన్నారు. రూ. మూడు వేల కోట్లతో ఓసీ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, 80 శాతం సబ్సిడీ రుణాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. కులం ఆధారంగా కాకుండా, ఆర్థిక స్థితిగతుల ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఆయన వెంట కోల్గురి రాజేశ్వర్‌రావు, దాసరి తిరుపతిరెడ్డి, లింగంపల్లి ప్రసాదరావు, గోగుల తిరుపతిరెడ్డి, ఆశోక్‌రెడ్డి, పోరెడ్డి శ్యాంసుందర్ రెడ్డి, ఎడ్ల మల్లారెడ్డి ఉన్నారు.



మాట్లాడుతూన్న పోలాడి రామారావు

నాడు తండ్రి .. నేడు తల్లి..

అమ్మానాన్న మృతితో అనాథలుగా పిల్లలు

రేగొండ: విధి వారిని వంచించింది. తల్లిదండ్రుల మృతి వారికి శాపంగా మారింది. ఆలనా పాలనా చూసే అమ్మానాన్న మృత్యు వాత పడడంతో నా అన్న వాళ్లు లేక పిల్లలిద్దరూ అనాథలయ్యారు. ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్నారు. మండలకేంద్రంలో జరిగిన ఈ సంఘటన అందరినీ కలిచివేస్తోంది. గ్రామస్తుల కథనం మేరకు.. మండల కేంద్రానికి చెందిన బైరి రాజయ్య, రాజేశ్వరీ దంపతులు బతుకుదేరువు కోసం కూలీ పనుల కోసం వలస వెళ్లి గోదవరిఖనిలో జీవన కొనసాగిస్తుండగా నాలుగు నెలల క్రితం రాజయ్య గుండెపోటుతో అకాల మరణం చెందాడు. అప్పటి నుంచి రాజేశ్వరీ స్వగ్రామం రేగొండలో తన ఇద్దరు కుమారులు రాకేష్, రమేష్‌తో కూలీ నాలీ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోంది. భర్త మృతిచెందినప్పటి నుంచి రాజేశ్వరీ అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తెల్లవారు జామున మరణించింది. దీంతో రాకేష్, రమేష్ ఇద్దరూ అనాథలుగా మిగిలిపోయారు. ఈ సంఘటన గ్రామస్తులందరినీ కలిచివేసింది. పిల్లలిద్దరూ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు.



అనాథలుగా మారిన రమేష్, రాకేష్



మృతదేహం వద్ద రోదిస్తున్న బంధువులు

మీ సేవ జిల్లా కార్యవర్గం

భూపాలపల్లి అర్బన్: తెలంగాణ మీ సేవ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రావి పాటి దేవేందర్ తెలిపారు. అధ్యక్షుడిగా పోలు తిరుపతి, ఉపాధ్యక్షుడిగా రఘువీర్, కోడెల సదానందం, ప్రధాన కార్యదర్శిగా పల్నాటి సతీష్, సంయుక్త కార్యదర్శిగా తడక వేణు, కోశాధికారిగా సీహెచ్ అనిల్‌కుమార్‌ను ఎన్నుకున్నట్లు ప్రకటించారు. కరివేద మహేందర్, పిన్ని రాము, వనమాల రమేష్, వేముల పూర్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మలేరియా, టైఫాయిడ్, డెంగీ లాంటి వ్యాధులే కాదు.. థైరాయిడ్, డయాబెటిస్, హెచ్‌ఐవీ తదితర దీర్ఘకాలిక వ్యాధులకు చికిత్స అందజేయాలంటే ముందుగా వ్యాధిని నిర్ధారించాలి. సాధారణ జబ్బులతో పాటు భయంకరమైన రోగాలను నయం చేసే ముందు వ్యాధి నిర్ధారణను తేల్చాలి. ఆ వ్యాధి ఏ దశలో ఉందో తెలుసుకోవడం తప్పనిసరి. మరి అంతటి ప్రాధాన్యత కలిగిన వ్యాధి నిర్ధారణ పరీక్షలపై ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇంతకీ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఎవరు చేస్తారు, అందుకు వారు ఏం చదువుకోవాలి.. ఆయా కోర్సుల గురించి ఓసారి మనం తెలుసుకుందాం.

ఉపాధికి భరోసా పారా మెడికల్

వ్యాధి నిర్ధారణలో వీరిదే ప్రముఖ పాత్ర



ల్యాబ్‌లో ప్రాక్టికల్స్ చేస్తున్న విద్యార్థినులు

- ల్యాబ్ టెక్నీషియన్ కోర్సులకు పెరుగుతున్న ఆదరణ
- ఫీజు రీయింబర్స్‌మెంట్ అవకాశం కల్పించిన ప్రభుత్వం

హన్మకొండ చౌరస్తా: సాధారణ ఆర్‌ఎంపీ నుంచి మొదలు ఎంబీబీఎస్ (ఎఫ్‌ఆర్‌సీఎస్) చదివిన సీనియర్ వైద్యులు సైతం వ్యాధి నిర్ధారణ కోసం ల్యాబ్‌ను ఆశ్రయిస్తారు. అందుకు రోగి యొక్క రక్తం, మలమూత్రాలు ఆయా వ్యాధిని బట్టి సేకరించి ల్యాబ్‌కు పంపిస్తారు. అక్కడ ల్యాబ్ అసిస్టెంట్లు పరీక్షించి వ్యాధిని గుర్తించడమో, వ్యాధి తీవ్రతను లిఖిత పూర్వకంగా డాక్టర్‌కు రిపోర్టును అందజేస్తారు. అప్పుడే రోగికి సరైన వైద్యాన్ని వైద్యుడు అందించగలుగుతాడు. ఇంటర్ అనంతరం పారామెడికల్ కాలేజీలో అడ్మిషన్ కోసం దరఖాస్తు చేసుకుంటే మెరిట్ ప్రాతిపదికన అభ్యర్థికి ఆయా కోర్సుల్లో సీటు లభిస్తుంది. అందుకు ప్రభుత్వం పారామెడికల్ కోర్సులు అభ్యసించే విద్యార్థులకు ఫీజురీయింబర్స్‌మెంట్ అవకాశాన్ని కూడా కల్పించింది. రెండేళ్లపాటు అందించే పారామెడికల్ శిక్షణ అనంతరం కళాశాల సర్టిఫికెట్‌ను అందిస్తుంది. సర్టిఫికెట్ పొందిన అభ్యర్థులు ప్రైవేట్, ప్రభుత్వ ఆస్పత్రుల్లో ల్యాబ్ టెక్నిషియన్లుగా ఆప్తాల్మిక్ అసిస్టెంట్లుగా వారి అర్హతను బట్టి ఉపాధి పొందవచ్చు. ఇటీవల వైద్య రంగంలో పలు పోస్టులను ప్రభుత్వం భర్తీ చేస్తున్నట్లు ప్రకటించడంతో పారామెడికల్ కోర్సులకు ఆదరణ పెరుగుతుంది. అంతేకాదు పారామెడికల్ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు స్థానికంగానే కాదు విదేశాలల్లోనూ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఉపాధి భరోసాను అందిస్తున్న పారామెడికల్ కోర్సులు పట్ల యువత ఆసక్తి కనబరుస్తుంది.

కోర్సులు-కెరీర్

- **మెడికల్ ఇమేజింగ్ టెక్నీషియన్:** ఎంఆర్ఐ, ఎక్స్‌రే, సిటీస్కాన్, అల్ట్రాసౌండ్ స్కానింగ్ లాంటి పరీక్షల్లో రేడియాలజిస్టులకు సహాయపడే వారే మెడికల్ ఇమేజింగ్ టెక్నిషియన్లు.
- మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్లు: వ్యాధి నిర్ధారణలో ఈ కోర్సు ప్రాధాన్యత గలదు. వివిధ రకాల రక్త పరీక్షలు, మల, మూత్ర పరీక్షల నిర్వాహణ రిపోర్టింగ్ చేయడం మెడికల్ ల్యాబ్ టెక్నిషియన్ పని. ఈ కోర్సు పూర్తి చేసిన వెంటనే డయాగ్నోస్టిక్ సెంటర్స్‌లో రూ.10 నుంచి 15 వేల వేతనంతో ఉద్యోగాలు లభిస్తాయి.
- **డీఎంపీహెచ్‌ఏ(ఎం):** డిప్లొమా ఇన్ మల్టీపర్పస్(డీఎంపీహెచ్‌ఏ) హెల్త్ అసిస్టెంట్ కోర్సు పూర్తి చేస్తే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మున్సిపాలిటీల్లోనే కాకుండా ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఉద్యోగాలకు అర్హత సాధించవచ్చు.
- **డీఓఏ:** డిప్లొమా ఇన్ ఆప్తాల్మిక్ అసిస్టెంట్ (డీఓఏ)కోర్సు ద్వారా కంటి పరీక్షల అనంతరం చూపు తీవ్రతను బట్టి అద్దాలలో సమకూర్చే లెన్స్‌ను తయారు చేస్తారు. కంటి వైద్యులకు వీరే కీలకంగా పనిచేస్తారు.
- **డీఏఎం:** డిప్లొమా ఇన్ ఆప్తోమెట్రీ(డీఏఎం) టెక్నిషియన్ కోర్సు ద్వారా కంటి అద్దాల తయారీనే కాదు కంటి పరీక్షలను నిర్వహించి అందుకు తగిన లెన్స్‌ను రూపొందించే సామర్థ్యం వస్తుంది.

16 ఏళ్లుగా శిక్షణ అందిస్తున్నాం..



ఇంటర్ పూర్తి కాగానే త్వరగా ఉపాధి లభించే కోర్సుల్లో పారామెడికల్ మొదటి స్థానంలో ఉంది. 16 సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థులకు శిక్షణ అందించి ఉపాధి మార్గాలు చూపించాం. మా వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు కార్పొరేట్ ఆస్పత్రులే కాకుండా విదేశాల్లోనూ ఉపాధి పొందుతున్నారు. ఈ కోర్సులపై ఎలాంటి సందేహాలు ఉన్నా 9346410609, 9391252323 నంబర్లలో సంప్రదించవచ్చు.

– గోదారి కిరణ్‌కుమార్, కాకతీయ పారామెడికల్ కాలేజీ, వరంగల్

డీఓఎంలో శిక్షణ పొందుతున్నా..



ఇంటర్‌లో బైపీసీ పూర్తయిన తర్వాత డిగ్రీ చేయాలనుకున్నా. కానీ.. వెంటనే ఉపాధి లభించాలంటే టెక్నికల్ కోర్సులు బెటర్ అని మా సీనియర్లు చెప్పారు. దీంతో డీఓఎం కోర్సులో శిక్షణ పొందుతున్న.

– ఎస్ సుమ, గణపురం

ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్నా..



డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేస్తున్నా. ఇంటర్ పూర్తవగానే మా స్నేహితులు డిగ్రీ వైపు వెళ్లారు. మరికొందరు ఒకేషనల్ కోర్సులు చేస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ల్యాబ్ టెక్నీషియన్‌కు ప్రాధాన్యత ఉంది. అది నేను స్వయంగా చూస్తున్నాను. ఇది పూర్తి చేస్తే మండల హెడ్‌క్వార్టర్స్‌లో ల్యాబ్ పెట్టుకోవచ్చు.

– పి.సరిత, గట్లకనపర్తి

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు..

- ర్యాగింగ్‌కు పాల్పడే విద్యార్థులపై తీవ్రమైన చర్యలు ఉంటాయి.
- తరగతుల నుంచి బహిష్కరిస్తారు.
- ఉపకార వేతనాలను నిలుపుదల చేస్తారు.
- క్యాంపస్ ప్లేస్‌మెంట్‌కు అనర్హుడిగా ప్రకటిస్తారు.
- పరీక్షల్లో డీబార్ చేస్తారు.
- అడ్మిషన్‌ను రద్దు చేసేందుకు కూడా ఆస్కారం ఉంది.
- ఒకటి నుంచి మూడేళ్ల వరకు కళాశాల బహిష్కరణ, జరిమానా విధించడంతోపాటు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేస్తారు.

ర్యాగింగ్ చేస్తున్న విద్యార్థులు (ఫైల్)



ర్యాగింగ్ వద్దు.. స్నేహమే ముద్దు

- **చిన్న తప్పిదం.. భవిష్యత్ అంధకారం**
- **తోటి విద్యార్థులను వేధిస్తే జైలుకే..**
- **అన్ని కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలు**

కాజీపేట: జిల్లాలో రెండు యూనివర్సిటీ కాలేజీలతో పాటు నిట్, పన్నెండు ఇంజనీరింగ్ కళాశాలలున్నాయి. ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు ఇప్పుడిప్పుడే తరగతులు ప్రారంభమవుతున్నాయి. ఎన్నో ఆశలు, ఆశయాలతో విద్యార్థులు కళాశాలల్లో అడుగుపెడుతున్నారు. విద్యార్థులు.. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని, జీవితంలో ప్రయోజకులుగా మారాలని కలలు కంటారు. అయితే ఉన్నత విద్యావ్యవస్థలో వేళ్లానుకుపోయిన ర్యాగింగ్ సంస్కృతి వారికి ఆశనిపాతంగా మారుతోంది. సరదా పేరుతో సాగే ర్యాగింగ్ వికృత రూపం దాల్చి విద్యార్థుల భవిష్యత్‌ను బుగ్గిపాలు చేస్తోంది. దీనికి భయపడి అనేక మంది ఆదిలోనే చదువులను ఆపేసి ఇంటిముఖం పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆయా సంస్థల యజమాన్యాలతో పాటు పోలీసులు ర్యాగింగ్‌పై దృష్టిసారించాల్సి అవసరం ఉంది.

జిల్లాలో ర్యాగింగ్ సంస్కృతి తక్కువే

జిల్లాలో ఇంజనీరింగ్, మెడికల్, డెంటల్, పీజీ, డిగ్రీ, కళాశాలల్లో ర్యాగింగ్ సంస్కృతి తక్కువే. ఏదో ఒక చోట మాత్రం ఆ వికృత చేష్టలు సాగుతూనే ఉన్నాయి. అయితే విద్యార్థులు, వారి తల్లిదండ్రుల అభ్యర్థనల మేరకు, కొన్ని సందర్భాల్లో రాజీ వంటి కారణాలతో కేసులు నమోదు కావడంలేదు. విద్యాసంస్థలు కూడా కళాశాల ప్రతిష్ట తగ్గుతుందనో, విద్యార్థికి నష్టం జరగకూడదనో ఫిర్యాదు చేసేందుకు ఇష్టపడడం లేదు.

ర్యాగింగ్ నిరోధక కమిటీలు తప్పనిసరి..

ఇంటర్ దాటిన ప్రతి కళాశాలలో ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలని నిబంధనలు ఉన్నాయి. దీనిని అమలు చేయకుంటే యాజమాన్యాలపై ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు వీలుంది. ఈ కమిటీలో కళాశాలల డైరెక్టర్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉంటారు. ప్రతినెలా కమిటీ సమావేశాన్ని నిర్వహించి కళాశాలలో జూనియర్లను వేధింపులకు గురిచేస్తున్నారా? అనే విషయాలను ఎప్పటికప్పుడు గమనించాలి. ర్యాగింగ్ జరుగుతున్నా పోలీసులకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తే ఆయా కళాశాలల యాజమాన్యాలపై పోలీసులు కేసు నమోదు చేస్తారు. అయితే ర్యాగింగ్‌కు పాల్పడినా, సహకరించిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటారు. నేర తీవ్రతను బట్టి జీవిత ఖైదు పడే అవకాశం ఉంది.

ర్యాగింగ్ అంటే..

కొన్నాళ్ల కిందట కళాశాలల్లో చేరిన జూనియర్ విద్యార్థుల్లో సిగ్గు, భయం పోగొట్టేందుకు సీనియర్లు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేసేవారు. ఆ తరువాత కాలంలో ఈ పరిచయ కార్యక్రమం కాస్తా శృతిమించిపోయింది. జూనియర్లను ఆటపట్టించే క్రమంలో వివిధ రకాలుగా శారీరక, మానసిక క్షోభకు గురిచేయడం మొదలుపెట్టారు. శారీరకంగా, మానసికంగా విద్యార్థులను ఇబ్బందిపెడితే ర్యాగింగ్‌గానే పరిగణిస్తారు. ప్రాక్టికల్ జోక్స్ కూడా ర్యాగింగ్‌గానే పేర్కొంటారు.

నిరోధక కమిటీలు...

నగరంలోని పలు కశాశాలల్లో ర్యాగింగ్ నిరోధక కమిటీలు ఏర్పాటయ్యాయి. ఇప్పటికే ర్యాగింగ్ నిరోధక అవగాహన కార్యక్రమాలను కూడా కళాశాలల్లో నిర్వహించారు. ఈ కమిటీలు కోవర్టులను ఏర్పాటుచేసి సమాచారాన్ని సేకరిస్తాయి.

చైతన్య సదస్సులు నిర్వహిస్తున్నాం..



ర్యాగింగ్‌ను సమూలంగా నిర్మూలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. కళాశాలలు పునఃప్రారంభమైన దృష్ట్యా ఆయా యజమాన్యాలతో సమావేశాలు నిర్వహించాం. యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేశాం. ర్యాగింగ్‌కు పాల్పడితే జరిగే అనర్థాలపై వివరించి విద్యార్థులను చైతన్యపరుస్తాం.

– ఎల్.రమేష్‌కుమార్, సీఐ, కాజీపేట

విద్యార్థులకు ధైర్యం కల్పిస్తున్నాం




కళాశాలల్లో ర్యాగింగ్ సంస్కృతి ఉండకుండా చేసేందుకు సీనియర్లతో కలిసి కొత్త విద్యార్థులకు పరిచయ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. విద్యార్థుల్లో ఎటువంటి బెరుకు లేకుండా ధైర్యం కల్పిస్తున్నాం.

– తాళ్ల మల్లేశం, తాళ్ల పద్మావతి విద్యాసంస్థల డైరెక్టర్

అంశం	శిక్ష	జరిమానా
విద్యార్థులను ఏడిపించడం, వివిధ చేష్టలతో ఇబ్బంది పెట్టడం	ఆరు నెలలు	రూ.వెయ్యి
దౌర్జన్యం, బలప్రయోగం	ఏడాది	రూ.వెయ్యి
స్వేచ్ఛకు భంగం కలిగించడం, బంధించడం	రెండేళ్లు	రూ.5 వేలు
లైంగిక వేధింపులు, అపహరణ	ఐదేళ్లు	రూ.10 వేలు
హత్య చేయడం, ఆత్మహత్యకు ప్రేరేపించడం	జీవిత ఖైదు లేదా పదేళ్లు	రూ.50 వేలు

మినీ FOCUS సాక్షి
సోమవారం ఆగస్టు | 28 | 2017

ప్రాజెక్టు వివరాలు



సింగూరు నుంచి నీటి కేటాయింపులు (టీఎంసీల్లో)

'సింగూరు' సంక్షిప్తంగా..

ఆయకట్టు : 40 వేల ఎకరాలు

ప్రయోజనం పొందే మండలాలు : 4 (పుల్కల్, అందోలు, సదాశివపేట, మునిపల్లి)

44 గ్రామాలకు ప్రయోజనం

కాల్వల పొడవు : 197 కి.మీ.

ఎడమ కాలువ పొడవు : 24.15 కి.మీ

ప్రధాన కాలువ పొడవు : 24.10 కి.మీ



పడావు నేలల్లో.. సింగూరు పరవళ్లు

40 ఏళ్ల తర్వాత.. 40 వేల ఎకరాలకు.. - కాళేశ్వరం ద్వారా మరో 35వేల ఎకరాలకు నీరు

సంగారెడ్డి నుంచి కల్వల మల్లికార్జున్‌రెడ్డి :

ఉమ్మడి మెదక్ జిల్లా మీదుగా 120 కిలో మీటర్ల పొడవునా ప్రవహిస్తున్న గోదావరి ఉపనది మంజీరాపై 1976లో 'సింగూరు ప్రాజెక్టు' నిర్మించారు. మంజీర పరీవాహక ప్రాంతంలో నీటి పారుదల రంగాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు చేపట్టారు. నిజాం హయాంలో నిర్మితమైన ఘణపూర్, నిజాంసాగర్ పరిధిలోని ఆయకట్టును స్థిరీకరించడం కూడా ప్రాజెక్టు లక్ష్యాల్లో ఒకటి. ప్రాజెక్టు పూర్తయినా సాగునీటి కాలువలు తవ్వకుండా.. హైదరాబాద్ జంట నగరాల తాగునీటి అవసరాల కోసం ప్రాజెక్టు నీటిని వినియోగించారు. సింగూరు ప్రాజెక్టు నుంచి 40 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు 1980 అక్టోబర్ 31న జీఓ 455ను విడుదల చేశారు. అయితే సాగునీరు ఇచ్చే దిశగా అప్పటి ప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నాలు చేయలేదు.

వైఎస్ చేతుల మీదుగా..!

సింగూరు నీళ్లను సాగునీటి అవసరాలకు విడుదల చేయాలని ఉమ్మడి మెదక్ జిల్లాలో పలు ఆందోళనలు జరిగాయి. ఎన్నికల హామీలో భాగంగా నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి 2006 జూన్ 7న రూ.88.99 కోట్ల అంచనాతో కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీంతోపాటుగా ఎత్తిపోతలకు రూ.32.68 కోట్లు కలుపుకుని మొత్తంగా 121.67 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. తొలి తెలంగాణ ప్రభుత్వంలో నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన టి.హరీశ్‌రావు చొరవతో కాలువల పనులు పూర్తి కాగా.. ప్రస్తుతం గేట్ల మరమ్మతు పనులు పూర్తి కావొచ్చాయి.

తొలిసారిగా పంట పొలాలకు...

ప్రాజెక్టు చరిత్రలో తొలిసారి గత ఏడాది యాసంగిలో కాలువలు, చెరువుల ద్వారా పంట పొలాలకు నీటిని విడుదల చేశారు. ఈ ఏడాది కూడా నాలుగు మండలాల్లోని 44 గ్రామాల పరిధిలో 40వేల ఆయకట్టుకు నీరు అందించడం లక్ష్యంగా నీటిని విడుదల చేశారు. వరి, జొన్న, మొక్కజొన్న, కూరగాయల సాగుతో రైతుల ముఖాల్లో ఆనందం కనిపిస్తోంది. ఉపాధి వేటలో హైదరాబాద్ వలస వెళ్లిన కుటుంబాలు తిరిగొస్తున్నాయి. సింగూరు జలాశయంలో గతేడాది 59.06లక్షల చేప పిల్లలను వదిలారు.




'సింగూరు' ప్రత్యేకత

గోదావరికి ఉపనది అయిన మంజీరా నదిపై పుల్కల్ మండలం సింగూరు వద్ద 29.91 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో 1976లో ఈ ప్రాజెక్టు నిర్మించారు. రూ.29.95 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పూర్తయ్యే నాటికి రూ.130 కోట్లకు చేరింది. ఎర్త్‌డ్యాం, స్పిల్‌వే, పవర్ హౌస్ నిర్మాణం పూర్తయిన తర్వాత.. 1999లో తొలిసారిగా ప్రాజెక్టులో పూర్తి స్థాయిలో నీటిని నిల్వ చేశారు. ఆ తర్వాత మంజీరాపై పుల్కుర్తి, సింగూరు వద్ద వంతెనలు నిర్మించారు. ఎర్త్‌డ్యాం మొత్తం పొడవు 7.11 కి.మీ.. గేట్లకు ఎడమవైపున 3.993 కిలోమీటర్లు, కుడివైపున 3.120 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. 327 మీటర్ల పొడవున ఉన్న రాతి కట్టడంపై 17 గేట్లను ఏర్పాటు చేశారు.

ఐదేళ్లలో సింగూరు ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో (మిలియన్ ఘనపుటడుగుల్లో)

సంవత్సరం	ఇన్‌ఫ్లో	ఔట్‌ఫ్లో
2012-13	6,082	11,639
2013-14	27,516	8,798
2014-15	4,122	87,600
2015-16	2,061	5,854
2016-17	1,05,987	88,798



మూడో 'సారి'.. 58%

అత్యధిక జిల్లాల్లో జోరుతగ్గిన హరితహారం.. ఇప్పటికీ 'లక్ష్యం'లో సగమే పూర్తి

సూర్యాపేట నుంచి నాగరాజు కాకోళ్ల :

హరితహారం అనుకున్నంత వేగంగా సాగడం లేదు. మూడో విడత లక్ష్యంలో కేవలం 58 శాతం మాత్రమే పూర్తయింది. ఈ విడతలో అన్ని జిల్లాల్లో 37.90 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకోగా హైదరాబాద్ సహా 30 జిల్లాల్లో ఇప్పటివరకు 22.17 కోట్ల మొక్కలనే నాటగలిగారు. ఖమ్మం జిల్లాలో లక్ష్యం మేర మొక్కలు నాటగా సంగారెడ్డి జిల్లా హరితహారంలో బాగా వెనుకబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 24 శాతం మేర ఉన్న అటవీ విస్తీర్ణాన్ని 33 శాతానికి పెంచేందుకు హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం.. మొత్తంగా 230 కోట్ల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. అటవీ ప్రాంతంలో 100 కోట్ల మొక్కలు, మరో 130 కోట్ల మొక్కలు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నాటాలని నిర్ణయించారు. మొదటి విడతలో 15.86 కోట్లు, రెండో విడతలో 31.67 కోట్ల మొక్కలను నాటారు.

లక్ష్యంలో 50 శాతమే..

సూర్యాపేట, మహబూబాబాద్, పెద్దపల్లి, నాగర్‌కర్నూల్, సిద్దిపేట, వనపర్తి, మహబూబ్ నగర్, మెదక్, వికారాబాద్, నిర్మల్, భూపాలపల్లి, గద్వాల, సంగారెడ్డి జిల్లాల్లో ఇచ్చిన లక్ష్యంలో 50 శాతంలోపు మొక్కలు మాత్రమే నాటారు.


ఇంకా 15 కోట్ల మొక్కలు


ఇంకా 42 శాతం మొక్కలు.. అంటే 15.73 కోట్ల మొక్కలు నాటాల్సి ఉంది. సెప్టెంబర్ వరకు వర్షాకాలం పూర్తవుతుంది. అప్పటిలోగా మిగతా 15.73 కోట్ల మొక్కలు నాటడంలో అధికార యంత్రాంగం సఫలం అవుతుందా లేదా అనేది వేచి చూడాలి.

"వర్షాభావం కారణంగా డిసెంబర్ మాసాంతం వరకు మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.

హరితహారంలో ఖమ్మం జిల్లా తర్వాత జనగామ, ఆదిలాబాద్, కొత్తగూడెం, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, సిరిసిల్ల, కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

హరితహారం కార్యక్రమం ముందుకు సాగకపోవడానికి తీవ్ర వర్షాభావ పరిస్థితులే కారణంగా తెలుస్తోంది. రెండో విడతలో నాటిన చాలా వరకు మొక్కలు పరిరక్షణ లేక ఎండిపోయిన విషయం తెలిసిందే."





13 50 శాతం లోపు మొక్కలు నాటిన జిల్లాలు రాష్ట్రంలో 13 ఉన్నాయి.

17 రాష్ట్రంలో 17 జిల్లాల్లో 50 శాతానికిపైగా మొక్కలు నాటారు.

హరితహారంలో వెనుకబడిన కొన్ని జిల్లాలు..

జిల్లా	లక్ష్యం	నాటినవి (లక్షల్లో)
సిద్దిపేట	200.00	78.29
వనపర్తి	80.00	41.10
మహబూబ్‌నగర్	200.00	59.77
మెదక్	130.00	70.94
వికారాబాద్	125.00	45.82
నిర్మల్	100.00	33.12
భూపాలపల్లి	115.00	72.40
గద్వాల	80.00	53.47

సోమవారం ఆగస్టు | 28 | 2017 సాక్షి

సంక్షిప్తం

బేడబుడిగ జంగాల హక్కుల సాధన కమిటీ ఎన్నిక

న్యూశాయంపేట: బేడ బుడిగ జంగాల హక్కుల సాధన సంఘం అర్బన్ జిల్లా నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు చింతల యాదగిరి తెలిపారు. హన్మకొండలో జరిగిన సమావేశంలో నూతన కమిటీని ఆయన ప్రకటించారు. అధ్యక్షుడిగా కత్తి రామచంద్రం, ఉపాధ్యక్షులుగా చింతల రంగనాథ్, నిడిగొండ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా గంధం శ్రీనివాస్, కార్యదర్శులుగా జనార్దన్, చింతల రామచంద్రం, నర్సయ్య, కోశాధికారిగా చింతల సమ్మయ్య, ముఖ్య సలహాదారులుగా చింతల కన్నయ్య, చింతల పుల్లయ్య, మోతె తిరుపతి, ఆర్గనైజర్లుగా వానరాశి రమేష్, సంపత్, సిరిపాటి శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు.

రేపు దివ్యాంగులకు ప్రతిభా పోటీలు

హన్మకొండ అర్బన్: జ్యోతిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వరంగల్ రంగశాయిపేటలోని గణపతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉమ్మడి జిల్లా పరిధిలోని దివ్యాంగులు, హెచ్ఐవీ బాధితులకు ప్రతిభాపోటీలు నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు దూదిపాల జ్యోతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగులకు నృత్యం, వ్యాసరచన, పాటలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు వ్యక్తిగతంగా గానీ, సంస్థల ద్వారా గానీ పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు పోటీలు ఉంటాయని, అనంతరం బహుమతులను అందజేస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గురుకులాల సొసైటీ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, విశిష్ట అతిథులుగా ఎవరెస్టును అధిరోహించిన పూర్ణ, ఆనంద్ హాజరవుతారని తెలిపారు. వివరాలకోసం తౌటం శ్రీనివాస్ 99481 30367 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

మార్కెట్‌లో నేటి నుంచి గుర్తింపుకార్డుల పంపిణీ

వరంగల్ సిటీ: వరంగల్ వ్యవసాయ మార్కెట్‌లో సోమవారం నుంచి కార్మికులు అడ్తిదారులు, వ్యాపారులకు గుర్తింపుకార్డులను పంపిణీ చేయనున్నట్లు మార్కెట్ చైర్మన్ ధర్మరాజు, కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్మికులకు గుర్తింపుకార్డుల పేరుతో కాకుండా అనుమతి కార్డుల పేరుతో జారీ చేయనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 31 లోపు అందరికీ కార్డులు అందే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. మరో నెల రోజుల్లో ప్రారంభమయ్యే సీజన్ నాటికి అన్ని వర్గాల వ్యాపారులు, కార్మికులు, రోజువారి కూలీలకు వారికి కేటాయించిన రంగుల్లో కార్డులు అందు బాటులో ఉంటాయని తెలిపారు. కార్డులు కలిగిన వారికి మాత్రమే మార్కెట్‌లోకి ప్రవేశం ఉంటుందని వివరించారు. అన్ని వర్గాల కార్మికులు తప్పకుండా కార్డులు పొందాలని సూచించారు.

గందరగోళంగా వ్యవసాయాధికారుల పోస్టులు

- మంజూరు ఉత్తర్వులు బుట్టదాఖలు
- భర్తీకాని ఏడీఏ, ఏఓ పోస్టులు
- రైతులకు అందని సేవలు

భీమదేవరపల్లి(హుస్నాబాద్):

వ్యవసాయ శాఖలో ఏడీఏ (వ్యవసాయ సంయుక్త సంచాలకులు), ఏఓ పోస్టుల వ్యవహారం గందరగోళంగా మారింది. జిల్లాల పునర్విభజనలో భాగంగా వ్యవసాయ పరంగా రైతులకు సేవలందించేందుకు గాను తెలంగాణలోని 20 జిల్లాల్లో 31 ఏడీఏ పోస్టులను మంజూరు చేస్తూ వ్యవసాయశాఖ కమిషనర్ ఎం.జగన్‌మోహన్ ఈనెల ఒకటిన ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్వులకు సంబంధించిన కాపీలను ఆయా జిల్లాల వ్యవసాయాధికారులకు సైతం పంపించారు. కానీ ఆ ఉత్తర్వులు ఇప్పటికీ అమలు కాకపోవడంతో రైతులకు అందాల్సిన వ్యవసాయ సేవలు అటకెక్కాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇప్పటికే రైతు సమగ్ర సర్వే పేరిట కార్యక్రమాన్ని చేపట్టింది. వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి ఎకరా పంట పనులకు రూ.4వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో 20 జిల్లాల్లో 31 ఏడీఏ పోస్టులను సైతం మంజూరు చేసింది. ఇందులో భాగంగా వరంగల్ అర్బన్ జిల్లాలో హన్మకొండ, హసన్‌పర్తితో పాటుగా మహబూబాబాద్ జిల్లాలో గూడూరు, తొర్రూరులో రెండు చొప్పున ఏడీఏ పోస్టులు మంజూరు చేసింది. ఉత్తర్వులు జారీ చేసి 27 రోజులు గడుస్తున్నప్పటికీ ఆ పోస్టులను భర్తీ చేయకపోవడంతో స్థానికంగా నిరసన వ్యక్తం అవుతుంది.

నూతన ఏడీఏ పోస్టులు ఇవే...

ఆసిఫాబాద్, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల, సంగారెడ్డి, సిద్దిపేట, సూర్యాపేట, యాదాద్రి, మహబూబ్‌నగర్, గద్వాల్, రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలో ఒకటి చొప్పున, ఆదిలాబాద్, జగిత్యాల, వరంగల్ అర్బన్, మహబూబాబాద్, మెదక్, వనపర్తి జిల్లాలో రెండు చొప్పున, నిజామాబాద్,



No.AII(3)/981 /2017 Dt: 01 -08-2017

Office of the Commissioner & Dir. of Agriculture Telangana, Hyderabad.

MEMO

Sub:- Estt.- TSAS-AOs- Certain Mandals in Zone-V vacant- Agriculture Officers deputed to work on OD basis on Administrative Grounds in Zone-V- Orders-Issued- Regarding

Ref:- Instructions issued in the meeting held by the Hon'ble Minister for Agriculture on 21-07-2017

-oOo-

In view of the circumstances as reported in reference cited, the following Agriculture Officers as mentioned in the Annexure-I are hereby deputed to work on OD basis, until further orders.

The concerned DAOs are directed to take necessary action immediately.

(Issued under the orders of Dr M.Jagan Mohan, I.A.S., Commissioner of Agriculture, Telangana, Hyderabad)

for Commissioner of Agriculture

To
The Individuals
Copy to the concerned DAOs for information and necessary action in the matter
SF/Spare

ఏడీ పోస్టులు మంజూరు చేస్తూ జారీ అయిన ఉత్తర్వు కాపీ..

కామారెడ్డి జిల్లాలో మూడు చొప్పున ఏడీఏ పోస్టులు మంజూరు చేశారు.

ఏఓలో పోస్టుల విషయంలోనూ ..

ఏడీఏ పోస్టులతో పాటు రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన 28 మండలాల్లో సైతం వ్యవసాయశాఖ అధికారులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇందులో వరంగల్ అర్బన్ జిల్లాకు సంబంధించి నూతనంగా ఏర్పడిన వేలేరు, ఖిలావరంగల్, కాజీపేట, ఐనవోలు మండలాలకు వ్యవసాయశాఖ అధికారులుగా వరంగల్ ఎఫ్‌టీసీ(ఫార్మర్ ట్రైనింగ్ సెంటర్)లో పనిచేస్తున్న నరేష్, శిరీష, బీ.రజిత, అనూషను నియమిస్తున్నట్లు ఉత్తర్వులో పేర్కొన్నారు. కానీ అవి ఇప్పటికీ అమలు కాలేదు.

చిన్న జిల్లాలతో రైతుకు లాభమేమి?

పరిపాలనాసౌలభ్యం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన చిన్న జిల్లాలతో ఒరిగింది శూన్యమనే భావన రైతుల్లో నెలకొంది. నూతనంగా ఏఈఓలను ప్రభుత్వం నియమించినప్పటికీ వారు రైతు సమగ్ర సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేసే పనిలో పడి కార్యాలయానికి రావడమే మానేశారు. దీంతో క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖలో పనిచేసేవారే కరువయ్యారు. అలాగే, ఖరీఫ్‌లో పంటలకు వచ్చే తెగుళ్ల నివారణపై సలహాలు, సూచనలు ఇచ్చేవారు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. జిల్లాల ఏర్పాటు అనంతరం ఏడీఏ పోస్టులు మంజూరు చేసినప్పటికీ అవి అమలు కాకపోవడంతో రైతుల్లో నైరాశ్యం నెలకొంది. ఇప్పటికైనా పోస్టులను భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం పోరాటం

సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిబాబా

న్యూశాయంపేట: కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సెప్టెంబర్ 19న పెద్దఎత్తున ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయనున్నట్లు సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.సాయిబాబా తెలిపారు. హన్మకొండలో జరిగిన రాష్ట్ర కార్మిక కౌన్సిల్ రెండో రోజు ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదు సంవత్సరాలకోసారి ధరలకనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచాల్సిన పాలకులు వేతనాల పెంపులో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నా మానిఫెస్టోలో పొందుపరిచిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదని విమర్శించారు. అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ బతుకమ్మ పేరుతో పండుగలకు చీరలు పంపిణీ చేస్తే ఆడవాళ్లు



మాట్లాడుతున్న సాయిబాబా

సంతోషంగా ఉండరని, స్త్రీలు ఆర్థికంగా ఎదగడానికి చట్టాలు తేవాలన్నారు. ఆశవర్కర్ల, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. లేనిపక్షంలో కార్మికులను మహిళలను ఐక్యం చేసి ప్రభుత్వంపై యుద్ధ భేరి మోగిస్తామన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, నాయకులు యాదనాయక్, గొడుగు వెంకట్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను ఉపసంహరించుకోవాలి



2కే రన్ నిర్వహిస్తున్న ఉద్యోగులు

విద్యారణ్యపురి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని సీపీఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీసీపీఎస్ ఈఏ) అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లింగమూర్తి డిమాండ్ చేశారు. సీపీఎస్ అమలులోనికి వచ్చిన సెప్టెంబర్ 1వ తేదీని చీకటి దినంగా పాటిస్తున్నామని అన్నారు. సీపీఎస్‌కు వ్యతిరేకంగా ఆదివారం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ నుంచి అమరవీరుల స్తూపం వరకు 2కే రన్ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న చేపట్టే బ్లాక్ డేను ఉద్యోగులు, ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు రాంబాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి కలెక్టరేట్ల వద్ద జరిగే ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేష్, రాష్ట్ర బాధ్యులు బుచ్చన్న, కుమారస్వామి, వీరేశం, శ్రీనివాస్, కరుణాకర్, అనిల్‌కుమార్, రాజేందర్, పద్మ, శివకోటి, నాగరాజు, రవీందర్, రఘు, జీవన్, మహేందర్, విద్యావతి, మనోహరి, శ్రీధర్, రాజ్‌కుమార్, తిరుపతి, సుధాకర్, రమేష్ పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

బీజేవైఎం జాతీయ కార్యదర్శి మహిపాల్‌రెడ్డి

న్యూశాయంపేట: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేవైఎం జాతీయ కార్యదర్శి బద్దం మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వరంగల్ నాయుడు పంపు సత్యసాయినగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని గతంలో కేసీఆర్ హామీ ఇచ్చారని, కానీ ఇప్పటివరకు ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని విమర్శించారు. కేసీఆర్ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గ స్థానాల్లో పోటీ చేసి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే నెల 2న వరంగల్ రూరల్ జిల్లా పరకాలలోని అమరధామానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ రానున్నట్లు పేర్కొన్నారు. నగరంలోని మడికొండ రాంపూర్‌లో రాష్ట్ర అధ్యక్షుడి యాత్రను ప్రారంభిస్తారని అక్కడి నుంచి ఆరెపల్లి వరకు వెయ్యి మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అమరుల త్యాగాలను వివరించేందుకు పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి జలగం రంజిత్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బండి సాంబయ్యయాదవ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు షణ్ముఖరెడ్డి, పురుషోత్తం, రాందాసు, నీలాకర్, సాధిక్, శ్రీకాంత్, శివ, కిషోర్, యాదగిరి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మహిపాల్‌రెడ్డి

తిరుమల్‌రావుకు సేవారత్న అవార్డు

భీమారం: ఎస్‌వీఎస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎర్రబెల్లి తిరుమల్‌రావుకు సేవా రత్న అవార్డు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో శనివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో మాజీ ముఖ్యమంత్రి రోశయ్య, పద్మశ్రీ అవార్డు గ్రహీత కాకర్ల సుబ్బారావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన మదర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ అవార్డు అందజేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలందించడంతోపాటు నిరుపేద విద్యార్థులకు ఉచిత విద్యనందించినందుకు ఈ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తిరుమల్‌రావు మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మదర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లికార్జున్‌రావు, ఆర్గనైజర్ రాఘవ సాయినాథ్‌కు తిరుమల్‌రావు కృతజ్ఞతలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న తిరుమల్‌రావు

నేటితో ముగియనున్న హస్తకళా ప్రదర్శన

హన్మకొండ కల్చరల్: హన్మకొండ లష్కర్‌బజార్‌లోని టీటీడీ కల్యాణ మండపంలో ఈనెల 16న ఏర్పాటు చేసిన కళాభారతి అఖిల భారత చేనేత హస్తకళా ప్రదర్శన సోమవారం ముగియనుంది. దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన చేనేత హస్త కళాకారుల ఉత్పత్తులకు విశేష ఆదరణ లభించిందని కళాభారతి అధ్యక్షుడు జెల్ల సత్యనారాయణ తెలిపారు. సోమవారం రాత్రి 8 గంటలకు మాత్రమే ప్రదర్శన ఉంటుందని పేర్కొన్నారు. కొనుగోలుదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

సర్వం సిద్ధం

- నేడు కేయూను సందర్శించనున్న న్యాక్ బృందం
- విద్య, బోధన, మౌలిక వసతుల పరిశీలన
- సన్నద్ధమైన అధికారులు



కేయూలోని అడ్మినిస్ట్రేటివ్ భవనం

కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీని నేషనల్ అసెస్‌మెంట్ అక్రిడిటేషన్ కమిటీ(న్యాక్) బృందం సోమవారం సందర్శించనుంది. ఈ నేపథ్యంలో యూనివర్సిటీ అధికారులు సర్వం సిద్ధం చేశారు. సోమ, మంగళ, బుధవారాల్లో క్యాంపస్‌లోని వివిధ విభాగాలను సందర్శించి విద్యాబోధన, మౌలిక వసతులు పరిశీలించనున్నారు. ఇప్పటికే యూనివర్సిటీ అధికారులు రూ.2 కోట్లకుపైగా నిధులు వెచ్చించి పలు అభివృద్ధి పనులు పూర్తిచేశారు. విభా గాల భవనాలకు రంగులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. పలుచోట్ల సీసీ రోడ్లు, మొదటి గేట్ నుంచి రెండో గేట్ వరకు తారు రోడ్డు వేశారు. ఫుట్‌పాత్‌లకు రంగులు వేశారు. న్యాక్ బృందం పరిశీలన నేపథ్యంలో కేయూ పూర్తిగా ముస్తాబై కొత్త శోభను సంతరించుకుంది.

అంచలంచెలుగా ఎదిగిన కేయూ

1976లో ఆగస్టు 19న ఆవిర్భవించిన కేయూ అంచలంచెలుగా ఎదిగింది. గతంలో వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లాల పరిధిలో ఉన్నాయి. ప్రస్తుతం కేయూ పరిధిలో 299 ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, మూడు అటానమస్ డిగ్రీ కళాశాలలు ఉండగా, బీఏ, బీకాం, బీబీఎం, బీఎస్సీ కోర్సులతో పాటు కంప్యూటర్ కాంబినేషన్లతో పలు వృత్తివిద్యా కోర్సులు కొనసాగుతున్నాయి. అలాగే 76 పీజీ కళాశాలలు, 25 ఫార్మసీ కళాశాలలు, 48 విద్యా కళాశాలలు, నాలుగు ఎంఈడీ కళాశాలు ఉన్నాయి. వీటితో పాటు ఏడు ఇంజనీరింగ్ కళాశాలలు, 23

క్యాంపస్ సమాచారం

ఎంబీఏ, 5 ఎంసీఏ, 3 ఎల్ఎల్‌బీ 4 ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలు కొనసాగుతున్నాయి. డిగ్రీలో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు ఉండగా, మిగతా అన్ని కోర్సులు కలిపి వేలల్లో విద్యార్థులు చదువుకుంటున్నారు. క్యాంపస్‌లో అంబేద్కర్ స్టడీ సెంటర్, ఉమెన్స్ స్టడీ సెంటర్, ప్లేస్ మెంట్‌సెల్, స్టూడెంట్ వెల్ఫేర్ అండ్ గైడెన్స్ సెల్ సెంటర్, బీసీ సెల్, వికలాంగుల సెల్ , గాంధీయన్ స్టడీ సెంటర్ విద్యార్థులకు పలు సేవలు అందిస్తున్నాయి. కేయూ పరిధిలో జాతీయ సేవా పథకం కింద 350కి పైగా ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఉండగా 35వేల మంది వాలంటీర్లు పనిచేస్తున్నారు. క్యాంపస్‌లో యోగా కేంద్రం, కంప్యూటర్ సెంటర్, 24గంటల రీడింగ్ రూంతో సహా గ్రంథాలయం అందుబాటులో ఉంది. ఇక్కడి విద్యార్థులు ప్రస్తుతం మూడు యూనివర్సిటీలకు వీసీలుగా పనిచేస్తున్నారు.

న్యాక్ ర్యాంకింగ్‌లో ప్రగతి

కేయూ తొలిసారి 2003 –2014లో న్యాక్‌కు వెళ్లగా.. అప్పటి వీసీ చంద్రకాంత్ కొకాటే హయాంలో యూనివర్సిటీకి న్యాక్ 'బి' ప్లస్ గ్రేడ్ వచ్చింది. ఆ తర్వాత 2009–2010లో అప్పటి వీసీ ప్రొఫెసర్ ఎన్.లింగమూర్తి హయాంలో న్యాక్ రీఅక్రిడిటేషన్‌కు వెళ్లగా 'ఏ'గ్రేడ్ లభించింది. ఆ తర్వాత వర్సిటీకి రెగ్యులర్ వీసీ లేక రీఅక్రిడిటేషన్‌కు వెళ్లలేదు. రెగ్యులర్ వీసీగా ప్రొఫెసర్ ఆర్.సాయన్న బాధ్యతలు చేపట్టి ఏడాది గడిచిపోయింది. ఈ క్రమంలో కొన్నినెలలుగా న్యాక్ రీఅక్రిడిటేషన్ కోసం కసరత్తు చేస్తున్నారు.

వర్సిటీలో నూతన సంస్కరణలు

కేయూ పరిధిలో గత విద్యాసంవత్సరం నుంచి డిగ్రీ కోర్సుల్లో కొత్తగా సీబీసీఎస్ సిస్టం, సెమిస్టర్‌ను విధానాలను అమలు చేశారు. దీంతో నిరంతర సమగ్ర మూల్యాంకనం ఉంటుంది. పీజీలో ఇప్పటికే సెమిస్టర్ విధానం అమలులో ఉంది. యూనివర్సిటీలో యూజీసీ స్పెషల్ అసిస్టెంట్స్ ప్రోగ్రాం(సాప్) కింద 12 విభాగాల్లో అమలవుతోంది. అలాగే, మరో 8 విభాగాల్లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ)అమలవుతోంది. రెండు విభాగాల పరిధిలో డీఎస్‌టీ ఇన్‌స్పైర్ ప్రోగ్రాం కింద ఎంపికయ్యాయి. కేయూలో 2009 నుంచి 2017 వరకు మొత్తం 998 మంది పరిశోధకులు పీహెచ్‌డీ, 250 మంది ఎంఫిల్ అవార్డు పొందారు. 400 మంది విద్యార్థులు నెట్ ఉత్తీర్ణత సాధించారు. 2,786 పరిశోధనాపత్రాలు సమర్పించారు.

ఉత్తమ గ్రేడ్ కోసం కృషి

రీఅక్రిడిటేషన్‌లో ఉత్తమ గ్రేడ్ సాధన కోసం వీసీ సాయన్న, రిజిస్ట్రార్ పురుషోత్తం, ఐక్యూఏసీ డైరెక్టర్ కృష్ణమాచార్య టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగులను సన్నద్ధం చేశారు. ఇందుకోసం 20 కమిటీలను నియమించి బాధ్యతలు అప్పగించారు. అయి తే వర్సిటీలో అధ్యాపకుల కొరత వేధిస్తోంది. కేయూ పరిధిలో 391 అధ్యాపక పోస్టులకు గానూ 228 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కేయూకు న్యాక్ 'ఏ' లేదా 'ఏ' ప్లస్ గానీ వస్తే యూజీసీ, ఇతర ఫండింగ్ ఏజెన్సీల నుంచి పెద్ద మొత్తంలో నిధులు వచ్చే అవకాశముంటుంది.

న్యాక్ పీర్ బృందంలో ఏడుగురు సభ్యులు..

న్యాక్ పీర్ కమిటీ బృందం చైర్‌పర్సన్‌గా మధ్యప్రదేశ్‌లోని మహాత్మాగాంధీ చిత్రకూట్ గ్రామోదయ విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ ఎన్‌సీ.గౌతమ్ వ్యవహరిస్తున్నారు. సభ్యులుగా మధ్యప్రదేశ్‌లోని దేవి అహల్య విశ్వవిద్యాల యం ఇండోర్, హెడ్ స్కైల్ ఆఫ్ సోషల్‌సైన్స్ డాక్టర్ కాన్హాయా అహుజా, రాజాస్థాన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ హెడ్‌డీ, డైరెక్టర్ పీజీ స్కూల్ హ్యూమనిటీస్ డాక్టర్ ఏవీసింగ్ మాద్నావత్, ఉత్తరప్రదేశ్‌లోని రామ్‌మనోహర్‌లోహియా అవధ్ యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం డీన్ ప్రొఫెసర్ హెచ్‌పీ పాండే, చండీఘడ్ యూనివర్సిటీలోని బయోటెక్నాలజీ, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రొఫెసర్ సంజీవ్‌పూరి, న్యూఢిల్లీలోని ఆల్‌ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఫార్మకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ వైకె. గుప్తా ఉన్నారు.

నేటి షెడ్యూల్ ఇదీ..

క్యాంప్‌లోన్యాక్ పీర్ కమిటీ రెండు బృందాలుగా విడిపోయి పలు విభాగాలను పరిశీలించనుంది. 9గంటల నుంచి 9.45 గంటల వరకు వీసీ సాయన్నతో సమావేశం కానున్నారు 9.45గం టల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, బాటనీ, జువాలజీ, సెరికల్చర్, జియాలజీ విభాగాలను సం దర్శించనుంది. రెండో బృందం ఎంబీఏ విభాగం, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ ,హిస్టరీ, తెలుగు, పొలిటికల్ సైన్స్ విభాగాలను సందర్శిస్తుంది. మధ్యాహ్నం 2గంటల నుంచి ఫార్మసీ, ఫిజిక్స్, మ్యాథ్స్ విభాగాలు, సెంట్రల్ లైబ్రరీని సందర్శిస్తారు. రెండో టీం ఎకనామిక్స్, విద్యా కళాశాల, లైబ్రరీ సైన్స్, స్టాటిస్టిక్స్ విభాగాలను పరిశీలిస్తుంది. 4గంటలకు ఉమెన్స్ స్టడీస్ సెంటర్, ఫారిన్ రిలేషన్స్, అకడమిక్ కన్సల్టెన్సీ, ఎన్ఎస్ఎస్, ఇండస్ట్రీ లింకేజీ సర్వీస్ సెంటర్, యోగాసెంటర్ సందర్శిస్తుంది. రెండో టీం పరీక్షల విభాగం, యూజీసీ యూనిట్, సీడీసీడీన్, అకడమిక్ ఆడిట్ డీన్, ఫైనాన్స్, అకడమిక్ బ్రాంచి, పరిపాలన విభాగాన్ని పరిశీలిస్తుంది. సాయంత్రం 6.15గంటలకు ఆడిటోరియంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

30న కేయూ పీజీసెట్ రెండో దశ సర్టిఫికెట్ల పరిశీలన

కేయూ క్యాంపస్: కాకతీయ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలో ఈ విద్యాసంత్సరం (2017–2018) ప్రవేశాలకు గాను ఈనెల 30న రెండో దశ సర్టిఫికెట్ల పరిశీలన ఉంటుందని, అలాగే సెప్టెంబర్ 3 వరకు వెబ్‌ఆప్షన్లు పెట్టుకోవచ్చనని కేయూ అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రవీందర్, జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ వై.వెంకయ్య, డాక్టర్ టి.రాజకొమురయ్య తెలిపారు. పీజీ అడ్మిషన్ల ప్రక్రియలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరుకాలేకపోయిన విద్యార్థులకు మరో అవకాశం కల్పించినట్లు వారు పేర్కొన్నారు. ఈనెల 30న అన్ని సబ్జెక్టుల విద్యార్థులు రెండో దశ సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరుకావచ్చని తెలిపారు. మొదటిదశలో సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి చేసుకున్నవారు.. కళాశాలలను మార్చుకునేందుకు గానూ స్లైడింగ్‌కు ఈనెల 30 నుంచి సెప్టెంబర్ 3 వరకు మళ్లీ వెబ్ ఆప్షన్లు పెట్టుకోవచ్చన్నారు. మొదటి దశలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకున్న విద్యార్థులు రెండో దశ సర్టిఫికెట్ల పరిశీలనకు రావాల్సిన అవసరంలేదని తెలిపారు. వెబ్ ఆప్షన్లు ముగిసిన తర్వాత రెండో దశ సీట్ల కేటాయింపు ఉంటుదని, విద్యార్థులందరికీ ఎస్ఎంఎస్ ద్వారా సమాచారం అందిస్తామన్నారు. కళాశాలల మార్చుకునే విద్యార్థులు స్లైడింగ్ ఫీజు రూ.200 చెల్లించాలన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు వెంటనే కళాశాలల్లో చేరాలని సూచించారు.

ప్రయాణికులు పరిశుభ్రత పాటించాలి

- రైల్వే డిప్యూటీ సీఎండీ సువర్ణజ్యోతి
- వరంగల్ రైల్వేస్టేషన్‌లో తాగునీరు పరిశీలన
- ట్యాంకుల్లో అపరిశుభ్రతపై అసంతృప్తి



వరంగల్ రైల్వేస్టేషన్‌లో తాగునీటిని పరిశీలిస్తున్న సువర్ణజ్యోతి

రైల్వేగేట్: రైలు ప్రయాణికులు పరిశుభ్రతను పాటించాలని డిప్యూటీ సీఎండీ సువర్ణజ్యోతి సూచించారు. 'సచ్చా రైల్..స్వచ్ఛా పానీ' కార్యక్రమంలో భాగంగా ఆదివారం వరంగల్ రైల్వేస్టేషన్‌లో ఆమె తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాట్‌ఫాంలలోని వాటర్ కుళాయిలను పరిశీలించారు. తాగునీటిలో క్లోరిన్ శాతం పరిశీలించి సంతృప్తి చెందారు, అయితే వాటర్ ట్యాంకుల వద్ద అపరిశుభ్రతపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డిప్యూటీ సీఎండీ మాట్లాడుతూ రైల్వే స్టేషన్, రైలు బోగీలు, పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. అనంతరం రైల్వే స్కాట్ విద్యార్థులచే 'స్వచ్ఛ భారత్'పై ప్రదర్శన నిర్వహించారు. ఏడీఎం కమల, సికింద్రాబాద్, విజయవాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ జీవీ హన్మంతరావు, సీనియర్ డీఈఎన్ శేఖర్‌బాబు, స్టేషన్ మేనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

టీఎన్జీఓస్ అధ్యక్షుడు రాజేష్

హన్మకొండ అర్బన్:

పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీఎన్జీఓస్ జిల్లా అధ్యక్షుడు కోల రాజేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండలోని టీఎన్జీఓస్ భవనంలో ఉమ్మడి జిల్లా పంచాయతీ కార్యదర్శుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా రాజేష్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను టీఎన్జీఓస్ కేంద్ర సంఘం ద్వారా ప్రభుత్వానికి వివరించామని తెలిపారు. మరోసారి తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో టీఎన్జీఓస్ పెద్దన్న పాత్ర పోషిస్తోందని అన్నారు. జెడ్పీ డిప్యూటీ సీఈఓ, రూరల్ జిల్లా ఇన్‌చార్జి డీపీఓ అనీల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీలు ఉండడంతో పనిభారం పెరిగిందని తెలిపారు. ఇన్‌చార్జి బాధ్యతలతో కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి తిరునహరి శేషు మాట్లాడుతూ కార్యదర్శులకు నిబంధనలు సడలించి పదోన్నతులు కల్పించాలని, బదిలీలకు అవకాశం ఇవ్వాలని కోరారు అలాగే, కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో నిర్వహించే సీపీఎస్ వ్యతిరేక పోరులో పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. పాత పెన్షన్ విధానం అమలు చేసే వరకు విశ్రమించొద్దని ఆయన సూచించారు. సమావేశంలో ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పాక శ్రీనివాస్, రఘుపతిరెడ్డి, డీఎల్‌పీఓల సంఘం నాయకులు హరిప్రసాద్, రవీందర్, వరంగల్ ఉమ్మడి జిల్లాలోని అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రకాష్‌ను సన్మానిస్తున్న ఉద్యోగ సంఘాల నాయకులు

ఈ సందర్భంగా ఇటీవల రాష్ట్రస్థాయి ఇన్సెంటివ్ అవార్డు అందుకున్న రూరల్ జిల్లా గీసుకొండ మండలం ఎల్కుర్తి హవేలీ పంచాయతీ కార్యదర్శి కూచన ప్రకాష్ జ్ఞాపిక, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



వెండి తెర



భూపాలపల్లి:
ఊర్వశి థియేటర్ – జయ జనకీ నాయక
ఆనంద్ థియేటర్ – నేనే రాజు నేనే మంత్రి

గణపురం:
శ్రీనివాస – జయ జానకీ నాయక

చెల్పూరు:
అన్నపూర్ణ – జయ జానకీ నాయక

స్వచ్ఛ పక్వాడ కరపత్రాల పంపిణీ

కోల్‌బెల్ట్: సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టనున్న స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం కాలనీ, క్వార్టర్స్‌లో కరపత్రాలతో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈనెల 28, 29 తేదీల్లో భూపాలపల్లి ఏరియాలో నిర్వహించే కార్యక్రమానికి సింగరేణి సంస్థ కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పించటం కోసం సింగరేణి సేవా సమితి, స్కాట్ అండ్ గైడ్స్ సహకారంతో కరపత్రాలను పంపిణీ చేసినట్లు అధికార ప్రతినిధి డాక్టర్ రాజేంద్రకుమార్ తెలిపారు.

వాతావరణ సమతుల్యతకు మొక్కలు అవసరం

చిట్యాల: వాతావరణ సమతుల్యతకు మొక్కలు అవసరమని ఎస్సై స్వామి అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో 50 మొక్కలను నాటారు. కార్యక్రమంలో సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా సాయికుమార్.



సాయి కుమార్

టేకుమట్ల: బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా వలుస సాయికుమార్‌ను ఎన్నుకున్నట్లు సంఘం నియోజక వర్గ ఇంచార్జి మండ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాయికుమార్ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన జిల్లా ఇన్‌చార్జి వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి మహేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులు చేరాల సదానందం, మండల అధ్యక్షుడు ఆరెపెల్లి తిరుపతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

హెచ్‌ఎంఆర్‌డీఎస్‌లో పండ్ల పంపిణీ

భూపాలపల్లి రూరల్: స్వర్గీయ పంతంగి శ్రీకాంత్ చారి ట్రస్ట్ అధ్వర్యంలో ఆదివారం హెచ్‌ఎంఆర్‌డీఎస్ మూగ, చెవిటి విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వహకులు పంతంగి సమ్మయ్య, సుశీల మాట్లాడుతూ .. ఇలాంటి కార్యక్రమాలు శ్రీకాంత్ ప్రతి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తామన్నారు.

కుంటను తలపిస్తున్న రహదారి

గణపురం: మండల కేంద్రంలో పరకాల –మలుగు ప్రధాన రహదారి చినుకు పడితే చిన్న పాటి కుంటలా మారుతోంది. వర్షం పడితే రోడ్డు పై నీరు నిలిచి వాహన దారులకు రోడ్డు కనిపించకుండా తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి రహదారిపై నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం



కారల్‌మార్క్స్‌కాలనీలో అన్నదాన కార్యక్రమం



భూపాలపల్లి రూరల్: సుభాష్‌కాలనీ జెండా లైన్‌లో..

కోల్‌బెల్ట్: గణపతి నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని భూపాలపల్లి పట్టణంలోని వినాయక మండళ్ల ఆధ్వర్యంలో ఆదివారం అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. పట్టణంలోని పలు కార్మిక వాడలు, క్వార్టర్స్‌లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఆయా కమిటీలు ఆదివారం సెలవు దినం కావటంతో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. క్రిష్ణాకాలనీ, మిలీనియం క్వార్టర్స్, కారల్‌మార్క్స్ కాలనీ, సుభాష్‌నగర్‌లలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలోని బాలగణపతి వినాయక మండలి ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించగా ఈగ రవికిరణ్, పోలు మొగిలి, ఓదెలు, గరిగ రమేష్, క్యాతం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కాలనీలో..

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సి) గ్రామంలోని అంబేద్కర్ కాలనీలోని వినాయక మండపం వద్ద ఆదివారం అన్నదాన కార్యక్రమం చేశారు. కాలనీకి చెందిన గురుకుంట్ల రాజు అనే యువకుడు వినాయకుడి పై గల భక్తితో 400 మందికి అన్నదానం చేశాడు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కనకం తిరుపతి, సురేష్, పుల్ల సుమన్, వాసాల శ్రీకాంత్ , పుల్ల రమేష్, పుల్ల ప్రతాప్, శైలేందర్, గురుకుంట్ల రాజు, మధు, గణేష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వాడ వాడలా అన్నదానాలు

భూపాలపల్లి రూరల్: సుబాష్ కాలనీ ఫ్రెండ్స్ యూత్ కమిటీ అధ్వర్యంలో కునుసోత్ బాలు అన్నదానం క్యార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా జెండాలైన్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా క్రిష్ణాకాలని, జవహర్‌కాలని, శాంతినగర్, గాంధీనగర్, రాంనగర్, మిలీనియం క్వార్టర్స్‌లలో అన్నదానాలు నిర్వహించారు.

రోడ్డుపై నాట్లు వేసి గ్రామస్తుల నిరసన

రహదారిని బాగుచేయాలని డిమాండ్

మొగుళ్లపల్లి: మండలంలోని పిడిసిల్ల గ్రామంలోని బీసీ కాలనీలోని మహిళలు ఆదివారం కాలనీ రోడ్లపై వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. కాలనీ వాసులు మాట్లాడుతూ బీసీ కాలనీ రోడ్లు చినుకుపడితే మోకాలు లోతు బురద ఏర్పడుతున్నా నాయకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ కాలనీ వాసులు, పనులకు వెళ్ళే రైతులు ఇబ్బంది పడుతున్నారని వాపోయారు. దీనికి నిరసనగా ఆదివారం కాలనీలోని మహిళలు రోడ్డుపై వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. సంవత్సరం నుంచి కాలనీలో విద్యుత్ బల్బులు, రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నామని కాలనీ వాసులు వాపోయారు. గత రెండు సంవత్సరాల క్రితం రూ. 35 లక్షల రూపాయల నిధులు మంజూరైనప్పటికీ పనులు చేపట్టకపోవడంతో ఆ నిధులను దుర్వినియోగం చేశారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రోడ్డుపై మొరం పోసి బాగుచేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.



రోడ్డుపై నాట్లు వేస్తున్న కాలనీవాసులు

గ్రామాల్లో పోలీసుల మోహరింపు

చిట్యాల: గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు. సీఐ గంద్రతి మోహన్ పర్యవేక్షణలో ఎస్సై స్వామి సివిల్, సీఆర్‌పీఎఫ్ పోలీసు బలగాలతో చిట్యాల, టేకుమట్ల మండలాల్లో గత మూడు రోజుల నుంచి బందోబస్తు నిర్వహిస్తున్నారు. వినయక మండపాల వద్దకు రాత్రి 11 గంటల వరకు గస్తీ నిర్వహిస్తున్నారు. పోలీసుల మోహరింపుతో గ్రామాలలో భజనలు రాత్రి 8 గంటలకే ముగిస్తున్నారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం

కోల్‌బెల్ట్: భూపాలపల్లి పట్టణంలోని కారల్‌మార్క్స్ కాలనీలో ఆదివారం సీసీ రోడ్డు పనులను నగర పంచాయతీ వార్డు కౌన్సిలర్లు ప్రారంభించారు. కారల్‌మార్క్స్ కాలనీలో రూ. 3లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను కౌన్సిలర్లు గోనె భాస్కర్, పిల్లలమర్రి నారాయణ, రేగుల రాఖేష్, మేకల రజిత ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక టీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

‘తెలంగాణలో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయంగా బీజేపీ ఎదగాలి’

రేగొండ: తెలంగాణలో టీఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయ పార్టీగా బీజేపీ ఎదగాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వెన్నంపెల్లి పాపయ్య పిలుపునిచ్చారు. అదివారం మండలంలోని భాగిర్థిపేట గ్రామంలో సుంకరి మనోహర్ ఆధ్వర్యంలో జరిగిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు సర్పంచ్ ఆజ్మీరా సంధ్య, జిల్లా ఉపాధ్యక్షుడు లింగంపల్లి ప్రసాదరావు, జిల్లా కోశాధికారి దాసరి తిరుపతిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాములు రమేష్, బూత్ కమిటీ అధ్యక్షుడు బోయిని రవీందర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు పెండల రాజు, తూర్పటి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా శ్రీమాన్



శ్రీమాన్

కోల్‌బెల్ట్: సమతా సైనిక్ దళ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా గజవెల్లి శ్రీమాన్‌ను నియమించటం జరిగిందని రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముద్దమల్ల భార్గవ్ ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఆదివారం పట్టణంలో సమతా సైనిక్‌దళ్ జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా కన్వీనర్ కూనమల్ల రాజయ్య అధ్యక్షతన జరుగగా సమావేశంలో అజ్మీర జంపన్న, నాయకులు శ్యాం కోల, దుర్గం బిక్షపతి హాజరయ్యారు.

ఇంటర్వ్యూ

పాలకుర్తి ధర్మేందర్ గౌడ్, ఏపీఎం
అంశం: స్వర్ణభారతి మండల మహిళా సమాఖ్య అభివృద్ధి గురించి



ప్రశ్న: మండలంలో ఎన్ని సంఘాలు వున్నాయి?
జవాబు: మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో 791 సంఘాలు కొన సాగుతున్నాయి, అందులో 8983 మంది సభ్యులు వున్నారు.
ప్రశ్న: ప్రగతి వివరాలు ఏమిటి?
జవాబు: మండల సమాఖ్య నుంచి కమ్యూనిటీ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ నుంచి 80.50 లక్షల రుణాలు ఇవ్వడం జరిగింది. ఎస్‌జీఎస్‌వై(ఎస్సీ) మహిళలకు 17.50 లక్షలు ఇవ్వడం జరిగింది. వీటిని తిరిగి 98 శాతం రికవరీ చేసి జిల్లాలోనే మెదటి స్థానంలో వున్నాం.
ప్రశ్న: ‘స్త్రీ నిధి’ ద్వారా ఎన్ని ఋణాలు ఇచ్చారు?
జవాబు: స్త్రీ నిధి ద్వారా మొత్తం 3834 మంది సభ్యులు లబ్ధి పొందారు. అందులో 7.50 కోట్ల ఋణాలు ఇవ్వడం జరిగింది, మైక్రో లోన్ల ద్వారా జీవనోపాధి కోసం 82.50 లక్షల ఋణాలను అందించాం.
ప్రశ్న: బ్యాంకు లింకేజీ ద్వారా సంఘాలు ఎన్ని ఋణాలు తీసుకున్నాయి?
జవాబు: 2016–17 ఆర్థిక సంవత్సరానికి గానూ 482 సంఘాలకు 7.50 కోట్ల ఋణాలు ఇప్పించి జిల్లాలోనే అగ్రగామిగా నిలిచాం. ఈ సంవత్సరం బ్యాంకు లింకేజీల ద్వారా సభ్యుల జీవనోపాధికి రుణాలు ఇప్పించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది.

సాక్షి
సోమవారం | ఆగస్టు | 28 | 2017

Portal Updates:
www.sakshieducation.com
→ IBPS PO & RRBs Officers Material and Online Practice Tests
→ IB ACIO Success tips, Material, Solved Papers & Online Tests
→ UPSC: CDS Exam (II) 2016 Final Result Released

విద్య
శ్రద్ధావాన్ లభతే జ్ఞానం

Sakshi Vidya Online Edition www.sakshieducation.com/Vidya.aspx
Send your Feedback to..sakshieducation@gmail.com

భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి?



ముల్కల రమేష్
సబ్జెక్టు నిపుణులు



జనరల్ స్టడీస్
ఇండియన్ జాగ్రఫీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. న్యూమూర్ దీవులు ఏ ప్రాంతంలో ఉన్నాయి?
   1) మన్నార్ సింధుశాఖ
   2) చిలకా సరస్సు
   3) గంగా–బ్రహ్మపుత్ర డెల్టా
   4) గోదావరి డెల్టా
2. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
   1) ఫిరం దీవులు – కథియవార్ తీరం
   2) నౌరా దీవులు – కచ్ తీరం
   3) ఆలియా బెట్ దీవులు – నర్మద, తపతి ముఖద్వారం
   4) ఎలిఫెంటా – కొచ్చిన్ తీరం
3. 'బాలాసోర్' దీవి ఏ ప్రాంతంలో ఉంది?
   1) చిలక సరస్సు 2) కొల్లేరు సరస్సు
   3) పులికాట్ సరస్సు
   4) మన్నార్ సింధుశాఖ
4. దీవులు, అవి ఉన్న ప్రాంతాలకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
   i) వైఫిన్ a) మన్నార్ సింధుశాఖ
   ii) సాగర్ b) కథియవార్ తీరం
   iii) పాంబన్ c) కొచ్చిన్ తీరం
   iv) బైపోలా d) గంగాడెల్టా
   1) i-b, ii-c, iii-d, iv-a
   2) i-c, ii-d, iii-a, iv-b
   3) i-b, ii-d, iii-a, iv-c
   4) i-c, ii-a, iii-d, iv-b
5. 'అబ్దుల్ కలాం దీవి' ఏ రాష్ట్రంలో ఉంది?
   1) తమిళనాడు 2) కేరళ
   3) గుజరాత్ 4) ఒడిశా
6. 'కరంజ' దీవి ఏ రాష్ట్రంలో ఉంది?
   1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
   3) మహారాష్ట్ర 4) కర్ణాటక
7. కింది వాటిలో సరికానిది ఏది?
   1) వైడా, దయ్యు దీవులు కచ్ తీరంలో ఉన్నాయి
   2) సాల్‌సెట్టి దీవులు కథియవార్ తీరంలో ఉన్నాయి
   3) సాగర్ దీవులు పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి
   4) క్రొకడైల్ దీవులు మన్నార్ సింధుశాఖలో ఉన్నాయి
8. 8° చానల్ ఏ దీవి ద్వారా వెళుతోంది?
   1) మినికాయ్ దీవి 2) సుహేలి దీవి
   3) న్యూమూర్ దీవి 4) పాంబన్ దీవి
9. కింది వాటిలో సరికానిది ఏది?
   1) 'డంకన్ పాసేజ్' అనేది దక్షిణ అండమాన్, లిటిల్ అండమాన్ దీవుల మధ్య ఉంది
   2) సుహేలి దీవికి, మినికాయ్ దీవులకు మధ్య 9° చానల్ ఉంది
   3) కోకో దీవికి, అండమాన్ దీవులకు మధ్య 'కోకో చానల్' ఉంది
   4) అమీన్ దీవులు గుజరాత్ రాష్ట్రంలో ఉన్నాయి
10. 'మాజులీ' దీవి ఏ నది మూలంగా ఏర్పడింది?
    1) గంగా 2) కృష్ణా
    3) సింధూ 4) బ్రహ్మపుత్ర
11. 'గల్ఫ్ ఆఫ్ మన్నార్' ఎక్కడ ఉంది?
    1) గుజరాత్‌కు పశ్చిమం వైపు
    2) తమిళనాడుకు తూర్పు వైపు
    3) పశ్చిమబెంగాల్‌కు ఉత్తరం వైపు
    4) ముంబైకి దక్షిణం వైపు
12. మినికాయ్, మాల్దీవులను వేరు చేసే జల మార్గం ఏది?
    1) 9° జలమార్గం 2) 8° జలమార్గం
    3) కోకోస్ జలమార్గం
    4) సెయింట్ జార్జెస్ జలమార్గం
13. మినికాయ్ దీవి ఏ ప్రాంతంలో ఉంది?
    1) అండమాన్ 2) నికోబార్
    3) లక్షదీవులు 4) మన్నార్ సింధుశాఖ
14. కింది వాటిలో భారత్, శ్రీలంక మధ్య ఉన్న ద్వీపాలు ఏవి?
    1) ఎలిఫెంటా 2) నికోబార్
    3) రామేశ్వరం 4) సాల్సెట్టి
15. కింది వాటిలో సరైంది ఏది?
    1) లక్షదీవులు 'ప్రవాళ భిత్తిక'లతో ఏర్పడ్డాయి
    2) లక్షదీవుల మొత్తం విస్తీర్ణం 32 చ.కి.మీ.
    3) లక్షదీవుల్లో అతి పెద్ద దీవి 'కవ్రత్' దీవి
    4) లక్షదీవుల్లో జనాభా లేని దీవి – పిట్టీ
16. పాంబన్ దీవి ఏ రెండు దేశాల మధ్య ఉంది?
    1) భారత్, పాకిస్తాన్
    2) భారత్, శ్రీలంక 3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, మయన్మార్
17. 'కపిలధార' జలపాతం ఏ నదిపై ఉంది?
    1) నర్మద 2) తపతి
    3) కృష్ణా 4) ఇంద్రావతి
18. దేశంలోని జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిలో సరికానిది?
    1) పైకారా జలపాతం – కావేరి నది
    2) కుంతాల జలపాతం – కడెం నది
    3) దుదుమా జలపాతం – వంశధార నది
    4) చిత్రకూట్ జలపాతం – ఇంద్రావతి నది
19. ధువన్‌ధార జలపాతం ఏ నదిపై ఉంది?
    1) మహానది 2) కావేరి
    3) కృష్ణా 4) నర్మద
20. జలపాతాలు, అవి ఉన్న నదులకు సంబంధించి కింది వాటిని జతపరచండి.
    జలపాతం నదులు
    i) జోగ్ a) సువర్ణరేఖ
    ii) యెన్నా b) కావేరి
    iii) శివసముద్రం c) కృష్ణా
    iv) హుండ్రు d) శరావతి
    1) i-d, ii-a, iii-b, iv-c
    2) i-d, ii-c, iii-b, iv-a
    3) i-d, ii-b, iii-a, iv-c
    4) i-b, ii-a, iii-d, iv-c
21. హుండ్రు జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మధ్యప్రదేశ్ 2) బిహార్
    3) జార్ఖండ్ 4) కర్ణాటక
22. జలపాతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి సరికానిది ఏది?
    1) ధువన్‌ధార – మధ్యప్రదేశ్
    2) శివసముద్రం – పశ్చిమ బెంగాల్
    3) జొరసొప్పా – కర్ణాటక
    4) చిత్రకూట్ – చత్తీస్‌గఢ్
23. 'తలకోన' జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తెలంగాణ 2) ఆంధ్రప్రదేశ్
    3) కర్ణాటక 4) మహారాష్ట్ర
24. కపిలధార జలపాతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్
    2) హిమాచల్‌ప్రదేశ్ 3) మధ్యప్రదేశ్
    4) కర్ణాటక
25. 'గహిర్మాత' బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) మహారాష్ట్ర 4) కేరళ
26. కింది వాటిలో సరికానిది ఏది?
    1) మెరీనా బీచ్ – తమిళనాడు
    2) మైపాడు బీచ్ – ఆంధ్రప్రదేశ్
    3) కోవలం బీచ్ – మహారాష్ట్ర
    4) గంగాసాగర్ బీచ్ – పశ్చిమ బెంగాల్
27. దేశంలోని బీచ్‌లు, అవి ఉన్న రాష్ట్రాలను జతపరచండి.
    i) అర్జున a) కేరళ
    ii) చెరాయ్ b) గోవా
    iii) శంకరపూర్ c) గుజరాత్
    iv) గోపీనాథ్ d) పశ్చిమ బెంగాల్
    1) i-c, ii-d, iii-b, iv-a
    2) i-d, ii-a, iii-b, iv-c
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-a, iii-d, iv-c
28. దిగా బీచ్ ఏ రాష్ట్రంలో ఉంది?
    1) తమిళనాడు 2) గోవా
    3) పశ్చిమ బెంగాల్ 4) కర్ణాటక
29. 'జుహు' బీచ్ ఏ రాష్ట్రానికి చెందింది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
30. 'బారెన్' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) అండమాన్ దీవులు
    2) నికోబార్ దీవులు
    3) లక్షదీవులు 4) మాల్దీవులు
31. 'రాస్' దీవి ఎక్కడ ఉంది?
    1) గంగా డెల్టా 2) లక్షదీవులు
    3) అండమాన్ దీవులు
    4) ముంబైకి దక్షిణంగా
32. 'వీలర్ ఐలాండ్' ఏ రాష్ట్రానికి చెందింది?
    1) తమిళనాడు 2) కేరళ
    3) ఒడిశా 4) పశ్చిమ బెంగాల్
33. కింది వాటిలో ఏ దీవులను మొదటిసారిగా సూర్యకిరణాలు తాకుతాయి?
    1) సుహేళి దీవులు 2) మినికాయ్ దీవి
    3) కమోటా దీవి 4) కవ్రత్ దీవులు
34. మహారాష్ట్రలోని తీర ప్రాంతాన్ని ఏమని పిలుస్తారు?
    1) కొంకణ్‌తీరం 2) కెనరాతీరం
    3) మలబార్ తీరం
    4) కోరమాండల్ తీరం
35. కింది వాటిలో సరికాని జత ఏది?
    1) కెనరాతీరం – కర్ణాటక
    2) మలబార్ తీరం – కేరళ
    3) ఉత్కల్‌తీరం – పశ్చిమ బెంగాల్
    4) సర్కార్‌తీరం – ఆంధ్రప్రదేశ్
36. 'వంగ తీరం' అని ఏ రాష్ట్ర తీర ప్రాంతాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) గోవా 4) తమిళనాడు
37. తూర్పు తీరంలో ఆంధ్రప్రదేశ్ తర్వాత అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) పశ్చిమ బెంగాల్ 2) ఒడిశా
    3) తమిళనాడు 4) పుదుచ్చేరి
38. కింది వాటిలో సరైన జత ఏది?
    1) కళింగ తీరం – ఒడిశా
    2) కోరమాండల్ తీరం – తమిళనాడు
    3) రాణా ఆఫ్ కచ్ తీరం – గుజరాత్
    4) పైవన్నీ సరైనవే
39. 'ఉత్కళ్' తీర మైదానం అని ఏ రాష్ట్ర తీరాన్ని పిలుస్తారు?
    1) ఒడిశా 2) పశ్చిమ బెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తమిళనాడు
40. దేశంలో ఎన్ని రాష్ట్రాలు తీర ప్రాంతాన్ని కలిగి ఉన్నాయి?
    1) 8 2) 9 3) 10 4) 11
41. దేశంలో అత్యధిక తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) ఆంధ్రప్రదేశ్ 2) తమిళనాడు
    3) మహారాష్ట్ర 4) గుజరాత్
42. దేశంలో అతి తక్కువ తీర ప్రాంతం ఉన్న రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) కేరళ
    3) గోవా 4) పశ్చిమ బెంగాల్
43. మనదేశంలో 'లాగూన్'లు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) గుజరాత్ 2) మహారాష్ట్ర
    3) పశ్చిమ బెంగాల్ 4) కేరళ
44. 'ఆలివ్ రిడ్లే' తాబేళ్లకు ప్రసిద్ధి చెందిన చిలక సరస్సు ఏ రాష్ట్రంలో ఉంది?
    1) ఒడిశా 2) తమిళనాడు
    3) కేరళ 4) గోవా
45. 'సరస్సుల నగరం' అని దేన్ని పిలుస్తారు?
    1) శ్రీనగర్ 2) ఉదయ్‌పూర్
    3) జైపూర్ 4) అజ్మీర్
46. భారతదేశంలో అతిపెద్ద మంచినీటి సరస్సు ఏది?
    1) సాంబర్ 2) దాల్
    3) లూనార్ 4) ఊలార్
47. భారత్‌లో అతి పొడవైన ఉప్పునీటి సరస్సు ఏది?
    1) సాంబార్ 2) చిలకా
    3) పులికాట్ 4) పుష్కర్
48. లక్షదీవుల్లో దక్షిణంగా ఉన్న దీవి?
    1) రాస్ 2) సుహేళి
    3) పిట్టీ 4) మినికాయ్
49. న్యూమూర్ దీవులు ఏ రెండు దేశాల మధ్య వివాదస్పదమైనవి?
    1) భారత్, మయన్మార్
    2) భారత్, మాల్దీవులు
    3) భారత్, బంగ్లాదేశ్
    4) భారత్, శ్రీలంక
50. భారతదేశ ప్రాదేశిక జలాల పరిధి ఎంత?
    1) 12 నాటికల్ మైళ్లు
    2) 120 నాటికల్ మైళ్లు
    3) 200 నాటికల్ మైళ్లు 4) 12 కి.మీ.
51. భారతదేశ దక్షిణాగ్ర ప్రాంతమైన 'పిగ్మోలియన్ పాయింట్' లేదా 'ఇందిరా పాయింట్' ఎక్కడ ఉంది?
    1) ఉత్తర అండమాన్ దీవులు
    2) లిటిల్ అండమాన్ దీవులు
    3) గ్రేట్ నికోబార్ దీవులు
    4) లక్షదీవులు
52. అండమాన్ నికోబార్ దీవుల రాజధాని 'పోర్టు బ్లెయిర్' ఏ ప్రాంతంలో ఉంది?
    1) ఉత్తర అండమాన్
    2) మధ్య అండమాన్
    3) దక్షిణ అండమాన్
    4) కార్ నికోబార్
53. భూమధ్య రేఖకు దగ్గరగా ఉన్న భారతదేశ దీవి ఏది?
    1) గ్రేట్ నికోబార్ 2) కార్ నికోబార్
    3) దక్షిణ అండమాన్
    4) మధ్య అండమాన్
54. 'నార్కొండం' అగ్ని పర్వతం ఎక్కడ ఉంది?
    1) మినికాయ్ దీవులు 2) లక్షదీవులు
    3) ఉత్తర అండమాన్ 4) గ్రేట్ నికోబార్

సమాధానాలు

1) 3	2) 4	3) 1	4) 2	5) 4
6) 3	7) 2	8) 1	9) 4	10) 4
11) 2	12) 2	13) 3	14) 3	15) 3
16) 2	17) 1	18) 3	19) 4	20) 2
21) 3	22) 2	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 3	29) 1	30) 1
31) 3	32) 3	33) 4	34) 1	35) 3
36) 2	37) 3	38) 4	39) 1	40) 2
41) 4	42) 3	43) 4	44) 1	45) 2
46) 4	47) 2	48) 4	49) 3	50) 1
51) 3	52) 3	53) 1	54) 3	

What price should the dealer..



N. Vinaykumar Reddy
Director, IACE,
Hyderabad.

IBPS RRB Special
Quantitative Aptitude

Model Questions

Directions (Q.No.1-5): Data related to the number of visitors in two museums (A&B) during 4 day's.

Days	Museum A		Museum B	
	Number of visitors (male+female)	% of male visitors out of the number of visitors	Number of visitors (male+ female)	% of male visitors out of the number of visitors
Monday	190	30%	480	40%
Tuesday	280	40%	188	50%
Wednesday	350	60%	200	60%
Thursday	400	35%	120	75%

1. In Museum A, on Wednesday 30% of male visitors and 70% of female visitors were from school X. What was the number of visitors (male + female) in Museum A from school X on Wednesday?
a) 161 b) 183 c) 181
d) 153 e) 157

2. The number of visitors (male + female) in Museum A and B increased by 50% and 15% respectively from Thursday to Saturday. If the total number of female visitors in Museum A and B together was equal on Thursday and Saturday, what was the total number of male visitors in Museum A and B together on Saturday?
a) 458 b) 438 c) 442
d) 448 e) 452

3. In Museum B, the ratio of female visitors on Tuesday to Friday was 2:3. If female visitors constituted 50% of the number of visitors (male+female) on Friday, what was the number of visitors (male + female) to Museum B on Friday?
a) 288 b) 296 c) 294
d) 282 e) 276

4. In Museum A, what is the difference between the total number of male visitors on Monday and Tuesday together and that on Wednesday and Thursday together?
a) 183
b) 177
c) 185
d) 187
e) 181

5. What is the average number of male visitors in Museum B on Monday, Wednesday and Thursday?
a) 134 b) 188 c) 185
d) 175 e) 184

Directions (Q.No. 6-10): In each of the following questions two equations I and II are given. You have to solve both the equations and Give answer.
a) If $x > y$ b) If $x \le y$
c) If $x < y$ d) If $x \ge y$
e) x = y or relationship between x and y cannot be established

6. I. $14x^2 + 29x - 18 = 0$
II. $8y^2 - 25y - 28 = 0$

7. I. $6x^2 + 23x - 35 = 0$
II. $7y^2 - 9y - 46 = 0$


8. I. $x^2 = 6889$
$y = \sqrt{7142 - 253}$

9. I. $6x - 11y = 132$
II. $8x + 9y = 34$


10. I. $6x^2 - 21x + 18 = 0$
II. $7y^2 - 46y - 21 = 0$

Directions (Q.No. 11 - 15): Study the following pie-charts carefully to answer the questions.

The following pie-charts show the regional distribution of aid from DAC member.



Year 2011



Year 2016

11. If the total aid received by all the countries in 2011 and 2016 was Rs. 740 billion and Rs. 1150 billion respectively, then which group of region show the maximum difference between 2016 and 2011?
a) South and Central Asia
b) Unspecified c) Europe
d) South of Sahara
e) Latin America and Caribbean

12. The aids received by South and Central Asia in 2011 and by South of Sahara in 2016 are Rs. 192.4 billion and Rs. 552 billion respectively. What is the difference between the total aid received by them in 2016 and that in 2011? (in Rs. billion)
a) 780 b) 820
c) 815 d) 860
e) 845

13. If Europe gets Rs. 74 billion aid in 2011, then the amount of aid received by South and Central Asia and East Asia and Pacific together is how much percentage less than that by South of Sahara and Middle East and North Africa together in the same year?
a) 31.12% b) 39.82%
c) 24.28% d) 34.28%
e) 36.78%

14. If the ratio of aids received by Unspecified region in 2011 to that in 2016 is 22 : 23 and the Unspecified regions get Rs. 264.5 billion in 2016 then what is the ratio of the aids received by Latin America and Caribbean in 2011 to that in 2016?
a) 1687 : 4025 b) 1683 : 4031
c) 4031 : 1683 d) 4025 : 1686
e) None of these

15. If Middle East and North Africa get Rs. 148 billion in 2011, then the aids received by Unspecified regions is what percent more than that received by South of Sahara?
a) 33.33% b) 23.33%
c) 16.66% d) 24.68%
e) None of these

Directions (Q.No.16-20): What value should come in place of question mark (?) in the following questions?

16. $8.6 \times 4.5 \times 30.2 = ?$
a) 1168.74 b) 1248.24
c) 1186.74 d) 1824.14
e) None of these

17. $\frac{17}{9}$ of 1638 of $\frac{19}{7}$ of $\frac{27}{13} = ?$
a) 12442 b) 18462
c) 19628 d) 17442
e) None of these

18. $25897 - 2434 + 3246 - 2642 = 7456 + ?$
a) 26421 b) 15211
c) 16611 d) 14211
e) None of these

19. $23^{2.3} \times 23^{2.6} \times 23^{475.2} = 23^{345 + ?}$
a) 126.1 b) 135.1
c) 145.1 d) 129.1
e) None of these

20. $7\frac{2}{3} + 8\frac{7}{9} + 2\frac{8}{9} + 4\frac{7}{12} = ?$
a) $39\frac{5}{12}$ b) $26\frac{7}{12}$ c) $23\frac{11}{12}$
d) $40\frac{7}{12}$ e) None of these

Key & Solutions

1. Number of (male + female) visitors in Museum A from School X on Wednesday
$= 350 \times \frac{60}{100} \times \frac{30}{100} + 350 \times \frac{40}{100} \times \frac{70}{100}$
= 63 + 98 = 161 ***Ans: a***

2. Total number of visitors in Museum A on Saturday
$= 400 \times \frac{150}{100} = 600$
Total number of visitors in Museum B on Saturday
$= 120 \times \frac{115}{100} = 138$
Now, total number of female visitors in Museum A and B together on Thursday
$= \left(400 \times \frac{65}{100} + 120 \times \frac{25}{100}\right) = 290$
∴Total number of male visitors in Museum A and B together on Saturday = (600 + 138) – 290
= 738 – 290 = 448 ***Ans: d***

3. Number of female visitors on Friday in Museum B = 50% of
$188 \times \frac{3}{2} = \frac{1}{2} \times 188 \times \frac{3}{2} = 47 \times 3 = 141$
Number of (male + female) visitors in Museum B on Friday
∴50% ⇒ 141
∴100% ⇒141×2=282 ***Ans: d***

4. Required difference = (60% of 350 + 35% of 400) – (30% of 190 + 40% of 280) = (210 + 140) – (57 + 112) = 181 ***Ans: e***

5. Required average
$= \frac{40\% \text{ of } 480 + 60\% \text{ of } 200 + 75\% \text{ of } 120}{3}$
$= \frac{192 + 120 + 90}{3} = \frac{402}{3} = 134$
Ans: a

6. $14x^2 - 7x + 36x - 18 = 0$
$(2x-1)(7x + 18) = 0$
$x = \frac{1}{2}, \frac{-18}{7}$
$8y^2 + 32y - 7y - 28 = 0$
$(y + 4)(8y - 7) = 0$
$y = -4, \frac{7}{8}$
Hence relation cannot be established ***Ans: e***

7. $6x^2 + 30x - 7x - 35 = 0$
$(x + 5)(6x - 7) = 0$
$x = -5, \frac{7}{6}$
$7y^2 + 14y - 23y - 46 = 0$
$(y + 2)(7y - 23) = 0$
$y = -2, \frac{23}{7}$
Hence, relation cannot be established ***Ans: e***

8. I. $x^2 = 6889$
∴ $x = \sqrt{6889} = \pm 83$
II. $y = \sqrt{7142 - 253} = \sqrt{6889} = 83$
Hence $x \le y$ ***Ans: b***

9. I. $6x - 11y = 132$ —— (i)
II. $8x + 9y = 34$ —— (ii)
Equation (i) × 4 – (ii) × 3 gives
$24x - 44y = 528$
$24x + 27y = 102$
$-71y = 426$ ∴ $y = -6$
Putting the value of y in equation (i), we get $x = 11$
Hence, $x > y$. ***Ans: a***

10. I. $2x^2 - 4x - 3x + 6 = 0$
$(x - 2)(2x - 3) = 0$
$x = 2, \frac{3}{2}$
$7y^2 - 49y + 3y - 21 = 0$
$(y - 7)(7y + 3) = 0$
$y = 7, \frac{-3}{7}$
Hence, relation can't be established ***Ans: e***

11.

Country	2016	2011	Difference
Latin America & caribbean	11.50× 14 = 161	7.4× 8 = 59.2	101.8
Middle East & North Africa	11.50 × 8 = 92	7.4×10 =74	18
Europe	11.50 × 10 = 115	7.4 × 4 =29.6	85.4
Unspecified	11.50 × 23 =264.5	7.4 × 30 =222	42.5
South of Sahara	11.50 × 24 = 276	7.4 × 25 =185	91
South and Central Asia	11.50 × 15 = 172.5	7.4 × 13 96.2	76.3

Hence the maximum difference is Rs. 101.8 billion ***Ans: e***

12. Required difference
$= \frac{552}{24} \times 100 - \frac{192.4}{13} \times 100 =$ Rs. 820
Ans: b

13. Required % =
$= \frac{(25+10) - (13+10)}{(25+10)} \times 100$
$= \frac{35 - 23}{35} \times 100 = 34.28\%$
Ans: d

14. The aids received by Unspecified region in 2011 = Rs. 253 billion
Required Ratio
$= \frac{\frac{253}{30} \times 8}{\frac{264.5}{23} \times 14} \Rightarrow \frac{67.47}{161}$
$\Rightarrow \frac{1686.75}{4025} \Rightarrow \frac{1687}{4025}$ ***Ans: a***

15. Req.% $= \frac{30 - 25}{25} \times 100 = 20\%$ ***Ans: e***

16. 8.6 × 4.5 × 30.2 = 1168.74
Ans: a

17. $\frac{17}{9} \times 1638 \times \frac{19}{7} \times \frac{27}{13} = 17442$ ***Ans: d***

18. 25897 – 2434 + 3246 – 2642 = 7456 + ? Or, ? = 24067 – 7456 = 16611 ***Ans: c***

19. 345 + ? = 2.3 + 2.6 + 475.2
? = 135.1 ***Ans: b***

20. $? = (7+8+2+4)\left(\frac{2}{3} + \frac{7}{9} + \frac{8}{9} + \frac{7}{12}\right)$
$= 21 + \left(\frac{24 + 28 + 32 + 21}{36}\right) = 23\frac{11}{12}$
Ans: c

కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



కనుక్కోండి

కింద ఉన్న బొమ్మల్లో రెండు బొమ్మలు ఒకేలా ఉన్నాయి. అవేమిటో కనుక్కోండి.



మీకు తెలుసా?



జింకలు పుట్టిన అరగంటకే నడుస్తాయి



డైనోసార్లు భూమ్మీద 150 మిలియన్ సంవత్సరాలు బతికాయి

నాన్నా చెప్పవా?

ఎక్స్‌రే టెలిస్కోపులు దేనికోసం ఉపయోగిస్తారు


కాంతితాలూకు విభిన్న రూపాలలో కేవలం మన కంటికి కనిపించే కాంతి మాత్రమేగాక రేడియో తరంగాలు, సూక్ష్మతరంగాలు, పరారుణ కాంతి, అతినీలలోహిత కాంతి, ఎక్స్–కిరణాల కాంతి, గామా కిరణాల కాంతి ఉన్నాయి. విశ్వంలోని వివిధ ఖగోళ పదార్థాల ధర్మాలను, వాటి ఉష్ణోగ్రతలనుబట్టి వేర్వేరు రకాలకు చెందిన కాంతి వాటి నుంచి ఉద్గారమవుతుంది. ఉదాహరణకు సున్నా డిగ్రీ సెల్సియస్ కన్నా కొన్ని వందల డిగ్రీలు తక్కువ ఉష్ణోగ్రతతో ఉండే వస్తువుల నుంచి చాలా తక్కువ శక్తితో కూడిన రేడియో, ఇంకా



మైక్రోవేవ్ కాంతి కణాలు విడుదలవుతుంటాయి. సున్నా డిగ్రీ కన్నా ఎగువన కొన్ని వందల డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే వస్తువులనుంచి ఎక్కువగా పరారుణ కాంతి విడుదలవుతుంటుంది. లక్షలాది డిగ్రీల ఉష్ణోగ్రతతో ఉండే ఖగోళ రాశుల నుంచి వెలువడే శక్తి ప్రధానంగా ఎక్స్–రే కిరణాల వంటి వాటి రూపంలో ఉంటుంది. ఉదాహరణకు నక్షత్ర మండలాల్లో చోటుచేసుకునే భారీ విస్ఫోటనాలు, తీవ్రంగా ఉండే అయస్కాంత క్షేత్రాలు, అతి శక్తివంతమైన గురుత్వాకర్షణ క్షేత్రాలు, న్యూట్రాన్ తారలు, కృష్ణబిలాలు (బ్లాక్ హోల్స్) ఎక్స్–రే కిరణాల వంటి శక్తినే ఎక్కువగా విడుదల చేస్తుంటాయి. అయితే ఈ తరహా కాంతిని మనం మామూలు టెలిస్కోపులతో గ్రహించి, విశ్లేషించడానికి వీలు కాదు. మనకంటికి కనపించే కాంతి దర్పణాలపై పడినప్పుడు పరావర్తనం చెందితే, ఎక్స్–రే కిరణాలు మాత్రం అందులోంచి చొచ్చుకుని ముందుకు సాగిపోతాయి. అందుకని విశ్వంలోని సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ఎక్స్ కిరణాలను సేకరించి, ఆయా ఖగోళ పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని తెలుసుకొనేందుకు మామూలు టెలిస్కోపులకు బదులుగా ప్రత్యేకంగా రూపొందించే ఎక్స్–రే టెలిస్కోపులను ఉపయోగిస్తారు.

దారి కనుక్కోండి


మధ్యలో ఉన్న తాళంచెవితో ఒక డోర్ ఓపెన్ చేసుకుని బయటికి వచ్చే మార్గం కనుక్కోండి. తాళంచెవితో ఒక డోర్ మాత్రమే ఓపెన్ అవుతుంది.



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి


mango
onion
ladder
bamboo
peanut
lolipop
compost
apricot




e	u	t	u	n	a	e	p	l
e	e	f	e	z	i	t	r	o
t	j	p	s	j	u	o	e	l
s	r	o	t	s	g	c	d	i
o	k	n	s	j	w	i	d	p
p	a	i	z	o	e	r	a	o
m	w	o	b	f	s	p	l	p
o	e	n	o	g	n	a	m	v
c	c	b	a	m	b	o	o	o

నీడను గుర్తించండి

కింద ఇచ్చిన 5 నీడల్లో పైన ఉన్న డైనోసార్ అసలైన నీడ ఏదో గుర్తించండి



కింద ఇచ్చిన చేప బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



రంగులు వేయండి



సెప్టెంబర్ 1 నుంచి 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణ

హన్మకొండ చౌరస్తా: ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ల మంది మాట్లాడే భాష ఇంగ్లిష్. అంతర్జాతీయంగా 53 దేశాల్లో అధికారిక భాష ఇంగ్లిష్. నేటి టెక్నాలజీ యుగంలో.. మన దైనందిన జీవితానికి అత్యవసరమైన ఇంటర్నెట్ భాష కూడా ఇంగ్లిష్! అంతేకాదు సైన్స్, మ్యాథ్స్, కంప్యూటర్స్, ఏవియేషన్, టూరిజం, మెడిసిన్.. ఇలా ఏ సబ్జెక్టు నేర్చుకోవాలన్నా...ఏ రంగంలో అవకాశాలు అందుకోవాలన్నా... కెరీర్‌లో ఉన్నత స్థాయికి ఎదగాలన్నా... ఇంగ్లిష్‌లో గలగలా మాట్లాడగలగడం తప్పనిసరి. ఇంతటి ప్రాధాన్యం కలిగిన అంతర్జాతీయ భాష ఇంగ్లిష్‌లో మీరు ఎలాంటి బెరుకు లేకుండా ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా శిక్షణ ఇచ్చేందుకు 'సాక్షి' ఎడ్జ్ ముందుకు వచ్చింది. స్పోకెన్ ఇంగ్లిష్ శిక్షణలో విశేష అనుభవమున్న 'సాక్షి' ఎడ్జ్ నిపుణుల వినూత్న బోధన ద్వారా తక్కువ సమయంలోనే మీరు భాషపై పట్టుసాధించొచ్చు. 'సాక్షి' ఎడ్జ్ స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులో భాగంగా... స్పీకింగ్, లిజనింగ్ స్కిల్స్, ఉచ్ఛారణ, మాట్లాడడంలో దొర్లే తప్పులను సరిదిద్దడంతోపాటు గ్రామర్‌పైనా అవగాహన కలిగిస్తారు. ప్రత్యేకంగా రూపొందించిన కోర్సు మెటీరియల్‌ను సైతం అందిస్తారు. కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

కోర్సు కొత్త బ్యాచ్ ప్రారంభ తేదీ : 01-09-2017
వేళలు : సాయంత్రం 5-00 గం||ల నుంచి 7-00 గం||ల వరకు
కోర్సు ఫీజు : రూ. 3,900
వివరాలకు ఫోన్ నంబర్ : 96035 33300, 95055 14424 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ)లో లేదా
sakshiedge@gmail.comకు మెయిల్ చేయొచ్చు.

Classes at : SHINE HIGH SCHOOL,
Near Life Line Hospital,, Old Bus Depot Road,
Ramnagar, Hanamkonda.

Registration at : SAKSHI CITY OFFICE,
Advocates Colony-1,
Near S.R. Womens Degree College, Hanamkonda.

'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో టైలరింగ్ కోర్సులో శిక్షణ

హన్మకొండ చౌరస్తా: 'సాక్షి' మైత్రి మహిళా ఆధ్వర్యంలో ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 27వ తేదీ వరకు టైలరింగ్ కోర్సులో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుంది. ఆసక్తి గల మహిళలు ఈనెల 30వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. హన్మకొండ పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న శ్రీశైలి బ్యూటీపార్లర్‌లో రూ.2,000 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వివరాలకు 95055 14424 ఫోన్ నంబర్‌లో సంప్రదించవచ్చు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తారు. నెల రోజులపాటు శిక్షణ కొనసాగుతుంది. మెథడ్ ఆఫ్ కటింగ్, మెథడ్ ఆఫ్ స్టిచ్చింగ్, బేబీ ఫ్రాక్స్, డ్రెస్ పెటికోట్స్, సారీ పెటికోట్స్, స్మాల్ అంబెల్ల టాప్, ఫిష్ అంబెల్ల టాప్, సెమీ గౌన్ టాప్, సెమీ-ఫుల్ పటియాల, బెల్లి ఫ్రాక్ లాప్, రౌండ్ నెక్ బ్లౌజ్, స్క్వేనెడ్ బ్లౌజ్, హై నెక్ బ్లౌజ్, బ్యాక్ ఓపెన్ బ్లౌజ్, కాలర్ నెక్ బ్లౌజ్, ప్యాచ్ వర్క్ బ్లౌజ్, బోట్ నెక్ బ్లౌజ్, ప్రిన్సెస్ కట్ బ్లౌజ్‌లలో శిక్షణ ఉంటుంది.

ఎన్‌పీఆర్‌డీ ఇండియా రాష్ట్ర సహాయ కార్యదర్శిగా వెంకటేష్


వెంకటేష్

గణపురం(భూపాలపల్లి): వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్‌పీఆర్‌డీ)ఇండియా తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా గణపురం మండల కేంద్రానికి చెందిన సొన్నాయిల వెంకటేష్‌ను నియమిస్తున్నట్లు ఆ సంఘం జాతీయ కన్వీనర్ టి.రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి అంజయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వికలాంగుల ఆత్మగౌరవం, హక్కులు, సంక్షేమానికి నిరంతర కృషి చేయడం ద్వారా వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపడమే ఎన్‌పీఆర్‌డీ ఇండియా తన ధ్యేయంగా పెట్టుకుందని వారు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జాతీయ కన్వీనర్ రాజేందర్, రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి మహ్మద్ మున్నాకు వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

'బొగత' చూడతరమా !



వాజేడు(భద్రాచలం): బొగత అందాలు పర్యాటకులను కనువిందు చేస్తున్నాయి. వాజేడు మండల పరిధిలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న బొగత జలపాతం వద్ద ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. గత మూడు రోజులుగా మండలవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు బొగతవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో జలపాతం నిండుదనాన్ని సంతరించుకుంది. దీంతో ఆ అద్భుత దృశ్యాలను కెమెరాలు, సెల్‌ఫోన్లలో పర్యాటకులు బంధించారు.

ఏరియా ఆస్పత్రిలో రోగుల అవస్థలు

- 1న ఆస్పత్రి ఎదుట మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య 24 గంటల దీక్ష
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భిక్షపతి


సమావేశంలో మాట్లాడుతున్న వేముల భిక్షపతి

ములుగు: హడావుడిగా ప్రారంభించిన ఏరియా ఆస్పత్రిలో తగిన సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేములపల్లి భిక్షపతి ఆరోపించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆస్పత్రిలో తగిన సిబ్బందిలేక గిరిజనులు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి జేబులు ఖాళీ చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో పూర్తి స్థాయి సిబ్బంది, అధునాతన పరికరాలు కేటాయించి ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న టీపీసీసీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య 24 గంటల దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఆస్పత్రిలో మందుల కొరత, దొడ్డు అన్నంవంటివి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా మారిందన్నారు. ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యంతో ఇటీవల మహిళ మృతిచెందిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ జంజిరాల దేవయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఇమ్మడి రాజుయాదవ్, నాయకులు చింతలపూడి నరేందర్‌రెడ్డి, కాకి పురుషోత్తం, కొడిపాక మహేందర్, చిక్కుల రాములు, హరినాథ్, ఎండీ యూనుస్, తిరుపతి, లియాఖత్ అలీ, చిట్టిబాబు, రాజయ్య, పెండెల భిక్షపతి, సాంబిరెడ్డి, రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో డాక్టర్ల నియామకం


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కలెక్టర్ మురళి, డాక్టర్ అప్పయ్య

భూపాలపల్లి అర్బన్: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆస్పత్రుల్లో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆదివారం నియమించారు. కలెక్టర్ ఆకునూరి మురళి, జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అప్పయ్య అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించి నియామక పత్రాలు అందజేశారు. జిల్లాలో 10 పీహెచ్‌సీలకు పది మంది వైద్యులను, సీహెచ్‌సీల్లో అదనంగా ఏడుగురు వైద్యులను నియమించారు. పస్రా పీహెచ్‌సీకి డాక్టర్ కె.శ్రీలత, రొయ్యూరుకు డాక్టర్ సాను వైశాలి, మంగపేట పీహెచ్‌సీకి డాక్టర్ అభిలాష్, అంబటిపల్లి పీహెచ్‌సీకి డాక్టర్ ఎ.జ్యోతి, మహాముత్తారం పీహెచ్‌సీకి కే ప్రమోద్ కుమార్, పలిమెల పీహెచ్‌సీకి డాక్టర్ వంశీకిషోర్, వాజేడు పీహెచ్‌సీకి వంశీకృష్ణ, ములుగు ఏరియా ఆస్పత్రికి అదనంగా డాక్టర్ కీర్తి, డాక్టర్ జ్యోత్స్న, విజయ్‌కుమార్, చిట్యాల సీహెచ్‌సీలో నిశాంత్, డాక్టర్ విక్రమ్‌ను నియమించారు. ఈ కమిటీ సభ్యులు డాక్టర్ గోపాల్, డాక్టర్ మధుసూదన్ పాల్గొన్నారు.

మేడారం భూ పరిరక్షణ కమిటీ ఎన్నిక

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మేడారం గ్రామ అభివృద్ధి, భూపరిరక్షణ కమిటీని ఎన్నుకున్నారు. ఆదివారం మేడారం జాతర ప్రాంగణంలో పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, జాతర మాజీ చైర్మన్ ఆలం రామ్మూర్తి సమక్షంలో పూజారులు, ఆదివాసీ పెద్దలు కమిటీని ఎన్నుకున్నారు. జగ్గారావు మాట్లాడుతూ ఆక్రమణకు గురవుతున్న మేడారం భూములను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆదివాసీలపై ఉందన్నారు. భూపరిక్షణ కమిటీ బాధ్యతగా పని చేయాలన్నారు. కమిటీ అధ్యక్షుడిగా చిడం బాబురావు, ఉపాధ్యక్షుడిగా సిద్ధబోయిన సురేందర్, కమిటీ సభ్యులుగా సమ్మయ్య, వెంకన్న, వసంతరావు, భోజరావు, మునేందర్, కొక్కెర కృష్ణ, లక్ష్మణ్‌రావు, సిద్దబోయిన స్వామి, సాంబశివరావు, పూర్ణ ఎన్నికయ్యారు. మేడారం అభ్యుదయ సంఘం యూత్ అధ్యక్షుడు కుర్సం రవి, పూజారులు పాల్గొన్నారు.

కాళేశ్వరం టు కరీంనగర్

- అక్రమంగా వెదురు బొంగుల రవాణా ?
- సూత్రధారులు అటవీ శాఖ ఉద్యోగులేనని అనుమానాలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరం అటవీ ప్రాంతం నుంచి వెదురు బొంగుల రవాణ గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా యథేచ్ఛగా జరుగుతున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారానికి ప్రధాన సూత్రధారులు అటవీ శాఖ ఉద్యోగులే అని ప్రచారం జరుగుతోంది. ఆదివారం కూడా కాళేశ్వరం అడవి నుంచి మూడు టాటా ఏస్ వాహనాల్లో 6 ఫీట్ల పొడవు బొంగులను అటవీశాఖ ఉద్యోగుల అండదండలతో కరీంనగర్‌కు తరలించినట్లు సమాచారం. సుమారు 45 వేల బొంగులను తరలించడానికి ఒప్పదం కుదుర్చుకోగా... 25 వేల బొంగులు ఇప్పటికే తరలించినట్లు తెలిసింది. స్థానికులు వంటచెరుకు కోసం అడవికి వెళితే భయభ్రాంతులకు గురిచేసి నానా ఇబ్బందులు పెట్టే అధికారులు... ఇంత విలువైన అటవీ సంపదను దోచుకుంటూ లక్షలు సంపాదిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అటవీశాఖ ఇంటిదొంగలపై చర్యలు తీసుకోవాలని పలువురు స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై మహాదేవపూర్ ఎఫ్‌డీఓ వజ్రారెడ్డిని 'సాక్షి' వివరణ కోరగా... ఆ విషయం తన దృష్టికి రాలేదన్నారు. విచారణ చేపడుతామని వెల్లడించారు. నిజమని రుజువైతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

దళితులపై దాడులు అరికట్టాలి


మాట్లాడుతున్న పుల్ల మల్లయ్య

చిట్యాల: దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని దళిత యువరత్న అవార్డు గ్రహీత, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ పుల్ల మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో ఏవైఎస్ మండల అధ్యక్షుడు బొడ్డు ప్రభాకర్ అధ్యక్షతన కార్యకర్తల సమావేశం ఆదివారం జరిగింది. ఈ సమావేశంలో మల్లయ్య మాట్లాడుతూ దళిత యువకులు, యువతులపై దాడులు హత్యలు, అత్యాచారాలు ప్రతిరోజు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఎన్ని చట్టాలు ఉన్న అగ్రవర్ణాలకు చుట్టాలుగా మరాయని విమర్శించారు. సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్ రాసపెల్లి భద్రయ్య, నక్క భిక్షపతి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు నేరేళ్ల ఓదెలు, దళిత సంఘాల జిల్లా, మండల నాయకులు గుర్రపు రాజేందర్, దొడ్డి కిష్టయ్య, పర్లపల్లి కుమార్, ఓనపాకల ప్రసాద్, దాసారపు నరేష్, రాజేందర్, గుర్రపు రాజమౌళి, పుల్ల ప్రతాప్, మ్యాదరి సునీల్, కనకం తిరుపతి, బొట్ల ఆనందం తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత.. పరిశుభ్రత

సింగరేణిలో ఉద్యమంలా స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం

> "గాంధీజీ కలలు కన్న భారత దేశం కోసం అందరూ శ్రమించాలి. అది స్వచ్ఛత, పరిశుభ్రతతోనే సాధ్యమవుతుంది. ప్రతీ మనిషి సంవత్సరానికి వంద రోజులు, వారానికి రెండు గంటలు స్వచ్ఛ భారత్ కోసం కేటాయించాలి. పచ్చదనం, పరిశుభ్రతకు తోడ్పాటునందిస్తూ వచ్చే అక్టోబర్ 2 గాంధీజీ 150వ జయంతి నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి"
> \- ప్రధాని నరేంద్రమోదీ

గోదావరిఖని,యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): దేశ ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్‌లో ఇచ్చిన పిలుపుమేరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోని సింగరేణి సంస్థ కూడా పరిశుభ్రత పక్షోత్సవాలు నిర్వహిస్తోంది. ఆగస్టు 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం చేపట్టింది. సింగరేణి వ్యాప్తంగా ప్రతీ గని, ఓసీపీ, డిపార్ట్‌మెంట్‌లో పరిశుభ్రతను మెరుగుపరుస్తోంది.

రోజూ గంట పాటు..

సింగరేణిలో చేపట్టిన స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో రోజూ ఉదయం గంటపాటు శుభ్రత, పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రతీ గని, డిపార్ట్‌మెంట్‌లో నిర్వహిస్తున్నారు. ఉదయం హాజరు పడిన తర్వాత అధికారులు, కార్మికులు, ఉద్యోగులందరు కలిసి గని, డిపార్ట్‌మెంట్, ఓసీపీల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. చెత్తను ఏరివేసి, అదే స్థలంలో మొక్కలను నాటుతున్నారు. మొక్కలను రెండేళ్ల వరకు సంరక్షించేలా అధికారులు, కార్మికులు బాధ్యత తీసుకుంటున్నారు.

అవగాహన కార్యక్రమాలు

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమ ఉద్దేశాన్ని ప్రజలందరికీ తెలిపేందుకు వీలుగా సింగరేణి అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, సేవా సమితి సభ్యులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛ భారత్ ఎలా ఉండాలనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాసం, చిత్రలేఖన పోటీలను ఏర్పాటు చేసి శుభ్రత, పరిశుభ్రత గురించి వివరించారు.



ఆర్జీ-2 ఏరియాలో గనులపై పిచ్చి మొక్కలను తొలగిస్తున్న కార్మికులు



ఆర్జీ-1 ఏరియాలోని మేడిపల్లి ఓసీపీలో చెత్త తొలగిస్తున్న దృశ్యం

కార్మిక వాడల్లోనూ..

స్వచ్ఛ పక్వాడ కార్యక్రమాన్ని కార్మిక వాడల్లో కూడా నిర్వహించాలని కార్మిక కుటుంబాలకు అవగాహన కల్పిస్తున్నారు. క్వార్టర్ల పరిసరాల్లో చెత్త ఉండడం వల్ల కలిగే నష్టాలను వివరించి అప్పటికప్పుడు వారి సహకారంతో చెత్తను తొలగించి శుభ్రం చేస్తున్నారు. క్వార్టర్ల ఏరియాలో చెత్తను కింద పడేయకుండా కుండీలను ఏర్పాటు చేశారు. కార్మిక వాడల్లో కూడా కార్మిక కుటుంబాలతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత కోసమే..



కాలనీలలోని రహదారులను కంపెనీ పక్షాన శుభ్రం చేస్తుండగా...ఇంటి పరిసరాలను, గనిలో వారు పనిచేసే చోట పరిసరాలను ఎవరికి వారు శుభ్రం చేసుకునేందుకు కార్మికులకు అవగాహన కల్పిస్తున్నాం. మొక్కల పెంచడం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ వాటిని విరివిగా నాటేలా చర్యలు తీసుకుంటున్నాం.

\- వి.విజయ్‌పాల్‌రెడ్డి, ఆర్జీ-1 జీఎం

ప్రాధాన్యమిస్తున్నాం



స్వచ్ఛ పక్వాడకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నాం. కార్మిక వాడలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుంది. సంస్థ సీఎండీ ఆదేశాల మేరకు డివిజన్‌లోని అన్నిగనులు, కార్మిక వాడల్లో పరిశుభ్రతా పక్షోత్సవాలను చేపట్టాం. ఈ నెల 22,23వ తేదీల్లో రెండు రోజుల పాటు ఆర్జీ-2 ఏరియాలో నిర్వహించారు.

\- జీఎం విజయబాబు, ఆర్జీ-2 ఏరియా

టీబీజీకేఎస్ ఎన్నికల ప్రణాళిక సిద్ధం

కోల్‌బెల్ట్ ప్రాంతాల ఎంపీలు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగింత

కొత్తగూడెం/కోల్‌బెల్ట్(భూపాలపల్లి): అక్టోబర్ 5న సింగరేణిలో జరుగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు ప్రణాళికలను తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) సిద్ధం చేసింది. ఆదివారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో యూనియన్ అగ్ర నాయకులతో పాటు వివిధ ఏరియాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సమావేశం నిర్వహించారు. ఈమేరకు ఆయా ఏరియాల ఎమ్మెల్యేలు, ఎంపీలకు ఏరియాల వారీగా ఎన్నికల బాధ్యతలను అప్పగించారు. ఇల్లెందు, మణుగూరు ఏరియాలను ఎంపీ సీతారామ్‌నాయక్‌కు, కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్‌లను ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి, శ్రీరాంపూర్, మందమర్రి ఏరియాలను బాల్కసుమన్‌కు, ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 ఏరియాలను ఎంపీ వివేక్‌కు అప్పగించారు. భూపాలపల్లి పసునూటి దయాకర్‌కు, గొల్లేటి ఏరియాకు ఆయా ఏరియా ప్రతినిధులకు అప్పగించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు జలగం వెంకటరావు, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, పుట్ట మధు, నల్లాల ఓదేలు, దుర్గం చిన్నయ్య, కోవ లక్ష్మి, దివాకర్‌రావు, పురాణం సతీష్, భానుప్రసాద్, నారద లక్ష్మణ్‌రావు, పాతూరి సుధాకర్‌రెడ్డి, టీబీజీకేఎస్ నాయకులు ఆకునూరి కనరాజు, కెంగెర్ల మల్లయ్య, వెంకట్రావ్, మిరియాల రాజిరెడ్డి, సారంగపాణి, కార్యకర్తలు నాయకలు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు..

హైపవర్ వేతనాలు అమలు చేయాలి

ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): కోలిండియాలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపై తీసుకొచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి జె.సీతారామయ్య వెల్లడించారు. ఆదివారం స్థానిక ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కోలిండియా స్థాయిలో లక్షమంది కాంట్రాక్టు కార్మికులు అన్ని విభాగాల్లో పనిచేస్తున్నారన్నారు. వీరందరికి నేషనల్ వేజ్ బోర్డు అగ్రిమెంట్ ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు కార్మికులకు వెంటనే హైపవర్ వేతనాలను అమలు చేయాలన్నారు. 2013 జనవరిలో హైకోర్టు ఇచ్చిన తీర్పుప్రకారం యాజమాన్యం ముందుకు సాగాలన్నారు. సమానపనికి సమాన వేతనం కాంట్రాక్టు కార్మికులకు చెల్లించాలని కోరారు. దీని కోసం దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను ఒక్కతాటిపైకి తీసుకొచ్చేందుకు గత నెల 30న కోల్‌కతా రాష్ట్రంలోని అస్సోసోల్‌లో సమావేశం నిర్వహించినట్లు పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు ఎ.వెంకన్న, నరేష్, తోకల రమేష్, దుర్గయ్య, రాజనర్సు, శంకర్, నిర్మల, వాసుదేవరెడ్డి, సమ్మయ్య, సుధాకర్, రమేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

జీకే ఓసీని సందర్శించిన

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ

పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి రక్షణ, పర్యావరణ చర్యలను వివరించిన డైరెక్టర్లు



పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ను తిలకిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు, సింగరేణి అధికారులు



ఫొటో స్టాల్‌ను పరిశీలిస్తున్న స్టాండింగ్ కమిటీ సభ్యులు

సింగరేణి (కొత్తగూడెం): ఏరియాలోని గౌతంఖని ఓపెన్ కాస్టు గనిని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ (సైన్స్ అండ్ టెక్నాలజీ, ఎన్విరాన్మెంట్ అండ్ ఫారెస్ట్రీ)కి చెందిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, 13 మంది సభ్యులు ఆదివారం సందర్శించారు. జీకే ఓసీని సందర్శించేందుకు వచ్చిన చైర్‌పర్సన్ రేణుకాచౌదరి, కమిటీ సభ్యులను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్, ఇతర డైరెక్టర్లు సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఓసీ వ్యూ పాయింట్ నుంచి ఓసీలో జరుగుతున్న బొగ్గు ఉత్పత్తి, వెలికితీత, రవాణా తదితర విషయాలను సింగరేణి చైర్మన్, ఇతర డైరెక్టర్లు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వివరించారు. అనంతరం సింగరేణి వ్యాప్తంగా ఏర్పాటు చేసిన రక్షణ, ఎన్విరాల్‌మెంట్, హరిత హారానికి సంబంధించిన ఫొటోప్యాచర్స్‌ను చైర్మన్, డైరెక్టర్లు వివరించారు. వ్యూపాయింట్ ఆవరణలో ఏర్పాటు చేసిన వివిధ సేఫ్టీ పరికరాలు, ప్లాంటేషన్, ఓబీ మిషనరీ, రెస్క్యూ మెటీరియల్‌ను బృందానికి పరిచయం చేసి, ఏవిధంగా ఉపయోగపడతాయో వివరించారు. సింగరేణి వ్యాప్తంగా ఉన్న ఓసీలలో యాజమాన్యం చేపడుతున్న పర్యావరణ చర్యలు, ఓబీలపై ఏర్పాటు చేసిన ప్లాంటేషన్ల వివరాలను, ఇటీవల కాలంలో సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కల వివరాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా డైరెక్టర్లు కమిటీకి వివరించారు. అనంతరం ఓబీపై ఉన్న డంప్‌యార్డ్ వద్దగల ప్లాంటేషన్‌ను కమిటీ బృందం పర్యవేక్షించింది. వెంకటేష్‌ఖని భూగర్భగనిలోకి దిగి గనిని సందర్శించి, గనిలో గల యంత్రాల వివరాలను, కార్మికుల సంక్షేమ పథకాలు, రక్షణ చర్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్లు జె.పవిత్రన్‌కుమార్, జి.భాస్కర్‌రావు, చంద్రశేఖర్, శంకర్, కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, ఆర్డీఓ ఎం.వి.రవీంద్రనాథ్, చుంచుపల్లి తహసీల్దార్ స్వామి, డీఎస్పీ సురేందర్‌రావు, సీఐలు శ్రీనివాస్, సక్రు, సింగరేణిలోని అన్ని విభాగాల జీఎంలు, అధికారులు, హెచ్ఓడీలు పాల్గొన్నారు.

వారసత్వ ఉద్యోగాల సాధనలో విఫలం

హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): సింగరేణి యాజమాన్యంతో పోరాడే సత్తా ఉన్న హెచ్ఎంఎస్ యూనియన్‌ను గెలిపించాలని ఆ సంఘం ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ కోరారు. ఆదివారం ఆర్జీ-2 ఏరియా ఓసీపీ-3 కృషి భవన్‌లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్‌లో కార్మికుల నుద్దేశించి ప్రసంగించారు. గుర్తింపు యూనియన్ వైఫల్యం మూలంగా కార్మికుల అనేక సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యంగా వారసత్వ ఉద్యోగాల విషయంలో గుర్తింపు యూనియన్ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు. ప్రశ్నించే నాయకులు లేకపోవడంతో కనీసం స్ట్రక్చర్ సమావేశాలు కూడా నిర్వహించుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు.

హెచ్ఎంఎస్ యూనియన్ పుట్టింది ఓసీపీ-3 నుంచి అన్నారు. ఈసారి ఎన్నికల సమర శంకారావం ఇక్కడి నుంచే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ప్రాతినిధ్య సంఘంగా అన్నీ పారదర్శకంగా పనులు చేయించామన్నారు. కార్మికుల బరోసా ఉంటే మరిన్ని విజయాలు సాధిస్తామని పేర్కొన్నారు. గేట్ మీటింగ్‌లో నాయకులు దశరథంగౌడ్, వీరస్వామి, ప్రతాప్‌రావు, మామిడి తిరుపతి, సోమయాజులు, రామయ్య, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తవుతున్న పత్తి రైతు

- ఎర్రబడి వాడిపోతున్న పత్తి మొక్కలు
- వేలాది ఎకరాల్లో పంట నష్టం
- వాతావరణంలో మార్పులే కారణమంటున్న అధికారులు



వడలిపోతున్న పత్తి మొక్కలు



పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

మహదేవపూర్: ప్రకృతి పగబట్టింది... పత్తి పంటకు మాయదారి రోగం తగిలింది. గత వారం వరకు ఏపుగా పెరుగుతూ ఆశలు రేకెత్తించిన పత్తి పంట.. ఒక్కసారిగా జీవం కోల్పోయి నిస్సారంగా తయారవుతుంటే బక్కచిక్కిన అన్నదాతల గుండెలు ఆవేదనతో బరువెక్కుతున్నాయి. మహదేవపూర్, పలిమెల మండలాల్లో మూడు,నాలుగు రోజులుగా పత్తి మొక్కలు వాడిపోతున్నాయి. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్లనే ఈ పరిస్థితి నెలకొందని రైతులు అంటున్నారు. వ్యవసాయాధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. వాతావారణంలో వచ్చిన మార్పుల కారణంగానే పత్తికి తెగులు సోకిందని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగానే ఉత్సాహంగా పత్తి పంటను వేసిన రైతాంగానికి గత నాలుగు రోజులుగా కురిసిన వర్షం నిరాశను మిగిల్చింది. మొదట్లో పత్తి పంటకు అనుకూలించిన వాతావరణం .. ఒక్కసారిగా మారిపోయింది. ఏపుగా పెరిగి పూత కాత దశలో ఉండగా తెగులు సోకి పత్తిపంట వడలిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట, అంబట్‌పల్లి, మేడిగడ్డ, ఏన్కపల్లి, కిష్టరావుపేట, రాపెల్లికోట, సూరారం, బెగులూరు, ఎలికేశ్వరం, బొమ్మాపూర్, బ్రాహ్మణపల్లి, మహదేవపూర్, ఎడపల్లి, కుదురుపల్లి, మెట్‌పల్లి, పలుగుల, మద్దులపల్లి, అన్నారం గ్రామాలలో వేలాది ఎకరాల్లో వేసిన పత్తిపంట ఎండిపోతుండటంతో రైతులు గుండెలు బాదుకుంటున్నారు. పలు మార్లు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం కనిపించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మొక్కలు వాడిపోవడం గతంలో ఎన్నడూ జరుగలేదని వాపోతున్నారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి నష్టపోయామని పంట చేతికి వచ్చే దశలో చేజారిపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల షాపుల యజమానులు మార్చి మార్చి పురుగుల మందులు ఇచ్చినా ఫలితంలేదని రైతులు వాపోతున్నారు.

వాతావరణ పరిస్థితులే కారణం

పత్తి మొక్కలు వాడిపోతున్న మాట వాస్తవమే. వారం రోజుల పాటు వరుసగా వర్షాలు పడటం వల్ల పత్తి మొక్కలకు గాలి ప్రసరణ లేకపోవడం, తేమశాతం భూమిలో ఎక్కువగా ఉండటం వల్ల ఈపరిస్థితి నెలకొంది. వరుసగా వారం రోజుల పాటు ఎండలు కొడితే భూమిలోని తేమశాతం తగ్గి ప్రత్తి పంట ఎదిగే అవకాశం ఉంది. రైతులు ఆందోళన చెంది వివిధ రకాల పురుగుమందులు పిచికారి చేస్తున్నారు. ఇది తెగుళ్ల వల్ల కాదు, వాతావరణ పరిస్థితుల్లో వచ్చిన మార్పు మాత్రమే. ముఖ్యంగా మొక్కలు బలహీన పడకుండా ఉండేందుకు లీ టరు నీటికి 10 గ్రాములు 19:19:19, మూడు గ్రాముల ఆగ్రోమిన్‌మాక్స్‌తో పాటు ఒక గ్రాము కార్బైన్‌డిజామ్ పొడర్‌ను కలిపి పిచికారి చేయాలి. చేనంతా మొక్కలకు లీటరు నీటికి ఒక గ్రాము కార్బైన్‌డిజామ్‌ను మొక్క మొదట్లో కలిపి పోస్తే ఫలితం ఉంటుంది.

–ఏడీఏ సునీత

11గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కాళేశ్వరం: కాళేశ్వరం ఫీడర్ పరిధిలోని కన్నెపల్లి పంప్‌హౌజ్‌లో 33కేవీ విద్యుత్ లైన్ల మరమ్మతులు, నూతన లైన్లు వేస్తున్నందున విద్యుత్ సరఫరాలో అందతరాయం ఉంటుందని ఎస్పీడీసీఎల్ అధికారులు ప్రకటించారు. ఉదయం 9గంటల నుంచి రాత్రి 8గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామాల్లో తాగునీరు లేక అవస్థలు పడ్డారు. 11గంటల పాటు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

లోకల్ వాయిస్

పారిశుధ్య లోపంతో విషజ్వరాలు



కాళేశ్వరం: మహదేవపూర్ మండలం మద్దుపల్లి గ్రామంలో పారిశుధ్యం లోపించి విషజ్వరాలు ప్రబలుతున్నాయి. ఏఎన్ఎంలు గ్రామాల్లో పర్యటించడం లేదు. దీంతో ప్రవేటు వైద్యానికి వెళుతున్నాం. ఆర్థికంగా నష్టపోతున్నాం. పారిశుధ్య లోపంతో చేతిపంపుల వద్ద బురదమయంగా మారి దోమలు , క్రిమికీటకాలు వ్యాప్తి చెందుతున్నాయి. అధికారులు పట్టించుకుని నివారణ చర్యలు చేపట్టాలి.

–నిట్టూరి రాకేష్, మద్దులపల్లి

డ్రెయినేజీ నిర్వహణపై పట్టింపేదీ..?



కాటారం: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో డ్రెయినేజీ నిర్వహణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. వాటిలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరగడంతో మురుగునీరు ఎక్కడికక్కడే నిలుస్తోంది. దీంతో దుర్గంధం వెదజల్లడంతో పాటు దోమలు వ్యాప్తి చెంది అస్తవ్యస్తమైన పరిస్థితి నెలకొంది. గ్రామపంచాయతీ అధికారులు స్పందించి పిచ్చిమొక్కలను తొలిగించి డ్రెయినేజీ నిర్వహణ సరిగా ఉండేలా చూడాలి.

–పంపినవారు: కాలనీవాసులు, కాటారం.

వాట్సప్ చేయండి.. మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9963302807

న్యూస్ బాక్స్

బ్లాక్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జిగా అజీంఖాన్

మహదేవపూర్: మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ బూత్‌కమిటీల ఎన్నికలు నిర్వహించేందుకు మంథని మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ అజీంఖాన్‌ను నియమిస్తూ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉత్తర్వులు జారీ చేసింది. బూత్ కమిటీ ఎన్నికల అనంతరం గ్రామశాఖ, మండలశాఖ ఎన్నికలు నిర్వహించి బ్లాక్ కాంగ్రెస్ కమిటీని నియమిస్తారు.

గొర్రెలు పంపిణీ

మహదేవపూర్: మహదేవపూర్ మండలం అన్నారం, మెట్‌పల్లి గ్రామాల్లోని యాదవులకు ఆదివారం 600 గొర్రెలు పంపిణీ చేసినట్లు పశువైద్యాధికారి రాజబాపు తెలిపారు.

భూతగాదాలో ఇరువర్గాలపై కేసులు

మహదేవపూర్: మహదేవపూర్ మండలం బొమ్మాపూర్ గ్రామంలో భూతగాదాల కారణంగా పరస్పరదాడులకు పాల్పడిన ఇరువర్గాలపై ఆదివారం కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. బొమ్మాపూర్ గ్రామానికి చెందిన వేంనూరి రవీందర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాగుల తిరుపతిరెడ్డి, నాగుల లక్ష్మీ, నాగుల వీరారెడ్డి, నాగుల సూరక్కలపైన కేసు నమోదు చేశామని, నాగుల తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు వేంనూరి రవీందర్‌రెడ్డి, వేంనూరి పద్మ, నాగుల హరీష్, నాగుల లావణ్య, నాగుల సంజీవరెడ్డి, నాగుల బుచ్చమ్మలపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ వివరించారు.

ఆదిముక్తీశ్వరాలయంలో ఎస్సై పరిశీలన

కాళేశ్వరం: కాళేశ్వరాలయం అనుబంధదేవాలయమైన ఆదిముక్తీశ్వరాలయంలో శుక్రవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు తాళం పగులగొట్టిన విషయం తెలిసిందే. ఆదివారం ఉదయం కాళేశ్వరం ఎస్సై తిరుపతిరావు ఆలయాన్ని పరిశీలించారు. అనుమానితులు ఎవరైనా కనిపిస్తే సమాచారం ఇవ్వాలని నైట్ వాచ్‌మెన్‌లకు సూచించారు. ఆయన వెంట ఈఓ బుర్రి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఉమమహేశ్వర్ ఉన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



న్యూస్ బాక్స్

కిరాణా షాపుల్లో పోలీసుల తనిఖీలు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలోని కిరాణా దుకాణాల్లో కాళేశ్వరం ఎస్సై తిరుపతిరావు ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. కిరాణ దుకాణాల్లో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని తనిఖీలు చేసి దుకాణదారులను హెచ్చరించారు.

29న నిధుల దుర్వినియోగంపై విచారణ

ముత్తారం: ముత్తారం మండలం మచ్చుపేట పంచాయతీలో నిధులు దుర్వినియోగమయ్యాయని కాసు లాలుకుమార్ డీపీవోకు చేసిన ఫిర్యాదుపై ఈనెల 29న డీపీవో ఆదేశాల మేరకు గ్రామంలో విచారణ చేపట్టనున్నట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు గ్రామ పంచాయతీ రికార్డులతోపాటు సిబ్బంది హాజరుకావాలని పంచాయతీ కార్యదర్శికి మెమో జారీ చేసినట్లు తెలిపారు. స్థానిక సర్పంచ్ గోవిందుల పద్మ గ్రామ పంచాయతీ నిధులను పెద్దమొత్తంలో దుర్వినియోగానికి పాల్పడిందని డీపీవోకు గతంలో ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈమేరకు స్పందించిన డీపీవో వేముల సుదర్శన్ నిధుల దుర్వినియోగంపై గ్రామంలో విచారణ చేపట్టి నివేదిక సమర్పించాలని ఎంపీడీవోను ఆదేశించారు.

గౌడ సంఘం యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా విష్ణుగౌడ్

ముత్తారం: కౌండిన్య సర్వాయి పాపన్న గౌడ సంఘం యువజన విభాగం మంథని నియోజకవర్గ ఇన్‌చార్జిగా లక్కారంకు చెందిన తాళ్లపెల్లి విష్ణుగౌడ్‌ను నియమిస్తూ సంఘం జిల్లా అధ్యక్షుడు బాలసాని ఈశ్వర్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు నియామకపు పత్రాన్ని ఆదివారం విష్ణుగౌడ్‌కు అందజేశారు. కౌండిన్య సర్వాయి పాపన్న గౌడ సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ గౌడ కుల అభ్యున్నతికి పాటుపడతానని విష్ణుగౌడ్ తెలిపారు.

పీఆర్‌టీయూ మండల కమిటీ నియామకం

ముత్తారం: పీఆర్‌టీయూ నూతన మండల కమిటీని ఆదివారం నియమించుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో 2017- 19 సంవత్సరానికి కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గాదర్ల కొంరయ్య, ప్రధాన కార్యదర్శిగా మద్దెల కొంరయ్య, అసోసియేట్ అధ్యక్షుడిగా గుండె కూచయ్య, మహిళా ఉపాధ్యక్షురాలిగా అనుముల రమాదేవి, కార్యదర్శిగా ఆడెపు రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మేరుగు రాజు, గోవిందరావు, యేల్పుల రాధిక, జిల్లా కార్యదర్శిగా వేగోళపు సత్యనారాయణ, మహిళా ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నిర్మలామేరిలను నియమించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్రు సురేశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కానుగంటి శ్రీనివాస్, ఎన్నికల అధికారిగా బండారి రాజమల్లు పాల్గొన్నారు.

ఆదమరిస్తే అంతే...



గుంతను గుర్తించేందుకు ఆనవాళ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

కాటారం: పేరుకే అది 353(సి) అనే నెంబర్ గల జాతీయ రహదారి. కానీ ఎక్కడ చూసిన గుంతలే. ఇటు వైపుగా వచ్చిన వాహనదారులు గుంతలమయమైన రహదారిని చూసి భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం సమీపంలో కాళేశ్వరం–భూపాలపల్లి రహదారిపై ప్రమాదకరమైన గుంత ఏర్పడింది. గుంత ఏర్పడి రోజులు గడుస్తున్నప్పటికీ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో వాహనదారులు ప్రమాదాల భారిన పడాల్సి వస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

ప్రతిపక్షాలు సహకరించాలి

మంథని ఎమ్మెల్యే పుట్ట మధు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్ట మధు

మహాముత్తారం: తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సముచిత స్థానం కల్పిస్తోందని మంథని ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని యామన్‌పల్లిలో విలేకర్లతో మాట్లాడారు. ప్రతిపక్షాలు ప్రజలకు, ప్రభుత్వానికి సహకరించే విధంగా పనిచేయాలే కానీ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ప్రజాసేవ చేయాలని ఆయన ప్రతిపక్షాలకు సూచించారు. రైతులు, ప్రజలు ప్రాజెక్టుల నిర్మాణానికి సానుకులంగా స్పందిస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం రాద్ధాంతం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రాజెక్టులు పూర్తయితే ప్రతిపక్షాలకు పుట్టగతులు ఉండవని తెల్సుకున్న నాయకులు లేనిపోని రాద్ధాంతాలు చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆయన అన్నారు. మంథని మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల కిరణ్, రామగిరి టీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్, మహాముత్తారం ఎంపీటీసీ మార్కరాము, యామన్‌పల్లి సర్పంచ్ కల్వచర్ల రాజు, టీఆర్ఎస్ నాయకులు కంకనాల తిరుపతిరెడ్డి, గాండ్ల మల్లయ్య పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కనుసన్నల్లో ప్రజాభిప్రాయ సేకరణ



విలేకర్లతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

- ప్రాజెక్టుల వద్ద ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలి
- కాంగ్రెస్ నాయకుల డిమాండ్

కాళేశ్వరం:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న కాళేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణానికి పర్యావరణ అనుమతుల కోసం ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభ టీఆర్ఎస్ సభగా మారిందని మహదేవపూర్ సర్పంచి కోట రాజబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జవ్వాజీ తిరుపతి ఆరోపించారు. ఆదివారం కాళేశ్వరంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ... కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండా భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించడం వల్ల నిజమైన రైతులు రాలేకపోయారని అన్నారు. సభ మొత్తం టీఆర్ఎస్ నాయకుల కనుసన్నల్లో నడిచిందన్నారు. ఏఎస్ఆర్ గార్డెన్‌లో టీఆర్ఎస్ శ్రేణులతో నిండడంతో రైతులకు స్థలం లేక వెనుతిరిగి వెళ్ళారని అన్నారు. ప్రాజెక్టు నిర్మిస్తున్న గ్రామాల్లో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కామిడి శ్రీనివాసరెడ్డి, సుల్తాన్, భూనిర్వాసిత రైతులు శనిగరం తిరుపతిరెడ్డి, ములకల్ల రవిందర్, కావేరి రమేష్, జాడీ తిరుపతిలతో పాటు యూత్ నాయకులు శకీల్, నాగేష్, దుర్గారాజ్, క్రిష్ణస్వామి, శ్రీకాంత్ , రాజబాబు, గణపతి, రాము, తదితరులు పాల్గొన్నారు.

టీసీపీఎస్ఈఏ రాష్ట్ర కార్యదర్శిగా చంద్రశేఖర్

మంథని: తెలంగాణ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా మంథనికి చెందిన ఆకుల చంద్రశేఖర్‌ను రాష్ట్ర అధ్యక్షుడు పుప్పాల కృష్ణకుమార్ నియమించారు. చంద్రశేఖర్ సీపీఎస్ ఉద్యోగిగా ఉద్యమాన్ని ముందుకు నడిపించడంతో అలుపెరుగని కృషి చేస్తున్నందుకు పదవి అప్పగించినట్లు పేర్కొన్నారు.

'ప్రాజెక్టులను అడ్డుకోవద్దు'

రామగిరి(సెంటినరీకాలనీ): రైతులకు అత్యంత ప్రయోజనం చేకూర్చే ప్రాజెక్టులను కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవద్దని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పూదరి సత్యనారాయణగౌడ్ అన్నారు. సెంటినరీకాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు నిర్వాసితుల పక్షాన పోరాడుతున్నామని కేవలం వారి స్వప్రయోజనాల కోసమే పార్టీని వాడుకుంటున్నారని అన్నారు. రైతులందరు నిక్కచ్చిగా ఇస్తామంటే కాంగ్రెస్ నాయకులు రాద్ధాంతం చేస్తూ ప్రయోజనాలను అందుకుండా చేస్తున్నారని ఎద్దేవ చేశారు. సమావేశంలో నాయకులు పొన్నం సత్యనారాయణ, బేతు కుమార్ పాల్గొన్నారు.

ప్రార్థనా మందిరాల్లో మొక్కలు నాటండి



మొక్క నాటుతున్న మైనార్టీ వెల్ఫేర్ అధికారి సుధాకర్

మంథని: జిల్లాలోని ప్రార్థనా మందిరాలు, మసీదుల్లో మొక్కలు నాటాలని జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి సుధాకర్ అన్నా రు. మంథనిలోని సియో ను ప్రార్థనా మందిరంలో హరితహారంలో భాగంగా ఆదివారం మొక్కలు నాటారు. మొక్కలను మనం పోషిస్తే అవి మనకు మంచి జీవ వాయువులను అందిస్తాయన్నారు. మంథని డివిజన్‌లో మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రెండు వేల మొక్కలు నాటుతామని తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్లు పల్లె మాణిక్యం, వల్లూరి ప్రభాకర్, మంథని నవీన్, దయారాజు, క్రిస్టియన్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకరికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

తాటి అనసూర్య , సర్పంచ్, మహాముత్తారం
అంశం: గ్రామ పంచాయతీ అభివృద్ధి



ప్రశ్న: గ్రామసభలు నిర్వహిస్తున్నారా?

జవాబు: ప్రతీ మూడునెలలకొకసారి గ్రామసభలు నిర్వహిస్తున్నాం. గ్రామపంచాయతీలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై తీర్మాణాలు చేశాం. అందులో భాగంగా కొన్ని బోరుబావులకు మరమ్మతు పనులు చేపట్టాం.

ప్రశ్న: కొత్తగా ఏమన్నా పనులు చేపట్టనున్నారా?

జవాబు: గ్రామంలోని ప్రధాన వీధిలో వార సంత నిర్వహించడం వల్ల ప్రజలకు వాహన దారులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. త్వరలో గ్రామసభ నిర్వహించి గ్రామంలో కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేయడానికి తీర్మాణం చేసి మార్కెట్‌ను గ్రామ సమీపంలోనికి మారుస్తాం.

ప్రశ్న: గ్రామంలో పారిశుధ్య నిర్వహణ ఎలా ఉంది?

జవాబు: వర్షాకాలం కావడంతో గ్రామంలో ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమం నిర్వహిస్తున్నాం. గ్రామపంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు చేతిపంపుల వద్ద బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు. మురికి కాల్వలను శుభ్రం చేస్తూ రోడ్లపైకి మురుగునీరు చేరకుండా ప్రత్యేక చొరవ చూపుతున్నాం.



రోడ్డును బాగుచేయరూ..



ములుగు రూరల్: మంగపేట మండలకేంద్రం నుంచి 7వ వార్డుకు వెళ్లే దారి అధ్వాన్నంగా మారింది. చిన్న పాటి వర్షానికే రోడ్డు చిత్తడిగా మారి ప్రజలు జారి పడుతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి రోడ్డును మరమ్మతు చేయాలి. సీసీ వేస్తే సౌకర్యంగా ఉంటుంది. వాహనాలకు సైతం అసౌకర్యంగా ఉంది.

–నాగార్జున, మంగపేట

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా నంబర్ : 9959916565

పత్తికి తెగులు ..రైతుకు దిగులు

పంటలను ఆశిస్తున్న పిండినల్లి

- ఆందోళనలో అన్నదాత
- జాగ్రత్తలు పాటించాలంటున్న వ్యవసాయ శాఖ అధికారులు





పురుగు ఆశించిన పత్తి చేను, పిండినల్లి ఆశించడంతో మొక్క కాండంపై పేరుకుపోయిన తెలుపు రంగు

ములుగు:

ప్రస్తుతం జిల్లాలో పత్తి పంటను పిండినల్లి ఆశిస్తోంది. పువ్వులు, కాయల దశలో ఉన్న పంటను ఈ తెగులు ఆశిస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నగుంటూరుపల్లి, జగ్గన్నపేట, అన్నంపల్లి గ్రామాల్లోని పంట చేన్లకు ఈ తెగులు ప్రధానంగా కనిపిస్తోంది. ఆకు, కాండం భాగంలో పిండినల్లి పరుగు చేరి రసాన్ని పిలుస్తుండడంతో మొక్కలు చనిపోతున్నాయి. ఈ తెగులును ప్రాథమిక దశలోనే గమనించినట్లయితే ఎక్కువ నష్టం జరగకుండా పంటలను కాపాడుకోవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు తగిన సస్యరక్షణ చేపడితే పంటలకు నష్టం వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చు. పిండినల్లి పరుగు సాధారణంగా ఆకు వెనుక భాగంలో, కాండంపై చేరి ఎదుగుతుంది. తెల్లగా ఉండి గుడ్లను పొదుగుతూ వృద్ధి చేస్తోంది. పరుగును గమనించిన వెంటనే ఆకులను తెంపి కల్చివేయడం కాని, భూమిలో పాతివేయడం కాని చేయాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే లీటరు నీటికి 1.5 ఎంఎల్ ప్రొఫేనోఫాస్ మందును కలిపి పిచికారీ చేసుకోవాలి. మందుతో పాటు పంపుకు 10 గ్రాముల బట్టల సర్ఫ్‌ను కలుపుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.

అశ్రద్ధ చేయొద్దు



పిండినల్లి లక్షణాలను ముందుగానే పసిగట్టి రక్షణ చర్యలు తీసుకోవాలి. అశ్రద్ధ చేయరాదు. మొదటి దశలో గుర్తించి ఆకులను, కొమ్మ భాగాలను తెంపి భూమిలో పాతివేయడం గాని, కాల్చివేయడం గాని చేయాలి. తీవ్రత ఎక్కువ ఉంటే అధికారుల సలహా మేరకు మందులు పిచికారీ చేయాలి. లీటరు నీటికి 1.5 ఎంఎల్ చొప్పున ప్రొఫేనోఫాస్ మందును 10 గ్రాముల సర్ఫ్‌కు కలిపి పిచికారీ చేసుకోవాలి.

– మునుకుంట్ల సంతోశ్, వ్యవసాయఅధికారి, ములుగు

కేజ్ వీల్స్‌తో .. రోడ్లు శిథిలం



కేజ్‌వీల్స్‌తో రోడ్డుపై వెళ్తున్న ట్రాక్టర్

ములుగు: కేజ్ వీల్స్‌తో ట్రాక్టర్లు రోడ్లపైకి రాకూడదని పదేపదే అధికారులు ట్రాక్టర్ల యజమానులను హెచ్చరిస్తు న్నా వారి ఆదేశాలను ఎవరూ లెక్క చేయడం లేదు. ట్రాక్టర్లు బీటీ రోడ్డుపై రావడంతో లక్షల రూపాయలు వెచ్చిం చి నిర్మించిన రోడ్డు శిథిలమవుతున్నాయి. ఖరీఫ్‌కు ముందు నుంచి ట్రాక్టర్ల యజమానులకు పోలీసులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నా వారి పద్ధతిలో మార్పు రావడం లేదు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

డ్రా పద్ధతిన టార్పాలిన్ల అందజేత

ఏటూరునాగారం: టార్పాలిన్ కవర్లు కావాల్సిన రైతులు ఏడీఏ కార్యాలయంలో ఉన్న రిజిష్టర్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని ఏడీ గంగాజమున ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రిజిష్టర్‌లోని పేర్ల ఆధారంగా గ్రామ పంచాయతీల వారీగా డ్రా నిర్వహించి టార్పాలిన్ కవర్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మూడు వందల కవర్లు అందుబాటులో ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీ కోరారు.

సమాచారం

ములుగు: మండలకేంద్రంలోని 100 పడకల ఏరియా ఆస్పత్రిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఓపీ సేవలు ఉంటాయి. ఎమర్జెన్సీ సేవలు 24 గంటలు అందుబాటులో ఉంటాయి. ఓపీలో ముగ్గురు, వార్డు డ్యూటీలో ఒక డాక్టర్ అందుబాటులో ఉంటారు.

గ్యాస్ సమాచారం

లక్ష్మీగ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఆదివారం వరకు బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా ఉంటుంది. ములుగు, వెంకటాపురం, గోవిందరావుపేట మండల వినియోగదారులకు సరఫరా ఉంటుంది. బుకింగ్ కోసం వినియోగదారులు 9666012345కి ఇతర సమస్యల కోసం కార్యాలయంలో సంప్రదించాలి.

జోనల్‌స్థాయికి క్రీడాకారుల ఎంపిక

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో



క్రీడాకారులతో డీటీడీవో, ఉపాధ్యాయులు

గోవిందరావుపేట: మండలంలోని కర్లపల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు జోనల్ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసం నర్సయ్య తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మూడు రోజుల క్రితం మండలంలో జరిగిన మండలస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ ఎంపిక క్రీడోత్సవాల్లో మండలానికి చెందిన 350 మంది విద్యార్థులు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో క్రీడల్లో పాల్గొన్నారు. 14, 17 సంవత్సరాల కేటగిరిల్లో నిర్వహించిన పోటీల్లో 35 మంది విద్యార్థులు జోన్ స్థాయికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. వ్యాయామ ఉపాధ్యాయుడు యాలం ఆదినారాయణ, డీటీడీవో మంకిడి వీరయ్య, ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఉపాధ్యాయులు దయాసాగర్, అశోక్, జగపతి, గోపిసింగ్, సమ్మయ్య, సత్యనారాయణ, లక్ష్మయ్య, రాములు, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

మంగపేట: దివ్యాగులకు ఐదుశాతం రిజర్వేషన్లు కల్పించాలని దివ్యాంగుల సంక్షేమ సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు కాపుల కిష్టయ్య, పాపాయ్య డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో ఆ సంఘం అత్యవసర సమావేశం ఆదివారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించి, అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. లోను సౌకర్యం కల్పించాలని, రూ 1500 పింఛన్‌ను రూ. 5వేలకు పెంచాలన్నారు. ట్రై సైకిళ్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కమిటీ ఉపాధ్యక్షుడిగా గాందెర్ల నర్సింగరావు, సహాయ కార్యదర్శిగా గోపాల శారద, కోశాధికారిగా కాంద్ర రాదాక్రిష్ణ, మహిళా ఉపాధ్యక్షురాలుగా కాపుల క్రిష్ణవేణి, ప్రచార కార్యదర్శిగా జానపట్ల జయరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.





జయజానకీ నాయక
తిరుమల కళామందిర్ (ములుగు)
11.30, 2.30, 6.30, 9.30
జయజానకీ నాయక
మేయర్ రంగా (వస్రా)
11.30, 2.30, 6.30, 9.30
గౌతమ్‌నంద
వెంకటేశ్వర (ఏటూర్‌నాగారం)
11.30, 2.30, 6.30, 9.30

హేమాచలుడి మాస కల్యాణం

మంగపేట: మండలంలోని శ్రీ హేమాచల లక్ష్మీ నర్సింహస్వామి ఆదివారం స్వామివారి మాస కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రాన్ని పురస్కరించుకుని అర్చకులు శేఖర్‌శర్మ ప్రత్యేక పూజలు చేశారు. భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

‘రైతు పంచాయతీ’ కి రావాలి

మంగపేట: బీజేపీ ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 6న నిర్వహించనున్న రైతు పంచాయతీ సమావేశానికి రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని ములుగు నియోజకవర్గ కన్వీనర్ జాడి వెంకట్ పిలుపునిచ్చారు. మండలంలోని మల్లూరులో నిర్వహించిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.రైతాంగ సమస్యలు, రైతాంగ మౌళిక వసతుల కల్పన, నీటి వనరులపై చర్చించి పరిష్కరించేందుకు రైతు పంచాయతీ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

అంతిమయాత్రకు ఆర్థిక సాయం

ఏటూరునాగారం: మండలకేంద్రంలో తాపీ మేస్త్రీగా పనిచేస్తూ ఆదివారం గుండెపోటుతో మృతి చెందిన ఇర్సవడ్ల రామ్మూర్తి అంతిమ సంస్కారాల నిమిత్తం ఆయన మిత్రులు ఆర్థిక సాయం అందించారు. జెడ్పీహెచ్‌ఎస్‌లో 1983–84 బ్యాచ్‌లో పదో తరగతి పూర్తిచేసిన రామ్మూర్తి స్నేహితులు ఆయన కుటుంబ ఆర్థిక పరిస్థితిని గమనించి దహన సంస్కారాల ఖర్చులను భరించారు. జెడ్పీటీసీ వలియాబీ తోపాటు స్నేహితులు కొడెం సత్యనారాయణ, సంపత్, నారాయణ, దావూద్, నాగయ్య, కొండ సమ్మయ్య, లాహోటి రమేష్ పాల్గొన్నారు.

ఆదివాసీ గిరిజనులతో పాలకమండలి ఏర్పాటు చేయాలి

మంగపేట: మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనర్సింహస్వామి ఆలయ పాలక మండలిని ఆదివాసీ గిరిజనులతోనే ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ మల్లూరు పీసా గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు నల్లెబోయిన లక్ష్మణ్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. హేమాచల లక్ష్మీనర్సింహస్వామి దేవస్థాన ఈఓ ఇతర ఉన్నతాధికారులు పీసా చట్టం నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరులతో కమిటీ వేయడం తగదని ఆరోపించారు.

ఒకే రూల్స్‌ను అమలు చేయాలి

ఏటూరునాగారం: ఉపాధ్యాయులందరికీ ఒకే రకమైన సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని ఆదివాసీ విద్యార్థి సంఘం డివిజన్ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీడీఏ ఎదుట చేపట్టబోయే ధర్నాను విజయవంతం చేయాలన్నారు.

పంచాయతీ ఆవరణలో కొరవడిన పారిశుద్ధ్యం



ఏటూరునాగారం: గ్రామంలో అన్ని వీధులను శుభ్రంగా ఉండేలా చర్య తీసుకునే పంచాయతీ సిబ్బంది, అధికారులు తమ పక్కనే ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీలో 16 వార్డులుండగా వీటిలో కొన్ని శాశ్వత, మరికొన్ని మట్టిరోడ్లు ఉన్నాయి. చెత్తాచెదారం పడవేసేందుకు కుండీల ఏర్పాటు చేయలేదు. పంచాయతీ కార్యాలయం పక్కనే చెత్తాచెదారం పేరుకుపోయినా తొలగించకపోవడాన్ని ప్రజలు తప్పుపడుతున్నారు.

వైభవంగా 16 రోజుల పండుగ సంబరాలు

గోవిందరావుపేట: గోవిందరావుపేటలో గ్రామదేవత, భూలక్ష్మీ, మహాలక్ష్మీ, పోశమ్మల విగ్రహ ప్రతిష్ఠాపన జరిగి 16 రోజులు కావడంతో ఆదివారం గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. గ్రామంలోని బొడ్రాయి వద్ద వేదపండితులు ఆనం సుదర్శనాచార్యులు, వీరభద్రాచార్యులు, ఉదయభాస్కరస్వామి, గోవర్ధన సంతోషాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలకు అభిషేకాలు నిర్వహించి విగ్రహదాతలు మాచినేని రాజారావు దంపతులు అందించిన వస్త్రాలతో అలంకరించారు. పోచమ్మ తల్లి విగ్రహాన్ని కసుకుర్తి జగన్మోహనరావు అందించిన వస్త్రాలతో అలంకరించారు. ప్రతిష్ఠ కమిటీ అధ్యక్షుడు ఆలూరి శ్రీనివాసరావు, మాచినేని బాబూరావు, పాలడుగు వెంకటకృష్ణ, పెండెం హేమాద్రి, శేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ, మండా సుబ్బారావు, బండి సదయ్య, యుగంధ్రాచారి, నాగాచారితో పాటు భక్తులు పాల్గొన్నారు.



బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న పూజారులు

గణపయ్యకు పూజలు



చల్వాయిలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



మంగపేటలో పూజలు చేస్తున్న జెడ్పీటీసీ వైకుంఠం

మంగపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం మండలవ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉత్సవకమిటీలు ప్రత్యేక పూజలు నిర్వహించాయి. ఉమాచంద్రశేఖరస్వామి ఆలయంలోని వినాయక మండపం వద్ద జెడ్పీటీసీ శిద్దంశెట్టి వైకుంఠం, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. తిమ్మంపేట పెదికవాడలో భక్తులకు అన్నదానం చేశారు. ఉమాచంద్రశేఖరస్వామి ఆలయ పాలకమండలి సభ్యులు అక్కపెల్లి రాజేష్, జవంగుల చంద్రం, మాలకొండయ్య, బోడరమణయ్య, పున్నెం మోహన్, రాజు, వీరాచారి, చిలకమర్రి వేణు పాల్గొన్నారు.

ఘనంగా మూడోరోజు పూజలు

గోవిందరావుపేట: నవరాత్రుల సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు చేశారు. మండలవ్యాప్తంగా గణపతి విగ్రహాల వద్ద ఏర్పాటు చేసిన అలంకరణలు ఆకట్టుకుంటున్నాయి.

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మండలకేంద్రంలోని సెల్‌టవర్ వద్ద ఫ్రెండ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద బంగారు సూర్యనారాయణ లక్ష్మీనర్సమ్మ ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తాడ్వాయి, నర్సింగాపూర్, ఇందిరానగర్, కొండపర్తి, కామారం గ్రామాల్లోని భక్తులకు అన్నదానం చేశారు.

గొల్లకురుమల నవ నిర్మాణానికి కదలిరావాలి

ఏటూరునాగారం: గొల్లకురుముల నవ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కదలిరావాలని గొల్లకురుమ నవ నిర్మాణ సమితి (జీకేఎన్ఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నరేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో గొల్లకురుమ విద్యార్థుల పోరుబాట కరపత్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 9 గొల్లకురుమ విద్యార్థుల పోరుబాటను విజయవంతం చేయాలన్నారు. పెద్ద ఎత్తున తరలిరావాలని ఆయన కోరారు. పాలకులు గొల్లకురుమలను విస్మరించారన్నారు. ఇప్పటికైనా మన హక్కులు, పథకాలు, మన అభివృద్ధి కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కార్యక్రమంలో నాయకులు గాలి సుధాకర్, ఓదేలు, అంతటి నాగరాజు, అల్లంల చంటి, గుండెల శ్రీనివాస్, శోభన్, నూకల రమేష్ పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

మంగపేట: ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాల కోసం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు శ్రీ సత్యభాస్కర జూనియర్ కాలేజీ మణుగూరు కో ఆర్డినేటర్ సాయి వెంకట్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలించక అర్ధంతరంగా చదువు మానేసిన విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. 14 సంవత్సరాలు నిండిన వారందరూ పదోతరగతి పూర్తి చేయవచ్చని, పదోతరగతి పూర్తి చేసిన వారందరూ వయస్సు పరిమితితో సంబంధం లేకుండా ఓపెన్ ఇంటర్‌లో చేరి రెండు సంవత్సరాల కోర్సును ఒకే సంవత్సరంలో పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఓపెన్ టెన్త్ అడ్మిషన్‌కు రూ. వెయ్యి, ఇంటర్‌కు రూ.1300 చెల్లించి అడ్మిషన్ పొందవచ్చన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, స్త్రీలకు ఫీజు రాయితీ ఉంటుందని, 9441335454, 7386787787 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

‘ధర్నాను విజయవంతం చేయాలి’

గోవిందరావుపేట: ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను అమలుచేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఏటూరునాగారం ఐటీడీఏ ఎదుట చేపట్టనున్న ధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలని ఏటీఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి సిద్దబోయిన లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో ఆదివారం చెన్నేశ్వరరావు అధ్యక్షత నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజన్సీలో విధులు నిర్వర్తిస్తున్న ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీస్‌రూల్స్‌ను వర్తింపచేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 5వ షెడ్యూల్ ప్రాంతంలో చేపట్టబోయే బదిలీలు, నియామకాలు, పదోన్నతులను జీవో నెం.3 ప్రకారం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ, కేజీబీవీ, గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న సీఆర్‌టీలను రెగ్యులర్ చేయాలన్నారు. వస్రాలోని కొమురంభీం విగ్రహం వద్ద కరపత్రాలను ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రచార కార్యదర్శి ననపాక నాగరాజు, జిల్లా ప్రచార కార్యదర్శి రమేష్, మహిళా సహాయ కార్యదర్శి సుగుణ పాల్గొన్నారు.

నాయకపోడు సంఘాల రద్దు

ఏటూరునాగారం: నాయకపోడు సంఘాలను రద్దు చేసినట్లు దబ్బా సుధాకర్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఏర్పాటు చేసిన నాయకపోడు సంఘాలను రద్దు చేశామని, భవిష్యత్‌లో ముందుకెళ్లేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ, అనుబంధ సంఘాలైన నాయకపోడు సంస్కృతి సమాఖ్య, మహిళా సమాఖ్య కొత్తగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ నాయకపోడు సంస్కృతులకు ప్రతి ఆదివాసీ లక్ష్మీ దేవర నిలయాలకు నిధులు కేటాయించాలన్నారు.

ఇంటర్వ్యూ

దులుముట్టి సుదర్శన్‌రెడ్డి, ఐకేపీ ఏపీఎం,

అంశం: రుణాలు, బకాయిల రికవరీ



ఏటూరునాగారం:

ప్రశ్న: మహిళ సంఘాలకు రుణాలు ఎలా కేటాయిస్తున్నారు. వాటి రకవరీ ఎలా ఉంది?

సమాధానం: ఈ ఏడాది 726 గ్రూపులకు రూ. 67లక్షల రుణాలు ఇచ్చాం. గతంలో రూ. 5 కోట్లు ఉన్న బకాయిలను రూ. 3 కోట్లకు తగ్గించాం. బ్యాంకుల లింకేజీ, వీఓ సంఘాల వద్ద ఉన్న రుణాలను రికవరీ చేసేందుకు ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నాం. సక్రమంగా చెల్లించేలా అలవాటు చేస్తున్నాం. 726 గ్రూపులకు రూ. 67 లక్షల రుణాలు ఈ సంవత్సరం ఇప్పటి వరకు ఇప్పించాం. మరికొన్ని గ్రూపులకు ఇప్పించేందుకు బ్యాంకర్లతో మాట్లాడుతున్నాం.

ప్రశ్న: బీఆర్‌సీ కింద ఎన్ని గ్రూపులను ఎంపిక చేశారు ?

సమాధానం: బ్లాక్ రిసోర్స్ సెంటర్ (బీఆర్‌సీ) కింద 27 గ్రూపులను ఏ, బీ గ్రేడ్‌లుగా ఎంపిక చేశాం.

ప్రశ్న: స్త్రీనిధి కింద ఎంత మేర నిధులు ఇవ్వాలని ప్రణాళికలు రూపొందించారు?

సమాధానం: స్త్రీనిధి కింద బడ్జెట్ ఇంకా రాలేదు. బడ్జెట్ రాగానే అందరికి రుణాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. మెరుగైన గ్రూపులకు మాత్రమే స్త్రీనిధి ఇవ్వడం జరుగుతుంది.